ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 232 పేజీలు: 12 వెల: 6.50

జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు 2లో

చంద్రయాన్-4కు కేంద్ర కేబినెట్ ఆమోదం 5లో




# భారత్ మయన్మార్ సరిహద్దుకు కంచె

## రూ.31వేల కోట్లతో పనులకు శ్రీకారం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** భారత్‌మైన్మార్ సరిహద్దుల్లో 31 వేల కోట్లరూపాయల వ్యయంతో సరిహద్దుకు కంచెనిర్మాణం చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. 1643 కిలోమీటర్లమేర విస్తరించిన భారత్ మైన్మార్ మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దుకు కంచె నిర్మాణం జరగాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా ఇందుకు 31 వేల కోట్లు ఖర్చవుతాయనికూడా ప్రతిపాదనలు అందాయి. ఆయుధాలు, మందుగుండుసామగ్రి, మాదకద్రవ్యాల అక్రమరవాణాతోపాటు చొరబాట్లకు ఈ సరిహద్దు కేంద్రంగా మారింది. ఈక్రమంలో వీటిని నియంత్రించేందుకు 1643 కిలోమీటర్ల భారత్ మయన్మార్ సరిహద్దులో ఫెన్సింగ్ రోడ్ల నిర్మాణానికి కేబినెట్‌భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. మణిపూర్‌లో భద్రతాపరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్రమం తప్పకుండా సమీక్షిస్తున్నారని అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని ఆవర్గాలు వెల్లడించాయి. కాగా మణిపూర్, మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో భారత్‌మైన్మార్ సరిహద్దు ఉంది. 2018లో అమలుచేసిన భారత్ ఈస్ట్‌పాలసీలోభాగంగా సరిహద్దుకు సమీపంలో నివసించేప్రజలు ఎలాంటి పత్రాలులేకుండా ఒకరిభూభాగంలోకి మరొకరు 16 కిలోమీటర్లపరిధివరకూ వెళ్లవచ్చు. అయితే మయన్మార్‌లో ఆర్మీపాలన, సంఘర్షణలవల్ల ఆదేశప్రజలు గత ప్రభుత్వ అనుకూల సైనికులు అధికారులు భారత్‌లోకి చొరబడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌మైన్మార్ స్వేఛ్ఛా కదలికల వ్యవస్థను కేంద్రం రద్దుచేసింది.

# ఇక కొత్త మద్యం విధానం


బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సిఎం చంద్రబాబు

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ 'స్టేమి' పథకం


## పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం పాత ఏజెన్సీకే

## బిట్స్ పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు

## కేబినెట్ నిర్ణయాలు

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రలో నూతన మద్యం విధానం అమలుకు మంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మంత్రివర్గం కొత్త లిక్కర్ పాలసీకి ఆమోదం తెలిపింది. ప్రైవేట్ మద్యందుకాణాలకు అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.99కి నాణ్యమైన మద్యం అందుబాటులోకి తేవాలని మంత్రివర్గం నిర్ణయించింది సిఎం చంద్రబాబు ప్రకటించిన వరద సాయం ప్యాకేజీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళలకు రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణంపై సమావేశంలో చర్చ జరిగింది. వీటిలో వేటిని దీపావళి నాటికి మహిళలకు కానుక ఇవ్వాలనే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. ఉచిత వంట గ్యాస్ అందిద్దామా? లేక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిద్దామా? అనే అంశంపై మంత్రుల అభిప్రాయం తీసుకున్నారు సిఎం చంద్రబాబు నాయుడు ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకం వైపు మెజార్టీ మంత్రుల మొగ్గు చూపించారు. ఇక బిసిలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సిఎం చంద్రబాబు చట్ట సభల్లో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలి సమావేశంలో తీర్మానం చేశారు. బిసిలకు రిజర్వేషన్లపై కేంద్రానికి సిఫార్సు చేసింది కేబినెట్ దీంతో బిసిలకు రిజర్వేషన్ల తీర్మానంపై చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవిత.. బిసిల నుంచి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుని వస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బీసీ-ఏలో ఉన్నత అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి స్కీమ్ ఫర్ ఎకానిమిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డీనోటిఫైడ్. సెమినోమాడిక్ ట్రైబ్స్ (సీడ్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. బిసిల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచి పీఎం-విశ్వ కర్మ పథకం వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కులాల వారిగా తలసరి ఆదాయం ఆధారం బీపీఎల్ కుటుంబాలను గుర్తించి వారి ఆర్థికాభివృదికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. బిసి ఉపకులాల, ఎక్కడెక్కడ నివసిస్తున్నారు వంటి వివరాలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహిస్తామన్నారు. బిసి కార్పోరేషన్‌ను పునరుద్ధరించే ఆలోచన చేస్తున్నారు.

అనుసరణ జౌళీ, చేనేత రంగాలపై మరింత అధ్యయనం చేద్దామన్నారు. జౌళీ, చేనేత రంగాల అభివృద్ధికి ఆర్థిక రాయితీలతో పాటు, ఆయా రంగాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామన్నారు. ఇక వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై క్యేబినెట్‌లో చర్చ జరిగింది. వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినెట్ సమావేశంలో చర్చించారు. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి >>2




## 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'కు కేంద్ర కేబినెట్ ఓకే

## జమిలిని నిర్వహించి చూపుతాం: అమిత్‌షా

## శీతాకాల సమావేశాల్లో పార్లమెంటుకు బిల్లు

## 18 రాజ్యాంగ సవరణలకు ప్యానల్ సిఫారసు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఒకేదేశం ఒకే ఎన్నిక విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో జమిలి ఎన్నికలకు ఏకగ్రీవంగా ఆమోదముద్రపడింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో ఈ బిల్లునుప్రవేశపెట్టే అవకాశంఉంది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతోసహా 32 పార్టీలు ప్రముఖ న్యాయమూర్తులు దీనిని సమర్థించారు. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫారసుచేసింది. అదేవిధంగా చంద్రాయన్-4కు, గగన్‌యాన్, చంద్రయాన్ విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒకే దేశం ఒకే ఎన్నికలు విధానాన్ని అమలుచేయడంద్వారా ఎన్నికల ప్రక్రియనున సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికవృద్ధికి దారితీస్తుందని ప్యానెల్ వెల్లడించింది.

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ, పంచాయతీలకు మూడు స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడంకోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సివస్తోందని దీనివల్ల ఉత్పత్తిలో అంతరాయం కలుగుతుందని వెల్లడించింది. దానిని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని వెల్లడించింది. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే జమిలి ఎన్నికలు అమలు చేసి చూపిస్తామని కేంద్ర హోంమంత్రి ఇటీవలే స్పష్టంచేసారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఎర్రకోట >>2

# వైఎస్సార్సీకి బాలినేని గుడ్‌బై

## నేడు జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో భేటీ



**ఒంగోలు, ప్రభాతవార్త :** ఏపీలో వైఎస్సార్సీకి మరో బిగ్‌షాక్ తగిలింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బుధవారం జగన్‌కు పంపించారు. అంతర్గత విభేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గురువారం జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను తాడేపల్లిలో ఆయన పార్టీ కార్యాలయంలో బాలినేని శ్రీనివాసరెడ్డి భేటీ కానున్నట్లు తెలిసింది. వైఎస్సార్సీకి వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో సారి భారీ షాక్ తగిలింది.

పార్టీలో కీలకంగాఉన్న ఒక నేత రాజీనామ చేయడంతో ప్రకాశం జిల్లాలో వైఎస్సార్సీలో ప్రకంపనాలు మొదలయ్యాయి. ఒంగోలు నియోజకవర్గం నుండి బాలినేని ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో ఒక సారి మంత్రిగా, జగన్ కేబినెట్‌లో మరోసారి మంత్రిగా పని చేశారు. గత కొంత కాలంగా వైవీ సుబ్బారెడ్డితో విభేధాల కారణంగా ఆయన అధిష్టానంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటు తాను మంత్రిగా రెండున్నర సంవత్సరాల తరువాత ఆయన మంత్రి పదవిని తొలగించిన నేపథ్యంలో కూడా బాలినేని జగన్‌పై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. వీటితో పాటు కొన్ని అంశాల దృష్ట్యా కొద్ది రోజులు పాట అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఇటీవల జగన్ బాలినేనికి ఫోన్ చేసి తనను కలవాలని కోరగా మరుసటి రోజు జగన్‌ను కలిసి >>2



## మరో షాక్.. గంటా పద్మశ్రీ టిడిపిలోకి

**మంగళగిరి,సెప్టెంబరు 18,ప్రభాతవార్త :** అభివృద్ధిని కాంక్షించి పలువురు వైఎస్సార్సీ నేతలు టిడిపిలో చేరుతున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది. ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నేతృత్వంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ వైఎస్సార్సీకి రాజీనామా చేసి మంత్రి నారా లోకేష్ సమక్షంలో >>2

## వరద ప్రభావిత ప్రాంతాలకు పన్ను వసూలు వాయిదా

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాలైన 32 డివిజన్లలో పన్ను వసూళ్లను తాత్కాలికంగా మూడు నెలల పాటు వాయిదా వేసినట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం విజయవాడలో నెలకొన్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు >>2

## రాష్ట్రంలో ఎఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడెమీ



**విజయవాడ, సెప్టెంబరు18, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎఐ విశ్వవిద్యాలయం, స్కిల్లింగ్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని ప్రజా సమాచార సమావేశ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఆ మేరకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన >>2

# జత్వానీ కేసులో మరింత లోతైన విచారణ

## -డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి :** ముంబయి హీరోయిన్ కాదంబరి జెత్వానీ కేసులో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు ఐపిఎస్ అధికారులను ఎపి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో వైపు ఈ అంశంపై ఎపి డిజిపి ద్వారకా తిరుమలరావు స్పందిస్తూ జత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయ్యిందని మీడియాకు వెల్లడించారు., ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందని చెప్పారు. ప్రజలకు మెరుగైనసేవలందించడమే తమ లక్ష్యమని, లైంగిక దాడులను నివారించడం కోసం ప్రజల్లో అవగాహన కల్గిస్తున్నామన్నారు. డిజిపి కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటనలో పోలీసులు ధైర్యంగా పని చేసేలా వారిని సంసిద్ధం చేస్తున్నామని డిజిపి చెప్పారు. పోలీసులు సంక్షేమం కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పోలీస్ క్యాంటీన్ల వర్కింగ్ కేపిటల్ క్రింద రూ.4.7 కోట్లు ఇచ్చామని చెప్పారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖలో మాత్రమే సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, అన్ని జిల్లా కేంద్రాల్లో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యాంటీ నార్కోటిక్స్ విభాగానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విధి నిర్వహణలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఎప్పటికప్పుడు సమీక్షించుకొని ముందుకు సాగుతామని చెప్పారు. చిన్నపిల్లలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అందరూ కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

## 100 రోజుల్లో ఒడ్డుకు చేరాం 2లో





బుధవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఎంఎన్ఐటి స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# కేంద్ర కేబినెట్ ఓకే

>> నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఎటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఆదిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీయే 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమలులోకి వస్తాయని రాజకీయ వర్గాలు చెపుతున్నాయి.

ఒకదేశం ఒకేసారి ఎన్నిక నినాదం కొత్తదేమీ కాదు. భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెపుతూనే వచ్చింది. 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఈ నినాదాన్ని వినిపించింది. అయితే ప్రతిపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజ్యాంగ సవరణలకు అనుభవపూర్వక సవాళ్లు మరిన్ని పెరుగుతాయని వాదించాయి. అయితే ప్రధాని నరేద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలు చేపట్టిన వెంటనే ఈ సారే ఈ వ్యవస్థను అమలుచేయాలని ధృఢ సంకల్పంతో నిలిచింది. ఈ బిల్లు చట్టరూపంలోకి రావడం, వ్యవస్థను తక్షణమే అమలుచేయాలంటే చట్టసభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఆరుపర్యాయాలు రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఇదొక సుదీర్ఘకసరత్తు అనే చెప్పాలి. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు ఉభయసభల్లోను స్వల్ప మెజార్టీ మాత్రమే ఉంది. మెజార్టీకి 52 ఓట్లు రాజ్యభలో తగ్గుతుంటే లోక్‌సభలో 72 ఓట్లు తగ్గుతున్నాయి. ఆ తర్వాత ఈ బిల్లును అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు ఆమోదించాల్సి ఉంటుంది. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్యానెల్ మాత్రం నిధులు ఆదాచేయడంతోపాటు వ్యయభారం తగ్గుతుందని, ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా చేసుకోగలుగుతామని చెప్పింది. మొత్తం 32 పార్టీలు, న్యాయకోవిదులు, సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు ఈ ప్రక్రియకు సంపూర్ణమద్దతునిచ్చారు. ఈ కొత్తప్రక్రియ అమలుకువస్తే ఓటర్లకు మరింత సులువు అవుతుంది. ఒకే ఎన్నికల నిర్వహణ వల్ల శరవేగంగా ఆర్థికవృద్ధికి కూడా బాటలు వేస్తుంది. సుస్థిర ఆర్థికవ్యవస్థ ఏర్పడుతుందని ప్యానెల్ వాదించింది. ఒకే రౌండ్‌లో ఎన్నికల నిర్వహణ వల్ల వ్యాపార వాణిజ్య, కార్పొరేట్ సంస్థలు ఎలాంటి భయాందోళనలు లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. మూడంచెల్లో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కూడా సవరణలు తెచ్చింది.

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, పంచాయత్‌లకు ఎన్నికలు నిర్వహించడంవల్ల ఉత్పత్తి, సరఫరా సైకిల్స్‌కు విఘాతాన్ని కూడా నివారించ వచ్చు. వలస కార్మికులు ఉద్యోగులు, ఇతర వేతన జీవులు వారిఓటు హక్కు వినియోగించు కునేందుకు సుదూర ప్రాంతాలు వెళ్లాల్సినఅవసరంకూడా ఉండదు. విధానాల్లో ఉన్న లోపభూయిష్ట పారదర్శకతను కూడా ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కట్టడిచేస్తుంది. అనిశ్చితిని తరిమేస్తుందని ప్యానెల్ వాదించింది.

# 100 రోజుల్లో ఒడ్డుకు చేరాం

## గత ప్రభుత్వ అప్పులతో వచ్చాం, రూ. 10 లక్షల కోట్లు దాటిన రుణాలు

## మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం

**విజయవాడ,సెప్టెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసిం దని సిఎం చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలో టిడిపి,జనసేన,బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులవు తుంది. ఈ క్రమంలో ఈ వ్యవధిలో జరిగిన అభివృద్ధి ఇతరంశాలపై మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ ఇది మంచి ప్రభుత్వం పేరిటఎన్డీయే శాసనసభా పక్ష సమావేశం జరిగింది.

ఎన్‌డిఎ శాసనసభా పక్షంలోని టిడిపి, జనసేన, బిజెపి ఎంఎల్ఏలు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమా వేశంలో చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది. కేంద్రం నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు.రాష్ట్రానికి రూ.10లక్షల కోట్లు అప్పు, రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు.

ఎంపీలు, ఎంఎల్ఏలు తమ,తమ నియోజక వర్గాల అభివృద్ధికి ఒక దార్శనీకత కలిగి ఉండాలన్నారు.అధికారంలోకి వచ్చినప్పుడు ఖజానాలో ఎక్కడా డబ్బులు లేవు,జీతాలు కుడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు.అయినప్పటికి ఆత్మస్థయి ర్యంతో , మొక్కవోని దైర్యంతో ముందుకు వెళ్తున్నాం, వచ్చే అయిదేళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తు న్నామన్నారు. కేంద్రం సహకారం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. వచ్చే రెండేళ్ళలో పోలవరం ఫేజ్-1 పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రకటించి ఉచిత గ్యాప్ సిలిండర్లు పంపిణీ పథకాన్ని దీపావళి పండుగ సందర్భంగా అమలు చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. మహాశక్తి పథకం కింద పేదలకు ఉచి తంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్ని కల ప్రణాళికలో ప్రకటించామన్నారు. అన్ని వాగ్దానాలు నిలుపుకుంటామన్నారు.ఈ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డుఉన్న లబ్ధిదారులకు, ప్రతి ఇంటికి 3గ్యాస్ సిలిండర్లును ఉచితంగా ప్రభుత్వం అందించనుంది

**సీఎం చంద్రబాబు గొప్ప దార్శినికుడు:పవన్**

చంద్రబాబు దార్శినికులని, ఆయన అను నిత్య తనను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లా డుతూ చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు.

100 రోజుల్లో చాలా హామీలు నెరవేర్చా మన్నారు.ఫించన్ పెంచేందుకు ఖజానాలో డబ్బులు లేవు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఫించన్లుపెంచామన్నారు. నిర్జీవమవు తున్న పంచాయతీలకు రూ.1,452 కోట్లు ఇచ్చాన్నారు.

**ఇది ప్రజా ప్రభుత్వం - దగ్గుబాటి పురందేశ్వరి**

సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరమందిస్తు న్నారు. ప్రజల పక్షాన ఎన్డీఏ కూటమి 100 రోజులు అనుహ్యంగా పాలనను అందించింద న్నారు.

సిఎం చంద్రబాబు, డి.సీఎం పవన్ కల్యాణ్, బిజెపి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంతో సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు.




ఎన్డీయే శాసనసభ పక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు, వేదికపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, టిడిపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వరరావు, దగ్గుబాటి పురందేశ్వరి

# ఎఐ వర్సిటీ, స్కిల్లింగ్ అకాడెమీ

>> మంత్రి మండలి నిర్ణయం తీసుకుందన్నారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేసినట్లు తెలిపారు.ఎస్టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫ్రాక్షన్(స్టెమీ), రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.విజన్ డాక్యుమెంట్ వికసిత్ ఆంధ్ర 2047 పేరును స్వర్ణాంధ్ర 20247గా మార్చడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సెప్టెంబరు 21 నుండి అక్టోబర్ 5వరకు స్టేక్ హోల్డర్స్ సంప్రదింపులు అనంతరం 1 నవంబర్ 2024 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.ప్రజా జీవితంలోని ప్రతి అంశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో సాంకేతిక విద్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.

# వైఎస్సార్ న్యాయ నేస్తం ఇకపై న్యాయమిత్ర

**విజయవాడ.సెప్టెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** జూనియర్ న్యాయవాదులకు ఆర్థికంగా ఊత మిచ్చే 'వైఎస్ఆర్ నేస్తం' పథకం పేరును మారుస్తూ ఎపి ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఈ పథకం పేరు న్యాయమిత్రగా వ్యవహారంలో ఉంటుంది. న్యాయశాఖ కార్యదర్శి వి.సునీత బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు.

ఈ పథకానికి సంబంధించి త్వరలో జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు.న్యాయమిత్ర పథకం ద్వారా జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనం అందిస్తారు.

# భారీగా పెరిగిన వంట నూనెల ధరలు

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం వంట నూనెల దిగుమతి సుంకాన్ని పెంచుతుందని ప్రకటించిన వెంటనే వాటి ధరలు భారీగా పెరిగిపోయాయి. ధరలు అనుహ్యంగా ఏకంగా లీటర్ కు రూ.15 నుంచి రూ.20వరకు పెరిగాయి. నాలుగురోజుల కితం ఉదయం వరకు రూ.115ఉన్న సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ అదే రోజు సాయంత్రానికి రూ.130 చేరుకుంది. ఇక బయటి మార్కెట్లో రూ. 100 ఉన్న పామాయిల్ ప్రస్తుతం రూ.115 అయింది. కేంద్ర ప్రభుత్వం సోయా, ఫ్లవర్, పాం ఆయిల్ పై సుంకం విధిస్తున్నట్లు తెలపగా దుకాణదారులు వెంటనే భారీగా పెంచేశారు. కేవలం వంటలు మాత్రమే కాదు. దీపారాధనకు ఉపయోగించే నూనె కూడా ధరను పెంచేశారు.

# వైఎస్సార్సీకి బాలినేని గుడ్‌బై

>> వచ్చారు. అయితే ఆ సమావేశంలో చర్చలు విఫలమైనట్లు తెలిసింది. జిల్లా బాధ్యతలు తీసుకోమని జగన్ కోరగా అందుకు సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనను పట్టించుకోకుండా అధికారం లేనప్పుడు పార్టీ బాధ్యతలు చేపట్టమనడం నా వల్ల కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. తాను వైఎస్సార్సీ పార్టీని వీడనున్నట్లు జగన్‌మోహన్ రెడ్డికి చెప్పినట్లు సమాచారం. ఇందుకు జగన్ ఆలోచించుకో పార్టీ వీడవద్దు అని అన్నట్లు విశ్వస నీయ వర్గాల సమాచారం. జగన్‌తో మంతనాలు జరిపి జగన్‌తో చర్చించిన అనంతరం హైదరాబాద్ వెళ్లారు. జగన్‌మోహన్‌రెడ్డి మాజీ మంత్రి విడుదల రజినిని, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డిలను బాలినేని వద్దకు రాయభారం పంపినట్లు సమాచారం. అయితే రాయభారంలో కూడా బాలినేని, రజని, సతీష్‌రెడ్డిల మధ్య నాలుగు గంటల పాటు చర్చిం చినట్లు సమాచారం. అయితే ఆ చర్చలు కూడా సఫలీకృతం కాలేదని తెలిసింది. పార్టీ వీడతానని వారికి కూడా స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం బాలినేని వైఎస్సార్సీకి రాజీనామ చేశారు.

ప్రకాశం జిల్లాతో పాటు గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో వైఎస్సార్సీకి బాలినేని పార్టీ వీడటం వల్ల ఎంతోకొంత నష్టం వాటిల్లే అవకాశం ఉంది. గురువారం డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన తరువాత పార్టీలో ఎప్పుడు చేరేది ఒక నిర్ణయానికి వస్తారు. ఈ సందర్భంగా బాలినేని మీడియాతో మాట్లాడుతూ పలు కారణాలతో వైఎస్సార్సీ నేను రాజీనామా చేశా, రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరు, జగన్ రాజకీయాలు సరిగ్గా లేనప్పుడు తాను వ్యతిరేకించా, రాజకీయాల్లో హుందాగా వ్యవహారించాలని బాలినేని పేర్కొన్నారు. విలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, రాజకీయాలకు అతీతంగా ఏ పార్టీ వ్యక్తి వచ్చినా సాయం చేస్తా, సాయం చేసే గుణం తనదని, ప్రజల తీర్పు శిరోధార్యం అంటూ బాలినేని లేఖలో పేర్కొన్నారు.

# జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు

## 376, 506, 323(2) సెక్షన్ల కింద కేసు నమోదు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీసు స్టేషన్‌లో అత్యాచారం కేసు నమోదైంది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన 21.ఏళ్ల యువతి జానీ మాస్టర్‌పై కేసు పెట్టింది. ఆమె తన ఫిర్యాదులో తనపై జానీ మాస్టర్ లైంగిక దాడి చేశాడని, దూషిస్తు న్నాడని, శారీరకంగా, భౌతికంగా వేధిస్తున్నా డని, తనను కొట్టి గాయపరిచాడని, తనకు సినిమా రంగంలో అవకాశాలు రాకుండా కొరియోగ్రాఫర్ సంఘం అధ్యక్ష పదవిని అడ్డు పెట్టుకొని వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆ యువతి ఫిర్యాదు మేరకు జానీ మాస్టర్‌పై భారత న్యాయ సంహిత సెక్షన్లు 376,506, 323(2) కింద కేసులు పెట్టారు. ముంబై, చెన్నై, హైదరాబాద్ నగరాలలో జరిగే ఔట్‌డోర్ షూటింగ్‌ల సమయంలో తనను తీవ్రంగా వేధించాడని యువతి కొన్ని ఆధారాలు పోలీసులకు చూపించినట్లు తెలిసింది. గతంలో కూడా సతీష్ అనే కొరియో గ్రాఫర్ సైతం జానీ మాస్టర్‌పై ఫిర్యాదు చేశాడు. జానీ మాస్టర్ తన అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని, ఇతరుల అవకాశాలను హరిస్తున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.

పోలీసులు జానీ మాస్టర్ గత నేర చరిత్ర, ఇప్పుడు అందుతున్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జానీ మాస్టర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఆయనను అదుపులోకి తీసుకునేందుకు మా టీంలు పని చేస్తున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు.

# ఇక కొత్త మద్యం విధానం

>> ముగిసిందని అధికారులు తెలిపారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని 2023 లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలదేని మంత్రులు పేర్కొన్నారు. వాలంటీర్ల పునరుదరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం సీడబ్ల్యూసీ సూచనల మేరకు పాత ఏజన్సీకే ఇవ్వాలని నిర్ణయం, ఏకే ఏజెన్సీకి పనులు కేటాయించడం వల్ల తదనంతరం ఏమైనా సమస్యలు తలెత్తినా ఏజెన్సీ బాధ్యత ఉంటుందని అభిప్రాయపడిన మంత్రి వర్గం. ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ స్టెమీ పథకం ప్రారంభం, ఆధార్ తరహాలో విద్యార్థులకు అపార్ గుర్తింపు కార్డులు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు. ఈ కొత్త కార్పొరేషన్‌కు రూ.10 కోట్ల కార్పస్‌ఫండ్, వాలంటీర్లను, సచివాలయాలను వివిధ శాఖాల్లో కలిపేలా చర్యలు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి డీమ్డ్ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం. రూ.1000 కోట్లతో రాష్ట్రంలో బిట్స్ పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు, కౌలు కార్డుల నమూనా మార్చాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం పనులు పాత ఏజెన్సీకే ఇవ్వాలని నిర్ణయం, మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

# ప్రకాశం బ్యారేజ్‌వద్ద ఒక బోటు తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ గేట్ల దగ్గర నీటిలో చిక్కుకున్న భారీ బోటు తొలగింపు ప్రక్రియ ఎట్టకేలకు విజయవంతమైంది.వారం రోజులకు పైగా ప్రకాశం బ్యారేజీ గేట్లు వద్ద అడ్డం పడిన పడవలను తొలిగించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

వివిధ పద్దతుల్లో ఈ బోట్లు తీసేందుకు ప్రయత్నాలు సాగిన విజయవంతం కాలేదు.నాలుగు రకాల ప్రణాళికలతో ఈ ప్రయత్నాలు జరిగాయి. దీంతో 5వ ప్రయత్నంగా బెకెం ఇన్‌ఫ్రా సంస్థ ఇంజినీర్లు రంగంలోకి దిగారు.సరికొత్త ప్రణాళికను అమలు చేసి 40టన్నుల బరువున్న భారీ బోటును ఒడ్డుకు చేర్చారు. డ్రెడ్జింగ్ చేసే రెండు భారీ బోట్లుకు గడ్డర్లును అమర్చి చిక్కుకున్న పడవను ఒడ్డుకు చేర్చారు.

బుధవారం మిగిలిన పడవలను ఇదే విధానంలో బయటకు తీసే ప్రక్రియను ఇంజినీర్లు కొనసాగిస్తున్నారు. గేట్ల దగ్గర చిక్కుకున్న బోటును భారీ పడవను పున్నమి ఘాట్ ఒడ్డుకు ఇంజినీర్లు చేర్చారు.

భారీ బోటును తొలిగించిన ఇంజినీర్లును జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామా నాయుడు అభినందించారు.8 రోజులుగా చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.

# పన్ను వసూలు వాయిదా

>> పడుతున్నందున వరద ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు,పురపాలక,పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ సూచనల మేరకు 1,5,7,16,17,18,19,20,21,22,30,32,40, 41,42,43,44,45,46,47,54,55,56,57,58,59,60,61,62,63,64 డివిజన్లలో మూడు నెలల పాటు నగరపాలక సంస్థ వారికి చెల్లించాల్సిన ఆస్థి పన్ను,తదితర పన్నుల వసూళ్లను తాత్కాలింకగా వాయిదా వేసినట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గంటా పద్మశ్రీ టిడిపిలోకి

>> టిడిపిలో చేరారు.ఆమెతోపాటు వైఎస్సార్సీ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు గంటా ప్రసాదరావు, పామర్తి అచ్యుత్ గౌడ్,అశోక్, ఎస్.కిషోర్, మురళీ, రెడ్డి కిషోర్ టిడిపిలో చేరారు.ఉండవలి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పిమంత్రి లోకేష్ సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి

## వారం - వర్జ్యం

తేది : 19-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.12.40
ఉత్తరాభాద్ర ఉ.8.03, రేవతి తె.5.15
వర్జ్యం : సా.6.39-8.04
దు.ఉ.10.08-10.57,
(2) మ.3.01-3.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. కోపతాపాలకు దూరంగావుండండి.

**వృషభం :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్ధవంతంగా నిర్వ హిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** సన్నిహితుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. సాంకేతిక విద్య లపై ఆసక్తి చూపుతారు.

**సింహం:**వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ఆర్థిక లాభాలు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటుంది.

**తుల :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు కలసివస్తాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:**ఆకస్మికంగా ప్రయాణాలలో నూతన పరిచయాలు. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహన సౌఖ్యం.

**మీనం :** దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 922277
2nd Prize Rs.7000/- 89435
3rd Prize Rs.3500/-
12853 42890 43190 49300 49313
56531 61899 64364 68901 87654
4th Prize Rs.200/-
0640 1625 3055 4807 5213
6208 7346 8147 9180 9502
5th Prize Rs.100/-
0585 1017 1664 1869 3644
4103 4971 6704 6970 8864
6th Prize Rs.50/-
0056 1912 3416 4992 6522 8434
0114 2012 3465 5168 7002 8688
0197 2090 3572 5197 7059 8757
0277 2202 3642 5505 7186 8777
0301 2248 3734 5552 7272 8945
0380 2404 3778 5678 7304 8949
0454 2609 4047 5684 7402 8958
0470 2611 4122 5834 7533 9058
0569 2768 4182 5876 7563 9301
0727 2854 4194 5921 7568 9406
0754 2860 4287 5933 7673 9500
0762 2995 4358 5942 7771 9734
0952 3027 4384 6023 7829 9811
0970 3107 4415 6079 7842 9866
1157 3145 4462 6140 7849 9930
1495 3147 4558 6246 8344
1863 3386 4867 6466 8423

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 589019
2nd Prize Rs.7000/- 30101
3rd Prize Rs.3500/-
01385 05200 41434 48166 48572
61888 75344 79082 91722 97424
4th Prize Rs.200/-
0108 1366 1951 2376 3443
3883 4387 6565 9336 9997
5th Prize Rs.100/-
0221 1821 2005 3787 6482
7408 7661 8308 9667 9675
6th Prize Rs.50/-
0291 1691 3218 5031 7185 8890
0377 1764 3226 5083 7192 9009
0405 1816 3241 5125 7388 9155
0428 1872 3253 5189 7469 9217
0435 1935 3287 5342 7479 9332
0482 1938 3553 5420 7628 9351
0578 2081 3705 5571 7987 9446
0682 2404 3769 5729 8004 9457
0686 2459 4003 5760 8013 9603
0759 2868 4072 5792 8049 9617
0905 2869 4095 5970 8085 9626
1023 2892 4109 6074 8135 9726
1327 3054 4156 6112 8258 9778
1423 3095 4282 6497 8358 9790
1509 3149 4752 6573 8483 9972
1560 3175 4851 6951 8751
1613 3177 4966 7126 8886

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 445787
2nd Prize Rs.7000/- 97615
3rd Prize Rs.3500/-
16344 33535 34678 48019 57031
63247 65077 73223 76335 88392
4th Prize Rs.200/-
1179 4524 5233 5322 6714
7440 9448 9549 9709 9942
5th Prize Rs.100/-
0288 1138 1151 1955 1977
2319 3496 4287 6687 8846
6th Prize Rs.50/-
0093 1027 2863 4573 6408 8589
0115 1115 2868 4742 6410 8594
0125 1207 2912 4765 7037 8635
0153 1306 2973 5187 7072 8716
0173 1326 3043 5207 7183 8835
0251 1459 3165 5293 7195 8866
0267 1492 3198 5429 7200 8937
0318 1929 3366 5889 7413 9085
0377 2053 3390 5897 7422 9091
0438 2079 3446 5898 7425 9153
0531 2085 3610 5971 7690 9185
0629 2170 3651 5974 7951 9410
0652 2313 3941 6042 7961 9595
0708 2469 4124 6172 8021 9724
0774 2558 4160 6235 8114 9888
0820 2686 4502 6261 8245
0974 2841 4525 6281 8273

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 311963
2nd Prize Rs.7000/- 66582
3rd Prize Rs.3500/-
13773 17195 42211 66710 70966
77359 83335 88152 93580 97556
4th Prize Rs.200/-
0974 1071 1348 3864 4003
5037 5600 5885 6551 8262
5th Prize Rs.100/-
1400 1668 1905 4747 5094
5705 6436 7080 7790 9387
6th Prize Rs.50/-
0314 2952 4552 6161 8066 9052
0350 3102 4661 6220 8067 9059
0644 3399 4761 6292 8068 9204
0779 3410 4807 6630 8070 9350
0796 3674 4836 6873 8086 9363
0864 3700 4868 6901 8132 9406
1310 3764 4976 6938 8341 9493
1327 3810 5067 7025 8522 9540
1404 3865 5307 7277 8536 9546
1880 3935 5382 7301 8570 9711
1918 4185 5456 7352 8603 9742
2018 4261 5536 7379 8625 9785
2107 4360 5787 7497 8642 9786
2205 4430 5878 7537 8672 9885
2743 4435 6020 7623 8673 9975
2749 4468 6043 7673 8776
2870 4503 6095 7814 8864

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 717302
2nd Prize Rs.7000/- 70864
3rd Prize Rs.3500/-
06290 06748 15087 18539 32904
34884 51253 60104 69450 71251
4th Prize Rs.200/-
2068 2096 2815 4181 4202
5037 5239 5751 8690 9913
5th Prize Rs.100/-
0092 1109 3173 3423 3663
4843 5990 6082 6167 9798
6th Prize Rs.50/-
0063 1698 2892 4522 6824 8777
0079 1802 3000 4788 6847 8804
0173 1809 3123 4811 7049 8840
0367 1891 3238 4863 7448 8956
0450 1945 3388 5160 7615 9048
0480 2052 3396 5175 7644 9281
0515 2073 3755 5212 7740 9345
0625 2192 3769 5393 7830 9384
0823 2207 3844 5747 7889 9411
0880 2366 3854 5952 7955 9612
1162 2368 3981 6006 8032 9698
1307 2387 4038 6159 8109 9793
1319 2576 4177 6255 8312 9801
1405 2592 4294 6384 8470 9859
1496 2624 4312 6393 8495 9869
1579 2831 4416 6466 8661
1669 2842 4481 6803 8742

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 195304
2nd Prize Rs.7000/- 02844
3rd Prize Rs.3500/-
12534 22917 34757 36949 53593
59921 76115 82526 83638 93511
4th Prize Rs.200/-
1618 1924 2605 3880 5101
6036 6789 7758 7814 8944
5th Prize Rs.100/-
1304 2184 2383 3235 4762
7765 8193 8803 9782 9944
6th Prize Rs.50/-
0006 1714 3224 4726 7062 8411
0033 1791 3240 4905 7266 8599
0476 1997 3264 5008 7287 8716
0644 2001 3512 5134 7362 8722
0856 2082 3516 5325 7424 8824
0913 2211 3675 5384 7462 8919
0991 2221 3970 5672 7603 8927
1016 2348 3979 6016 7614 8978
1092 2417 4047 6095 7672 8988
1127 2521 4057 6189 7684 9310
1180 2656 4202 6230 7825 9392
1247 2748 4324 6272 8280 9622
1275 2949 4386 6472 8284 9744
1327 2964 4393 6496 8313 9817
1453 3050 4395 6652 8376 9924
1605 3105 4451 6893 8403
1708 3120 4697 6980 8410

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 216235
2nd Prize Rs.7000/- 73429
3rd Prize Rs.3500/-
01241 10270 12762 28096 31101
33904 37447 39408 73455 74406
4th Prize Rs.200/-
0575 1187 3232 3414 5108
7701 9260 9521 9725 9811
5th Prize Rs.100/-
0163 0997 2260 2908 3266
3391 5985 6748 8440 9179
6th Prize Rs.50/-
0103 1216 3312 5338 6867 8544
0140 1333 3494 5363 6935 8772
0165 1529 3785 5430 7110 8899
0184 1668 3989 5437 7118 8920
0222 1696 4066 5473 7196 9185
0258 1737 4181 5584 7349 9237
0437 1829 4243 5705 7422 9250
0476 1918 4441 5766 7465 9434
0533 1964 4521 5799 7540 9527
0668 2409 4537 5838 7752 9535
0771 2442 4790 5871 7759 9543
1024 2496 4880 6133 7775 9619
1083 2550 4908 6436 7912 9685
1127 2746 5001 6482 7987 9850
1167 3011 5013 6519 8043 9926
1174 3140 5201 6557 8341
1181 3225 5273 6612 8344

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 982115
2nd Prize Rs.7000/- 81207
3rd Prize Rs.3500/-
00211 29431 33153 48472 50930
56328 69207 69998 71178 74284
4th Prize Rs.200/-
0213 1006 1975 3539 5261
5621 5814 6010 7652 8167
5th Prize Rs.100/-
1026 1699 2763 3016 4504
5014 5265 8082 8759 9467
6th Prize Rs.50/-
0018 1919 3888 4936 6141 8378
0053 1927 3900 5096 6228 8387
0158 1938 3935 5127 6279 8569
0177 2121 3941 5179 6480 8597
0244 2315 4191 5227 6569 8886
0412 2443 4204 5264 6805 9058
0918 2563 4343 5285 6856 9127
0986 2608 4346 5361 7024 9236
1327 3031 4414 5387 7052 9244
1407 3140 4471 5668 7111 9315
1413 3225 4514 5735 7133 9684
1431 3265 4617 5739 7506 9767
1444 3426 4651 5856 7625 9828
1550 3441 4710 5930 7729 9913
1624 3671 4741 6012 7874 9961
1655 3706 4765 6023 8270
1884 3727 4879 6074 8335

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 658941
2nd Prize Rs.7000/- 53580
3rd Prize Rs.3500/-
06783 11059 19822 23742 30007
49039 51154 53560 68308 99327
4th Prize Rs.200/-
0002 0305 0577 0766 4214
7276 9157 9339 9645 9832
5th Prize Rs.100/-
0991 1170 1812 2108 3412
6322 8794 8930 9198 9351
6th Prize Rs.50/-
0128 2552 4286 5833 7785 8912
0308 2613 4298 5927 7914 8955
0350 2626 4503 6050 7936 9024
0437 2862 4684 6203 7946 9026
0723 2876 4733 6318 7999 9189
0804 2938 4773 6460 8075 9195
0847 2960 4884 6473 8170 9197
1161 3081 4960 6729 8335 9411
1837 3223 4986 6821 8351 9424
1887 3257 5104 6946 8380 9433
2190 3387 5123 7128 8394 9454
2192 3828 5206 7182 8523 9675
2217 3883 5329 7475 8585 9692
2259 3994 5403 7495 8689 9733
2416 4164 5559 7566 8696 9998
2429 4241 5580 7640 8697
2511 4251 5769 7725 8719

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 367336
2nd Prize Rs.7000/- 71155
3rd Prize Rs.3500/-
00573 02010 04672 04948 19229
54672 71537 76386 89557 97532
4th Prize Rs.200/-
0661 1385 3815 5967 6131
7082 7383 7724 8290 9037
5th Prize Rs.100/-
1507 3020 3491 4025 4334
4401 4469 4644 5791 6017
6th Prize Rs.50/-
0038 2028 3768 5291 6030 8018
0136 2291 3844 5355 6185 8179
0169 2423 3916 5368 6204 8601
0683 2629 3951 5468 6221 8671
0711 2777 3956 5580 6310 8691
0729 2809 4006 5611 6729 8804
1022 2823 4133 5649 6854 8901
1089 2834 4146 5675 6874 8920
1128 2921 4267 5694 7070 8948
1170 3058 4434 5720 7140 9025
1290 3179 4484 5723 7268 9068
1405 3216 4503 5740 7304 9127
1474 3272 4658 5745 7390 9450
1554 3469 4800 5881 7467 9567
1638 3526 4900 5930 7872 9965
1753 3565 5182 5993 7987
1886 3609 5241 6026 8006

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 258842
2nd Prize Rs.7000/- 71829
3rd Prize Rs.3500/-
14219 14995 25413 36515 47153
58382 69345 71440 82451 93633
4th Prize Rs.200/-
0498 0536 3196 3370 4064
6451 6723 8701 8770 9690
5th Prize Rs.100/-
3279 3609 4297 5462 5658
5802 6045 6085 7392 8273
6th Prize Rs.50/-
0028 1231 3595 6142 7469 8621
0053 1242 3848 6162 7635 8682
0083 1247 3853 6172 7681 8808
0373 1276 3896 6201 7701 8860
0393 1294 3970 6220 7703 9161
0619 1325 4209 6280 7718 9179
0671 1497 4293 6284 8064 9263
0673 1988 4313 6319 8118 9365
0762 2032 4500 6598 8211 9495
0775 2249 4706 6734 8331 9529
0807 2634 4790 6896 8361 9617
0817 3097 4969 7117 8387 9622
0864 3322 5224 7203 8459 9811
0989 3350 5376 7292 8474 9873
1036 3354 5466 7315 8515 9923
1117 3444 5930 7328 8551
1226 3590 6114 7349 8587

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 824735
2nd Prize Rs.7000/- 35937
3rd Prize Rs.3500/-
13587 24417 35339 46441 57835
68820 79463 81223 81753 92662
4th Prize Rs.200/-
1574 1987 2237 3166 3888
4556 5803 7836 8558 9092
5th Prize Rs.100/-
1359 1792 3174 3576 5151
6144 7652 8141 8295 9494
6th Prize Rs.50/-
0105 1853 3885 5354 7396 8938
0110 2141 3916 5451 7422 9030
0312 2165 3947 5654 7523 9123
0326 2206 4166 5736 7605 9165
0471 2364 4261 5804 7617 9172
1092 2567 4349 5953 7750 9182
1140 2683 4358 5972 8166 9508
1237 2703 4421 5977 8237 9609
1276 2719 4431 5997 8379 9641
1332 2755 4531 6124 8493 9661
1435 3031 4568 6198 8656 9693
1582 3164 4580 6588 8664 9699
1629 3181 4620 6855 8698 9807
1658 3250 4983 6945 8818 9817
1786 3351 5000 6948 8873 9819
1816 3573 5121 6984 8899
1835 3681 5125 7049 8915



నందీశ్వరునిపై భోళాశంకరుని రాజసం

# కన్నుల పండువగా కైలాసనాధుని 'నంది సేవ'

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాల్లో భక్తులకు అగ్రతాంబూలం ఇస్తున్నారు. ఒక్కొక్క సేవకుఒక్కొక్క తేదీని ఖరారు చేసారు.భక్తులు సొమ్ములు చెల్లిస్తే ఆలయంలో సేవలతో పాటు గ్రామోత్సవానికి కూడా అవకాశం కల్పిస్తున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం శ్రీకాళహస్తి మండలం బూరగమాను కండ్రిగకు చెందిన రైతు, కూరగాయల వ్యాపారి రెడ్డి వారిమంగమ్మ, దేశిరెడ్డి నందిసేవకు సొమ్ములు చెల్లించారు. రెడ్డి వారి శివా క్షేమానికి నందిసేవను జరిపించాలని దేవస్థానంను కోరగా ఆమోదించి నిర్వహించారు. ఈ నేపధ్యంలో బుధవారం 'నంది సేవను' ఏర్పాటు చేసారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసారు. అలంకార గురుకుల్ రాజేష్ ఉత్సవర్లను చక్కగా ముస్తాబు చేసారు. ఆలయ దీక్షా గురుకల్ డాక్టర్ స్వామినాధన్ స్వామి అమ్మవార్లకు కవ్వం తీసి బుగ్గచుక్క పెట్టి గ్రామోత్సవానికితరలించారు. బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ రాజగోపురం నుంచి వాహనాల మండపంవద్దకు చేర్చారు.అ క్కడ స్వామి వారిని బంగారు నంది వాహనంపై అమ్మవారిని బంగారు సింహ వాహనంపై ప్రతిష్టించారు.

ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్ వెంటరాగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఉత్సవాన్ని కన్నుల పండువగా సాగింది. తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారు వీధుల మీదుగా సాగింది. నాలుగు మాడావీధుల్లోని ఇంటింటి ముందు హారతులిచ్చారు.

# బిసిల పక్షపాతి చంద్రబాబు

## బిసిసంక్షేమ,చేనేత, జౌళి శాఖలమంత్రి సవిత



బిసిలకు 33శాతం రిజర్వేషన్లపై సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** బీసీలకు టిడిపితోనే మేలు కలుగుతోందన్న విషయం మరోసారి రుజువైందని,వెనుకబడిన తరగతుల పక్షపాతి చంద్రబాబు అని రాష్ట్ర బిసి ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు.బిసి డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముంగిట వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేరుస్తు వస్తున్నా రన్నారు. దీనిలో భాగంగా బిసీలకు మరింత రాజకీయ ప్రాధ్యాన్యత కల్పించాలనే ఉద్దేశ్యంతో చట్టసభలో 33శాతం మేరు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాని సిఫార్సు చంద్రబాబు ప్రభుత్వం బుధవారం నాటి కేబినెట్ బేటీలో తీర్మానం ఆమోదించిందన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన కులాల వారు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. ఎన్టీరామారావు స్ఫూర్తితో పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు కూడా బీసీలకు దన్నుగా ఉంటూ వస్తున్నారు.బీసి కార్పొరేషన్ ద్వారా వెనుకబడిన తరగతుల యువతకు ఆర్థిక భరోసా కలిగేలా స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నారన్నారు.బిసి విద్యార్థుల విద్యాప్రగతికి బిసి హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళను విరివిగా మంజూరు చేయడంతో పాటు భవననిర్మాణాలు చేపట్టారని మంత్రి తెలిపారు.ఎన్టీఆర్ విదేశీ విద్యాపధకం కింద బిసి విద్యార్థులకు విదేశాల్లో చదివేలా అవకాశం కల్పించారన్నారు.స్టడీ సర్కిళ్ళ ద్వారా సివిల్ సర్వీసెస్,ఇతర పోటీ పరీక్షలకు శిక్షణిస్తూ బిసి విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. ఆదరణ పథకం కింద వెనుకబడిన తరగతుల్లో ఉన్న చేతివృత్తుదారులకు పనిముట్లు అందజేశారన్నారు.

**- రాజ్యాధికారంలో బిసిలకు భాగస్వామ్యం** :బిసిలకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేశాయని మంత్రి తెలిపారు.పాలనలోనూ భాగసామ్యమయ్యేలా బీసీలకు ఎమ్మెల్యేగా ,ఎంపిగా,మంత్రులుగా అత్యధిక మందికి అవకాశమిచ్చారన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న చంద్రబాబుకు బీసీ సంఘాలు, కులాలు,ధన్యవాదాలు తెలుపుతున్నాయని మంత్రి సవిత వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు విస్తృత ఏర్పాట్లు

- గ్యాలరీల్లోకి ప్రవేశనిష్క్రమణ మార్గాలు
- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** అక్టోబర్ 4వతేదీ నుండి జరగనున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవల్లో ఐదవరోజు 8వతేతి రాత్రి నిర్వహించే గరుడసేవకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం నుండి మాఢవీధుల్లో గ్యాలరీల్లోకి ప్రవేశనిష్క్రమణమార్గాలు, హారతి పాయింట్లు, అన్నప్రసాద వితరణ, యాత్రికుల రద్దీ నిర్వహణ, పోలీసుల భద్రత, శ్రీవారిసేవకుల సేవలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచడం, భక్తుల రవాణా, పార్కింగ్ తదితర అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సమాచారం కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దుచేశామన్నారు. గరుడసేవకు ముందుకోజు అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9గంటల నుండి 9వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌రోడ్లపై ద్విచక్రవాహనాలు పూర్తిగా నిషేధించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు తిరుపతి,తిరుమల వాసులు,స్థానికులు సహకరించాలని కోరారు. బుధవారం రాత్రి తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో జరిగిన ఈ సమావేశంలో టిటిడి సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్స వాలు బుధవారం సాయంత్రం మహాపూర్ణాహుతితో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు అమ్మవారి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 11.05గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి, శాంతిహోమం, కుంభప్రోక్షణ, నివేదిన నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటలవరకు శ్రీకృష్ణస్వామి ముఖమండపంలో అమ్మవారితోబాటు సుదర్శనచక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఆ తరువాత చక్రత్వాళ్వార్‌ను పల్లకిపై ఊరేగింపుగా పద్మపుష్కరిణి వద్దకు తీసుకెళ్ళి చక్రస్నానం మహోత్సవం జరిపించారు. రాత్రి 7గంటలకు శ్రీకృష్ణస్వామి, సుందరరాజస్వామి, పద్మావతిఅమ్మవారు మాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, గౌతమి, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఎఇఒ రమేష్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెకటర్లు సుభాష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ చార్జీల వివరాలు

## - నేటి నుంచి రెగ్యులర్ సర్వీసులు..

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ సికింద్రాబాద్- నాగ్‌పూర్-సికింద్రాబాద్‌ల మధ్య కొత్తగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీసులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. వారంలో మంగళవారాల్లో మినహా మిగిలిన ఆరు రోజుల్లో తిరిగే ఈ రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ నిర్ధారించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్లే నెంబర్ 20101 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ చార్జీలు.. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేటకు చైర్‌కార్ తరగతి టిక్కెట్టు ధర రూ.710లు కాగా ఎగ్జిక్యూటివ్ తరగతి ధర రూ.1,195లు, రామగుండం చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.865లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,510లు, బల్హార్షాకు చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.1,165లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ 2,080లు, చంద్రాపూర్‌కు చైర్ కార్ క్లాస్ చార్జీ 1,175లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,110లు, సేవగ్రామ్‌కు చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.1,410లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ 2,595లు, నాగ్‌పూర్‌కు చైర్‌కార్‌క్లాస్‌చార్జీ రూ.1,500లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,500లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,785లుగా నిర్ణయించారు. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20102 వందేభారత్ ఎక్సప్రెస్ చార్జీలు.. నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు సేవగ్రామ్‌కు చైర్ కార్ క్లాస్ చార్జీ రూ.440లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.835లు, చంద్రపూర్‌కు చైర్‌కార్ కార్‌క్లాస్ చార్జీ రూ.620, కాగా ఎగ్జిక్యూటివ్ క ఆస్ చార్జీ రూ.1,195లు, బల్హార్షాకు చైర్ క్లాస్ చార్జీ రూ.640లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,250లు, ర ఆమగుండంకు చైర్‌కార్ క్లాస్ చార్జీలు రూ.1000లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.1,870లు, ఖాజీపేట్‌కు చైర్‌కార్ క్లాస్‌చార్జీ రూ.1,130లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,145లు సికింద్రాబాద్‌కు చైర్ కార్‌క్లాస్ చార్జీ రూ.1,350లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ రూ.2,605లుగా నిర్ణయించారు. ఇదిలా ఉండగా సికింద్రాబాద్- నాగ్‌పూర్-సికింద్రాబాద్ మధ్యమార్గంలోని ఖాజీపేట్, రామగుండం, బల్హార్షా, చంద్రాపూర్, సేవగ్రామ్, నాగ్ పూర్ స్టేషన్ల నుంచి ఆయా స్టేషన్లకు వెళ్లాలంటే ప్రయాణికులు ఆయా రైల్వే స్టేషన్‌ల మేనేజర్/రిజర్వేషన్ కారార్యలయాలలో సంప్రదించాలని రైల్వే వర్గాలు వివరించాయి.

# చిట్టీల పేరుతో ఘరానా మోసం, రూ.50 లక్షలతో పరార్

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గంలో చిట్టీల వ్యాపారంతో ఓ వ్యక్తి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. పెడన మండలం పెనుమల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కాగిత శివకుమార్ అనే వ్యక్తి గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో పెనుమల్లి, చుట్టుపక్కల ఉన్న ప్రజలతో చిట్టీల వ్యాపారం కొనసాగిస్తున్నాడు. అమాయకులైన గ్రామ ప్రజల నమ్మకాన్ని సొమ్ముచేసుకుని సుమారి 18 మందిని నట్టేటా ముంచి 50 లక్షల రూపాయలతో కాగిత శివకుమార్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు అదేవిధంగా పెడన పట్టణ స్థానిక పోలీస్ స్టేషన్ బాధితుల ఫిర్యాదు కూడా స్వీకరించకుండా ఇబ్బంది పెడుతున్నారని బాధితులు వాపోతున్నారు. జిల్లా అధికారులు, కలెక్టర్ ఈ విషయంపై స్పందించ మాకు తగిన న్యాయం చేయాలని బాధితులను వేడుకుంటున్నారు.

# ట్రాక్టర్‌ను ఢీకొన్న టూవీలర్.. ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**కుప్పం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** :కుప్పం పట్టణం పాతపేట చెరువు కట్ట ప్రాంతంలో ట్రాక్టర్‌ను ఓ టూవీలర్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలు కాగా మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటనకు సంబంధించి అర్బన్ సిఐ జిటి నాయుడు తెలిపిన మేరకు వివరాలిలా..తిరుపతికి చెందిన మోహన్ రెడ్డి కుమారుడు మంజునాథరెడ్డి (18), తంబళ్లపల్లికి చెందిన నరసింహులు కుమారుడు ఆనంద్ బాబు (18), మదనపల్లి బైపాస్‌రోడ్‌కు చెందిన రమేష్‌రెడ్డి కుమారుడు పునీత్ కుమార్ (18)లు కుప్పంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో డే స్కాలర్లుగా ఉంటూ డిప్లమో కోర్సు ఫైనలియర్ చదువుతున్నారు. బుధవారం వీరు ఆనందబాబుకు ఆరోగ్యం బాగా లేదని కుప్పం పిఇఎస్ ఆస్పత్రికి వెళ్లి టూవీలర్‌లో (ఎపి39సిడి6353) తిరిగి వస్తూ ఎదురుగా ఉన్న ట్రాక్టర్‌ను వేగంగా వచ్చి ఢీకొన్నారన్నారు. ఈ ప్రమాదంలో మంజునాథరెడ్డి, ఆనందబాబులు మృతి చెందారన్నారు. పునీత్‌కుమార్‌కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందజేసి మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 100 రోజుల్లో 1కోటి రూ.13లక్షల విలువైన గంజాయి సీజ్ 24 గంజాయి కేసుల్లో 64 మంది అరెస్టు

**చింతూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** ఎపిలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి ప్రభుత్వం తీసుకున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ చింతూరు పోలీస్ సబ్‌డివిజన్‌లో సక్సెస్ అయ్యిందని చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా అన్నారు.బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ జూన్ నెలనుంచి ప్రారంభమైన ఈ యాక్షన్ ప్లాన్‌లో చింతూరు పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని డొంకరాయి, మోతుగూడెం, చింతూరు, ఎటపాక,కూనవరం,వి.ఆర్.పురం పోలీసు ఠాణాల పరిధిలో మొత్తం 24 కేసులు నమోదు అవ్వగా 64 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు.మొత్తం రూ॥1,13,75000విలువైన 2275 కేజిల గంజాయిని సీజ్‌చేశారు.తాజాగా మంగళవారం సాయంత్రం యంహెచ్ 12,జిజెడ్ 7367 నెంబరుగల షిఫ్ట్‌కారులో తరలిస్తున్న 100కేజిల గంజాయి చింతూరు పోలీసులకు పట్టుపడగా కారులో ఉన్న మహారాష్ట్రకు చెందిన స్వప్నిల్ రాతీలాల్‌కోలి,ఆకాష్ విలాస్ చవాన్‌లను అరెస్టు చేశారు.ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లాలో సాగవుతున్న గంజాయినీ ఎపి మీదుగా తెలంగాణా,మహారాష్ట్రకు తరలిస్తున్నారని,నిత్యం పోలీసులు వాహనాల తనిఖీ ,పక్కా సమాచారంతో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవటానికి కృషిచేస్తున్నట్టు చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా తెలిపారు.పూర్తి స్థాయిలో గంజాయి రవాణాను అడ్డుకోవటానికి అల్లూరి జిల్లా యస్‌పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నామని,తనిఖీలను ముమ్మరం చేసి గంజాయి రవాణాను అడ్డుకుంటామని,సరిహద్దు రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని, స్పెషల్ టీంను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో చింతూరు సిఐ దుర్గాప్రసాద్,యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.



కారులో తరలిస్తున్న గంజాయి

# ఉభయగోదావరి జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు

## డిజిపి సిహెచ్.ద్వారకా తిరుమలరావు



డిజిపి ద్వారకా తిరుమలరావును స్వాగతించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు,సెప్టెంబర్18,ప్రభాతవార్త:** రాష్ట్ర డీజిపి సిహెచ్.ద్వారకా తిరుమలరావును జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ బుధవారం ఏలూరు ఎస్పీ కార్యాలయంలో బుధవారం స్వాగతించారు. ఈ సందర్భంగా డీజిపి ఉభయ గోదావరి జిల్లాల్లోని ఎస్పీలతో సమావేశమై నేర సంబంధ విషయాలపైసమీక్ష జరిపారు. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కొత్తగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని ఇందుకు ముఖ్యమంత్రి అనుమతి ఇవ్వడం జరిగిం దన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న హత్యలను,అత్యాచారాలను అరికట్టేందుకు మరింత సాంకేతిక పరిజ్ఞానం విని యోగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థుల్లోను వ్యసనాలకు బానిసలైన వారిని గుర్తించి గంజాయి మాధక ద్రవ్యాలపై తగిన అవగాహన కల్పించేందుకు సూచనలు ఇచ్చామన్నారు.అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలోను పాఠశాలల వద్ద తగిన విధంగా పోలీసులు ప్రచారం చేయాలన్నారు.పోలీసు సిబ్బంది కొరతను నివారించేందుకు పోలీస్ రిక్రూట్‌మెంట్ జరిపేందుకు కొంత సమయం అవసరం అన్నారు.పోలీసులు పౌరులకు మెరుగైన సేవలు అందించాలిని ప్రజలకు జవాబుదారిగా ఉండాలని, ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని మారిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. సమర్ధవంతమైన సేవలు మరింతగా అందించేందుకు మెరిగైన వాహనాలను ఏర్పాటు చేయడానికి తగిన చర్చలు తీసుకున్నామన్నారు.సిబ్బంది సమర్ధవంతంగా సేవలు అందించి నేరాలను అరికట్టాలన్నారు. మానవ హక్కులను గౌరవించాలని సూచించారు .ప్రతి ఒక్కరు గంజాయి నివారణకు తగిన కృషి చేయాలని ప్రస్తుతం గంజాయి మీద 100 రోజుల ప్రణాళిక నడుస్తోం దన్నారు. సిబ్బంది నైపుణ్యా లను పెంపొందించుకుని పనితీరును మెరుగు పర్చు కోవాలని కోరారు. నూజివీడు రూరల్ మండలం పల్లెరమూడి గ్రామంలో ఒక మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని గుర్తించి ముద్దాయిని వెంటనే ఏలూరు జిల్లా పోలీసులు రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. నూజివీడు చెరువు గండి విషయంలోను, బుడమేరు గండ్ల విషయంలోను ముంపులో చిక్కుకుపోయిన బాధి తులను రక్షించడంలో డ్రోన్‌లు వినియోగించి సిబ్బంది చక్కని సేవలు అందించామన్నారు.అత్యాచారానికి గురైన మైనర్ బాలికకు లక్ష రూపాయల చెక్‌ను బాలిక తల్లితండ్రులకు అందించారు. సమావేశంలో ఐజి జి.వి.జి. అశోక్ కుమార్,ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ నయీం అస్మీ,తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు,కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు,కాకినాడ ఎస్పీ విక్రాంత్ పటేల్,అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ వడ్డేపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీతలు, పార్టనర్స్ & హామీదారులు మరియు లీగల్ వారసులు : మెస్సర్స్ రాఘవ ఆక్వా ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్స్: 1) శ్రీ రెడ్ల వీర రాఘవరావు, 2) శ్రీమతి జల్లి సునీత, డోర్ నెం.16-9-96, దేగలవారి వీధి ఎదురుగా, రెస్ట్ హౌస్ రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) శ్రీ రెడ్ల వీరరాఘవరావు, తండ్రి: చిన్న నారాయణ మూర్తి, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం-530009, ఆంధ్రప్రదేశ్, 4) శ్రీమతి జల్లి సునీత, భర్త: సాగర్, డోర్ నెం.11-194, కార్మెట్ స్కూలు, నాగరాజు పేట, పాలకొల్లు పోస్టు మరియు మండలం-534260, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 5) శ్రీమతి రెడ్ల మంగా దేవి, భర్త: వీరరాఘవరావు, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవి ప్యారడైజ్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం-530009, ఆంధ్రప్రదేశ్, 6) శ్రీమతి ఆచంట ధనలక్ష్మి, భర్త: నాగ సత్య శ్రీనివాస ప్రభాకర్, డోర్ నెం.16-3-23/1, గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వైపు, నరసాపురం-534275, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 7) శ్రీ ఇనకోటి శ్రీనివాసు, తండ్రి: తమ్మారావు, డోర్ నెం.1-8, కాపుల వీధి, గోరింట, పెద్దాపురం-533433, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, 8) శ్రీ రెడ్ల శ్రీనివాసరావు, తండ్రి: వీర రాఘవరావు, ఫ్లాట్ నెం.503, గణేష్ నగర్, వాసవీ ప్యారడైజ్, ఎన్ఎడి కొత్త రోడ్డు, విశాఖపట్నం -530009, ఆంధ్రప్రదేశ్.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.28-01-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.10-01-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,39,39,621/- (అక్షరాల మూడు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) + తేది.11.01.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.29.04.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 05-05-2022న (సాక్షి : విశాఖపట్నం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా & కాకినాడ జిల్లా ఎడిషన్స్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ & తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.28-01-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

దాక్యుమెంట్ నెం.66/2010, తేది.05.01.2010 ప్రకారం శ్రీమతి జల్లి సునీత గారి పేరున గల స్థిరాస్తి : పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ రిజిస్టర్ ఆఫీస్, పాలకొల్లు మండలం, పాలకొల్లు రూరల్ గ్రామం & పంచాయితీ ఏరియా, పాలకొల్లు నాన్ మున్సిపల్ గ్రామం, ఆర్‌యస్.నెం.40/2లోని ఎ.3.84 సెంట్ల పూర్తి విస్తీర్ణంలో ఉత్తరం వైపు కొత్త ఆర్‌యస్ నెం.40/2ఎలోని ఎ.0.40 సెంట్ల పూర్తి విస్తీర్ణం లేదా 1936 చ॥గ॥ల నివాస స్థలం అందు అసెస్‌మెంట్ నెం.877, డోర్ నెం.11-70తో గల ఆర్‌సిసి & టిన్ షీట్ రూఫ్డ్ భవనం శ్రీమతి జల్లి సునీత, భర్త : సాగర్ గారికి చెందినది. (దాక్యుమెంట్ నెం.66/2010, తేది: 05-01-2010, సెటిల్‌మెంట్ డీడ్ నెం.736/2019, తేది: 08-02-2019, రెక్టిఫికేషన్ డీడ్ నెం.1359/2019, తేది: 05-03-2019 ప్రకారం). డీడ్ ప్రకారం హద్దులు: తూర్పు: కాలువ గట్టు రోడ్డు అనగా పాలకొల్లు - వడ్లవానిపాలెం రోడ్డు, పడమర: శ్రీ బొల్ల నరసింహమూర్తి గారి గోడౌన్ స్థలం, దక్షిణం: శ్రీ జల్లి సాగర్ గారి స్థలం, ఉత్తరం: శ్రీ బొల్ల నరసింహమూర్తి గారి స్థలం. వాస్తవంగా ఉన్న హద్దులు: తూర్పు: రోడ్డు - 108'00", పడమర: కళ్యాణ మండపం - 108'00", దక్షిణం: జల్లి సాగర్ గారికి చెందిన మిగిలిన స్థలం - 15'02", ఉత్తరం: 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు - 161'33".

తేది: 18-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: 1) మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, డి.నెం. 2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, 43-29-54-1, జిఎఫ్ 101,102, బాలాజీ మెట్రో కమర్షియల్, నరోన రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం -530016. వేరొక చిరునామా: మెస్సర్స్ సాయిరామ్ కృష్ణ కార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, సర్వే నెం.66-1, సమీప డి.నెం.8-60, ఎన్‌హెచ్ రోడ్డు, ఎయిర్‌పోర్ట్ రోడ్డు, నిడమనూరు, విజయవాడ- 521104. 2) శ్రీ మంచికట్ల మనోజ్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ఫ్లాట్ నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 3) శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి, ప్లాటు నెం.85, రోడ్డు నెం.72, ప్రషాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, షేక్‌పేట, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 4) శ్రీ బియ్యర్ హర్ష శెట్టి, తండ్రి: బియ్యర్ ఆనంద్‌శెట్టి, హెచ్ నెం.2-2-23-22/సి, మారుతి నివాస్, దుర్గభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, భాగ్ అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013. 5) మెస్సర్స్ యంఆర్‌కె ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ మంచికట్ల వెంకట స్వామి, డి.నెం.21-4-83/1, ప్లాట్ నెం.16/ఎ, ఐడిఎ, రామగుండం శివారు, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.17-05-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.9,45,41,921/- (అక్షరాల తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.17.05.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.23.08.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 24-08-2022న (ఆంధ్రజ్యోతి : విశాఖపట్నం, కృష్ణాజిల్లా, హైదరాబాద్ & కరీంనగర్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం, విజయవాడ & హైదరాబాద్ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.17-05-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**చర/స్థిరాస్తి వివరములు**

పార్ట్-1: సదరు ఒప్పందముల ప్రకారం గల సదరు ఆస్తుల అన్నీ ప్రస్తుత మరియు భవిష్యత్తు స్టాక్స్ గూడ్స్, రా మెటీరియల్స్, బుక్-డెట్స్, చర ప్లాంట్ & మెషినరీ మరియు ఇతర చరాస్తుల హైపోథికేషన్. 1.e-DFS (కొత్త కార్లు), 2.e-DFS (డెమో కార్లు), 3.e-DFS (స్పేర్స్).

పార్ట్-2 : ఆస్తి నెం-1: ఎ) తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ పరిధి, పెద్దపల్లి సబ్ డిస్ట్రిక్ట్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోదావరిఖని, మల్కాపురం రెవెన్యూ శివారు, శ్రీనగర్ కాలనీ ఏరియా, డి.నెం.21-1-63/1బి, ఆర్‌యస్ నెం.165లోని 1167 చ॥గ॥ల విస్తీర్ణంలో 204.31 చ॥మీ॥లలో క్రింద అంతస్తు మరియు 377.14 చ॥మీ॥లలో మొదటి అంతస్తులతో కూడిన కమర్షియల్ భవనం శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి గారికి చెందినది. (దాక్యుమెంట్ నెం.3287/2014 ప్రకారం). హద్దులు: తూర్పు: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, పడమర: హెచ్ నెం.21-1-57/3తో గల ఎరబిల్లి సుగుణ గారి ఇల్లు మరియు మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 100 అ॥ల వెడల్పు రాజీవ్ రోడ్డు, దక్షిణం: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం.

బి) పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోదావరిఖని, మల్కాపురం రెవిన్యూ శివారు, శ్రీనగర్ కాలనీ ఏరియా, ఆర్‌యస్ నెం.165లోని డి.నెం.21-1-63/1బితో గల 28.89 చ॥గ॥ల స్థలం అందు గల కమర్షియల్ భవనం శ్రీ మంచికట్ల ప్రమోద్ కృష్ణ, తండ్రి: వెంకట స్వామి గారికి చెందినది (దాక్యుమెంట్ నెం.2779/2015 ప్రకారం). హద్దులు: తూర్పు: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, పడమర: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం, ఉత్తరం: దానం పొందిన వారి ఖాళీ ప్రదేశం, దక్షిణం: మంచికట్ల పుష్పలత గారి ఖాళీ ప్రదేశం.

ఆస్తి నెం-2: కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని, మల్కాపూర్ శివారు, ఐడిఎ రామగుండం, డి.నెం.21-4-83/1, సర్వే నెం.125లోని ప్లాటు నెం.16/ఎతోగల 2568.78 చ॥గ॥లు సమానమైన 2148.02 చ॥మీ॥ల విస్తీర్ణంలో 919.09 చ॥మీ॥లు (9894.00 చ॥అ॥లు) ప్లింత్ ఏరియాలో ఏ.సి.షీట్ షెడ్ మరియు ఆర్‌సిసి భవనం మరియు 1669.00 చ॥అ॥ల పరిధిలో గల ఆర్‌సిసి భవనం, 85 ఆర్ఎంటి ప్రహారీగోడతో గల ఫ్యాక్టరీ భూమి మరియు భవనం యావత్తు. మెస్సర్స్ ఎంఆర్‌కె ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ మంచికట్ల వెంకటస్వామి గారి పేరున కలదు. (దాక్యుమెంట్ నెం.6323 /2006 హద్దులు: తూర్పు: 15 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర: ప్లాటు నెం.15, ఉత్తరం: 18 మీ॥ల వెడల్పు రోడ్డు (60 అ॥ల వెడల్పు రోడ్డు), దక్షిణం: ఎస్.మారుతి & ఎస్.ఉమ (మెస్సర్స్ గౌతమీ ఇండస్ట్రీస్) వారి ఖాళీ ప్రదేశం మరియు రైస్ మిల్లు.

తేది: 18-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

19-9Pg6exHMNWJQE.qxd:19-9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మార్గదర్శకాలపై కసరత్తు

## రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరుకై ఎటువంటి మార్గదర్శకాలను అనుసరించాలనేదానిపై కసరత్తు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఇళ్ల స్థలాల మంజూరు ఎలా చేయాలి ఎంత అనుభం ఉన్న వారికి చేయాలి. ఎంత భూమిని చేయాలి. ఇళ్ల స్థలం ఇవ్వాలాలేదా ఇల్లు కట్టించి ఇవ్వాలా అనేఅంశాలపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే జర్నలిస్టుల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటామని చెప్పారు. ముందుగా ఎంత మంది జర్నలిస్టులు మంత్రి అనగానిని కలిశారు. నవ్యాంధ్ర ఏర్పడిన తర్వాత ఒక్కసారి కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఈ సారైనా మంజూరు చేయాలని సీనియర్ జర్నలిస్టులు కోరారు. గత టీడీపీ ప్రభుత్వం అమరావతిలో జర్నలిస్టులకు 30 ఎకరాల స్థలం కేటాయించిందనీ, కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ భూ కేటాయింపు జరగలేదని తెలిపారు.

కాగా మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ జర్నలిస్టు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మార్గదర్శకాల రూపకల్పనపై కసరత్తు పూర్తయిన వెంటనే మంజూరుపై నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుంటే ప్రాణమే తీసింది!

## - భర్తను కత్తెరతో పొడిచి చంపేసిన భార్య - అక్రమ సంబంధానికి అడ్డుపడటమే ఆయన చేసిన నేరం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రాణంగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యే భర్తను అమానుషంగా కత్తెరతో గుండెల్లో పొడిచి చంపిన ఉదంతం తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెం పంచాయతీ రెడ్డి చెర్వు గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. చింతలపూడి శ్రీనివాసరావు అనే వ్యక్తిని అతని భార్య చింతలపూడి రాణి పొట్టపై భాగంలో కత్తెరతో పొడిచి చంపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం అన్న సంతర్పణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 11.30 గంటల సమయంలో చింతలపూడి శ్రీనివాసరావు తన భార్య రాణి తనను కత్తెరతో పొడిచేసిందని ఇంట్లో నుండి కేకలు వేసుకుంటూ బయటకు పరిగెత్తుకు రావడం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే తణుకు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వివరాల కోసం ఆధార్ కార్డు తీసుకోవడం కోసం ఇంటికి వెళ్తే, అతని భార్య రాణి ఇంటి లోపల గడియ వేసుకుని ఇంట్లో రక్తం మరకలు తుడుచుకుంటూ గడియ తీయకపోతే సమీప బంధువులు బలవంతంగా తలుపు తెరచి శ్రీనివాసరావు ఆధార్ కార్డు తీసుకోవడం జరిగింది. శ్రీనివాసరావు 15 ఏళ్ళ క్రితం రాణిని ప్రేమించి కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక అబ్బాయి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. సొంత ఇల్లుల , శ్రీనివాసరావు దుబాయ్‌లో ఉద్యోగం చేసుకుంటూ ఉండేవాడు. ఎనిమిది నెలల క్రితం ఊరికి తిరిగి రావడం జరిగింది. శ్రీనివాస్ వ్యక్తిగతంగా సౌమ్యుడు అని, ఎటువంటి దురలవాట్లు లేవని, అతను ఇక్కడ ఉన్నప్పుడు ఇంట్లో అన్ని పనులు తానే చూసేవాడని, చుట్టప్రక్కల వాళ్లు చెబుతున్నారు. భర్త ఊళ్ళో లేనప్పుడు రాణి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయం ఇటీవల శ్రీనివాస్‌కు తెల్సింది. తండ్రి ఇంట్లో లేనప్పుడు ఎవరో వ్యక్తి తరచుగా ఇంటికి వస్తున్న విషయం పిల్లలు తండ్రికి చెప్పారు. ఈ విషయంపై గత రెండు నెలలుగా భార్యభర్తలు మధ్య మనస్పర్థలు రావడం జరిగింది. శ్రీనివాస్ మరోమారు దుబాయ్ వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు. అంతలోనే ఈ సంఘటన జరగడం, శ్రీనివాసరావు మృతి చెందడం అక్కడి వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

రాణి వ్యవహారం పట్ల స్థానికులు మండి పడుతున్నారు. ఆమె అక్రమ సంబంధం కారణంగా అమాయక భర్తను పొట్టన పెట్టుకుందని అటువంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిడదవోలు సిఐ వి.శ్రీనివాసరావు, ఉండ్రాజవరం ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

# నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తగ్గేదేలేదు..

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** తమ న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని విరమించే ప్రసక్తే లేదని రైల్వేకార్మిక సంఘాలు ముక్తకంఠంతో తేల్చిచెప్పాయి. దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు డీజిల్ షెడ్డులో సుమారు 550కి పైగా కార్మికులు పని చేస్తుండగా వీరిలో దాదాపు డెబ్బై మందికిపైగా మహిళా కార ఇమకులు కూడా పని చేస్తున్నారు. షెడ్‌ను విద్యుదీకరించడంతో విద్యుత్ రైలింజనర్ల సంఖ్య 180 వరకు చేరింది. కొత్తగా నిర్మించిన విద్యుత్‌లోకో షెడ్డులో ఇంజన్‌లను మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక, సాంకేతిక పరికరాలు, వస్తు సామాగ్రి (టూల్స్, మెటీరియల్స్) డిమాండుకు సరిపడినంతగా లేకపోవడం కార్మికులు ఎలాగిలా నెట్టు కొస్తున్నారు. అలాగే కార్మికులకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన అవసరాలకు తగినంతగా లేకపోవడాన్ని పలు దఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో పోరుబాట అనివార్యం అయిందని డీజిల్ షెడ్ కార్మికులు, కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. మూడు రోజులుగా నల్లబ్యాడ్జీలు ధరించివిధులకు హాజరవుతున్నారు. మూడు రైల్వే కార ఇమక సంఘాలకు చెందిన ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్మికులు మాట్లాడుతూ.. డీజిల్ షెడ్‌కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు పర్సనల్ విభాగం క్లరికల్ సిబ్బందిని సంబంధత అది కారులు వెనక్కి తప్పించు కోవడం ఎంత వరకు న్యాయమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. గత మూడేళ్లుగా విద్యుత్ లోకో ఇంజన్లను మరమ్మత్తులు చేస్తు న్నామని కానీ యాజమాన్యం పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక సాంకేతిక పరికరాలు వస్తు సామాగ్రి టూల్స్ మెటీరియల్స్ డిమాండ్‌కు సరిపడినంతగా సమకూర్చడం లేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్ లోకో షశ్రీడ్డులో క్రేనస్లు మొరాయిస్తున్నాయని, డీజిల్ షెడ్ నుంచి విద్యుత్ లోకో షెడ్డుకు వెళ్లే మార్గంలో రోడ్లు, సరిగ్గా లేవని, వీధిలైట్లు కూడా లేకపోవడం రాత్రి వేళల్లో విధులు నిర్వర్తించాలంటే భయం భయంతోనే పని చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో పిట్ లైన్‌లలో వర్షపు నీరు, డ్రైనేజీతో నిండిపోతున్నాయని వాటిలో ఎలా పని చేయాలని, తాగునీరు, వాష్ రూములు, హ్యాండ్ వాష్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. మధ్యాహ్నా భోజన సమయాన్ని గంట సమయం మాత్రమే ఇస్తున్నారని మరో అరగంట పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. తాము తమ న్యాయమైన డిమాండ్ల గురించి అడుగుతుంటే యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. స్థానిక డీజిల్ షెడ్‌లో నెలకొన్న సున్నితమైన సమస్యలను పరిష్కరించే విషయంలో యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరితో సమస్యలు మరింత జఠిలంగా చేస్తున్నదని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా డీజిల్ షెడ్ కార్మిక సంఘాల ప్రతినిధులతో సంప్రదింపులు, చర్చలు జరిపి కార్మికుల అభిప్రాయాలను తెలుసుకుని సున్నితమైన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు డీజిల్ షెడ్ యాజమాన్యం దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనాఉంది.



నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన డీజిల్ షెడ్ కార్మికులు

# 'స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల' పునఃప్రారంభానికి చర్యలు, ప్రత్యేక కమిటి నియామకం




**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా 1999లో దేవాదాయశాఖ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పదేళ్ళ పాటు సమర్ధవంతంగా ఉమ్మడి రాష్ట్రంలో అత్యుత్తమ కళాశాలల జాబితాలో ఉండగా 2009 నుంచి వివిధ కారణాలతో మూతదిశగా అడుగులేసి 2019 నాటికి పూర్తిగా మూత పడింది. తరువాత ఐదేళ్ళు పరిపాలించిన ప్రభుత్వం పాలకులు పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఉమ్మడి ప్రభుత్వం కళాశాలను పునఃప్రారంభానికి చర్యలు తీసుకుంది. 2017లో అప్పటి మంత్రి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జెఎన్‌టియుకుఅప్పగించుటకు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ప్రస్తుత ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. బుధవారం విజయవాడలో ప్రత్యేక సమావేశం జరిగింది.

**ప్రత్యేక కమిటి ఏర్పాటు:** శ్రీకాళహస్తిలో మూత పడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల మనుగడకు అ న ం త పు ర ం లో ని జె య ` న్ టి య ు క ` ు అప్పగించేందుకు నివేదికలను తయారు చేయుటకు ప్రత్యేక కమిటిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. నలుగురు సభ్యులతో కూడిన కమిటిని నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబర్ 140 తేది 14.09.2024లో ఉత్తర్వులు జారి చేసారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి చొరవను పలువురు అభినందిస్తున్నారు. ఈ నెల 20 లోపల నివేదికలను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు బుధవారం విజయవాడలో ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ ప్రభుత్వం నియమించిన కమిటి కన్వీనర్ రామ్‌మనోహార్, కార్యదర్శి నజీర్ అహమ్మద్, శ్రీకాళహస్తి స్కిట్ కళాశాల ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డిలను పిలించి కళాశాలకు సంబంధించిన 'డాక్యుమెంటేషన్' ఎలా చేయాలి? ఏ ఏ అంశాలను పొందుపరచాలి? కళాశాల స్థలం ఎంత? భవనాలు ఎప్పుడు నిర్మించారు? ఇక్కడ ఆస్తుల వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డికి దిశ దెశ నిర్దేశం చేసారు.

**కళాశాల పూర్వవైభవానికి ఎంఎల్‌ఏ చొరవ:** స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వవైభవం తీసుకురావటానికి శాసనసభ్యుడుబొజ్జల సుధీర్‌రెడ్డి చొరవ చూపారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా 1999లో ప్రారంభించిన స్కిట్‌ఇంజనీరింగ్ కళాశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. గత వైకాపా పాలనలో ప్రైవేటు నిర్వాహాకులకు, జెయన్‌టియుకు అప్పగించాలనే పరిశీలనలే తప్ప ప్రభుత్వం నుంచి స్పందన లేదు. అయితే గతంలో శాసనససభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఈ కళాశాలను అనంతపురంలోని జెయన్‌టియుకు అప్పగించుటకు ప్రభుత్వం ద్వారా ప్రయత్నించారు. కానీ జెయన్‌టియు వారు ఆస్తులను 99 సంవత్సరాల లీజుకు ఇవ్వాలని, అలాగే ప్రస్తుతం ఉన్న సిబ్బంది అవసరం లేదంటూ నిబంధనలు పెట్టడంతో ఈ ప్రతిపాదన మరుగున పడింది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానంకు సంబంధించిన ఆస్తులను గత పాలకులు ప్రైవేటు వ్యక్తులకు 99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టారు. కానీ ఎందుకో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్కిట్ కళాశాలకు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో ఫైళ్ళను కదలించలేక పోయారు. ప్రస్తుత శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తన తండ్రి ఆశయ సాధనకు స్కిట్ కళాశాల మనుగడ కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ కళాశాల ఫైళ్ళను పరిశీలించిన ప్రభుత్వం నలుగురు సభ్యులతో కూడిన కమిటిని నియమించారు. ఈ కమిటి చైర్మెన్‌గా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామ్‌మనోహార్‌ను నియమించారు. కార్యదర్శి నజీర్ అహమ్మద్ కన్వీనర్‌గా దేవాదాయశాఖ కమిషనర్, అనంత జెయన్‌టియు రిజిస్ట్రార్ సభ్యులుగా నియమించారు. సమగ్ర నివేదికలను ఈ నెల 20లోపల ప్రభుత్వానికి సమర్పించాలని సత్వర చర్యలు తీసుకొనుటకు సహాకరించాలని ప్రభుత్వం ఆదేశించారు. దాంతో కమిటి వచ్చే లోపల సమగ్ర నివేదికను తయారు చేయుటకు అవసరమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని బుధవారం విజయవాడలో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు కళాశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.



ప్రత్యేక రథంపై నుండి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

# దసరా ఉత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట: కలెక్టర్ జి. సృజన


**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 18, ప్రభాత'వార్త' :** దసరా ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. అక్టోబర్ 3నుండి 12 వరకు దుర్గమ్మ వారు పలు అవతారాలతో భక్తులను అనుగ్రహించే శుభఘడియలకోసం అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు సమన్వయంతో చేస్తున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ డా. జి. సృజన నేతృత్వంలో బుధవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో పింగళి వెంకయ్య సమావేశమందిరంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, నగర సిపి ఎస్‌వి రాజశేఖర్‌బాబు, పలు శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్న తీరును సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు శరన్నవరాత్రి ఉత్సవాల విజయవంతం కోసం సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలిచ్చారు. శ్రీ దుర్గామల్లేశ్వర సామివార్ల దేవస్థానం లో జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను త్వరితంగా చేయాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతానుభవాలను దృష్టిలో వుంచుకుని పటిష్టబందోబస్తు చర్యలు, మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు లక్షమంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని ఆమేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారి జన్మదినం సందర్భంగా 3 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశముందని, ఈ మేరకు క్యూలైన్లలో భక్తులకు సౌకర్యాలందించాలన్నారు. మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ అమ్మవారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్ర సమర్పణ చేస్తారని తగిన భద్రతా ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి శ్రీ అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది భక్తులకు సులభంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అవసరమైనంత మేర నియంత్రణా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు చెందిన పోలీస్ యంత్రాంగంతో పాటు ఇతరజిల్లాలకు చెంది 3,500 మంది పోలీసులను దసరా ఉత్సవాల్లో సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. దుర్గాఘాట్ సమీపంలో వున్న కమాండ్‌కంట్రోల్ రూం ద్వారా ఉత్సవాలనిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలుతీసుకోవాలన్నారు. భక్తులనుండి సలహాలు సూచనలు పొందేందుకు వీలుగా ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించాలని ఆదేశించారు. వృద్దులు, విభిన్న ప్రతిభావంతులు, విఐపిలు, వివిఐపిలకు ప్రత్యేక టైంస్లాట్‌లను కేటాయించి వారికి ముందుగా తెలిపి ఆయా సమయాల్లోనే దర్శనం కలిగించే చర్యలు తీసుకుంటే సామాన్యభక్తులకు శ్రీ అమ్మవారి దర్శనంలో ఎటువంటి ఇబ్బందులుండవని సూచించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో శ్రీ అమ్మవారు అక్టోబర్ 3వ తేదీన శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి, 4న శ్రీ గాయత్రి మాత, 5న అన్నపూర్ణాదేవి, 6న శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, 7న శ్రీ మహాచండీదేవి, 8న శ్రీ మహాలక్ష్మి దేవి, 9న శ్రీసరస్వతి దేవి(మూలా నక్షత్రం), 10 శ్రీ దుర్గాదేవి, 11న శ్రీ మహిషాసుర మర్ధిని దేవి, 12న శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారాలతో దర్శనమిస్తారన్నారు. 9వ తేదీ మూలా నక్షత్రం రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ అమ్మవారి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్ర సమర్పణ చేస్తారని తెలిపారు.



గిరి ప్రదక్షణంలో శ్రీ స్వామి అమ్మవార్ల కు ముందుగా కోలాటాలు, చెక్కభజనలు చేస్తున్న భక్తబృందాలు

# సియం సహాయనిధికి విరాళాల వెల్లువ

**విజయవాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** వరదలతో అతలాకుతలం అయిన కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని వరద బాధితులకు సాయం అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఈమేరకు ప్రతిరోజూ సియం సహాయనిధికి పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు, ఇతరదాతలు చెక్కుల రూపంలో విరాళాలు ఇస్తూనే ఉన్నారు. బుధవారం రాష్ట్రముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి పలువురు సియంసహాయనిధికి చెక్కుల రూపంలో విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్ డాక్టర్ వసంతరావు పాలపల్లి రూ.2కోట్లు, విశాఖపట్నం యంపి శ్రీభరత్(గీతం యూనివర్శిటి) కోటిరూపాయలు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి రూ.5లక్షలు, నియోజకవర్గ ప్రజల తరుపున రూ.83.44లక్షలు, భాగ్యనగర్ గ్యాస్ యండి రామ్మోహనరావు రూ.50లక్షలు, స్టీల్ ఎక్స్‌చేంజ్ ఇండియా లిమిటెడ్ మోహిత్ బన్సల్ రూ.50లక్షలు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, డాక్టర్ యం.పెద్దరత్తయ్య, నియోజకవర్గప్రజలు కలిపి రూ.35లక్షలు, ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ డాక్టర్ విజయకుమార్ రూ.20లక్షలు, ఏపిఎస్‌ఆర్టీసి అద్దెబస్సుల యజమానుల అసోసియేషన్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి రూ.24లక్షలు, చార్టెర్డ అకౌంటెంట్ గడ్డిపాటి సుధాకర్(గుంటూరు) రూ.20లక్షలు, మల్లవల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ.14.50లక్షలు, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ రాజమండ్రి వై.రఘుబాబు రూ.10లక్షలు, 108 ఉద్యోగుల సంఘం రూ.10లక్షలు, ఈస్ట్‌పాయింట్ గోల్ఫ్‌క్లబ్ రూ.10లక్షలు, రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ అండ్ స్పాంజ్ ఐరన్‌ప్లాంట్స్ రూ.8.20లక్షలు, నెయ్యలకుల మత్యకారుల సంక్షేమసంఘం రూ.6.50లక్షలు, కిన్నెర మాల్యాద్రి కిన్నెరఫౌండేషన్ రూ.5లక్షలు, కె.వెంకటరెడ్డి ఎస్‌ఏఎస్‌ఆర్ ఇన్‌ఫ్రాలిమిటెడ్ రూ.5లక్షలు, ఓంశ్రీషిర్డీసాయిబాబా సేవాసమితి రూ.3లక్షలు, శ్రీనివాసాగార్మెంట్స్ రూ.3లక్షలు, వక్కా వరప్రసాద్ రూ.1.50లక్షలు, సాయిబాలాజీ స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ రూ.1.11లక్షలు, ఆచార్య ఎన్‌జి.రంగా విశ్వవిద్యాలయం మాజీ వైస్‌చాన్సలర్ వి.దామోదర్‌నాయుడు, మైథిలి ఫౌండేషన్, వి.శకుంతలమ్మ, గుడ్లూరు శ్రీధర్, జెఆర్.మెటల్ చెన్నై, ఎస్‌ఎల్వీ స్టీల్స్ అండ్ అల్లాయిస్, రావూస్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కొండారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీలు లక్షరూపాయల చొప్పున విరాళలు అందించారు.



సియం సహాయనిధికి విరాళాలను చంద్రబాబుకు అందిస్తున్న దాతలు

# వరద బాధితులకు రాయదుర్గం గార్మెంట్ అసోసియేషన్ మూడు లక్షల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్‌కు బహూకరణ

## - చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా గార్మెంట్స్ అసోషియేషన్ రూ.3 లక్షలను డిడి రూపంలో సిఎం సహాయ నిధికి అందించినందన్నారు. అలాగే వారితోపాటు పలువురు పరిశ్రమ యాజ మానులు కూడా సహాయం అందించారన్నారు. రాయదుర్గం నియోజకవర్గం తరపున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బుధవారం మధ్యాహ్నం రూ.8.20 లక్షలను డిడిల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం గార్మెంట్స్ అసోషియేషన్ అధ్యక్షులు టంకశాల హనుమంతు, కెబి మురళీకృష్ణ, బిసా శ్రీని వాసులు, జి.నాగేంద్ర ప్రసాద్, మంత శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ సింగ్ నగర్‌లో ఉదయం 5వేల జీన్స్ ప్యాంట్లను స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమ మహేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి వరద బాధితులకు అందజేశారు.

# వాస్తవాలు మాట్లాడితే ఉగ్రవాది అంటారా? :ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## - రాహుల్ గాంధీని టెర్రరిస్టు అన్న బిజెపి నేతలు - విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ధర్నా - బిజెపి మతతత్వ పార్టీ అంటూ షర్మిల విమర్శలు

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద టెర్రరిస్టు అంటూ బిజెపి,శివసేన(షిండే) పార్టీలకు చెందిన నేతలు చేసిన వ్యాఖ్యలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. వీరి వ్యాఖ్యలకు నిరసనగా విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో షర్మిల,మస్తాన్ వలి,జెడీ శీలం,కొలనుకొండ శివాజీ తదితరులు పాల్గొన్నారు. 'మోడీ కేడీ,మోడీ కిలాడి' అంటూ ఈ సందర్భంగా వీరు నినాదాలు చేశారు. షర్మిళ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బిజెపీ,శివసేన నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. రాహుల్ గాంధీ వాస్తవాలు మాట్లాడితే టెర్రరిస్ట్ అంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని ఉగ్రవాదులకు ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ బలయ్యారన్నారు. బిజెపి,శివసేన మతతత్వ పార్టీలని ఆ పార్టీల నేతలు మతం మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని విమర్శించారు. రాహుల్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ధైర్యం బిజెపీకి ఉందా అని ప్రశ్నించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పేరు మార్పు

## ఎపి రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో కార్యకలాపాలు

**విజయవాడ,సెప్టెంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:**భూముల రీ-సర్వేకు జగనన్న పేరును తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో కార్యకలాపాలు కొనసాగించేలా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జగనన్న పేరు తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భూముల రీ-సర్వేకు జగనన్న పేరు తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో కార్యకలాపాలు కొనసాగించేలా భూ పరిపాలన ప్రధాన కమీషనర్ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెవిన్యూ శ్శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పేరుతో జరిగే కార్యకలాపాలను ఇకపై ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ పేరుతో నిర్వహించను న్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం భూముల రీ-సర్వే కొనసాగింపునకు సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది. జగనన్న పేరుతో పంపిణీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో పూర్వంలో మాదిరిగానే ఎవరి పేరు లేకుండా రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రించే పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రెవిన్యూ సర్వే శాఖలో సాధారణ బదిలీలను త్వరలో ముగించి రీ-సర్వే కొనసాగించే అవకాశాలున్నాయి. ఇందుకు మరో 2 వారాల వరకు సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.

# రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక 13,87,504 మెట్రిక్ టన్నులు

## రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ సెప్టెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బుధవారం నాటికి 24 ఇసుక నిల్వ కేంద్రాలలో 13,87,504 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్ గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్నటికి 6585 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 650 మంది దరఖాస్తు చేసుకోగా వీరందరితో పాటు పెండింగ్ లో ఉన్న 488 దరఖాస్తుదారులకు 6810 మెట్రిక్ టన్నుల ఇసుకను వెరసి మొత్తంగా 1138 దరఖాస్తుదారులకు 13395 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు వరవ ప్రభావిత ప్రాంతాల వల్ల ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదని మీనా తెలిపారు.


# రాష్ట్రంలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి, ప్రత్యేక నిధిగా రూ.10వేల కోట్లు కేటాయించాలి - సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించేందుకు కేంద్రప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబుడు వత్తిడి తీసుకుని రావాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ డిమాండ్ చేసారు. బుధవారం రాష్ట్రానికి జాతీయ విపత్తు ప్రత్యేక నిధిగా ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లను కేటాయించాలన్నారు. విపత్తులప్పుడు ఈ నిధులు వాడుకోవచ్చును అన్నానరు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు.. పాత రాజేశ్వరిపేటలో వరద బాధితులకు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతే ప్రభుత్వం బుడమేరను యుద్ధ ప్రాతిపదికన ఆధునీకరించాలన్నారు. వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాల్లో ప్రజలు సర్వం కొల్పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో రాత్రింబవళ్ళు తిరిగి బాధితులకు సహాయక చర్యలు చేపట్టడం సంతోషకరమన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం అందించాలి.

19-9Pg5.qxd:19-9Pg5.qxd 1/1/02 6:20 AM Page 1



# మళ్లీ చంద్రుని పైకి వెళుతున్నాం



## ఈ సారి తిరిగి భూమికి వస్తాం

### చంద్రయాన్-4 ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

### మొత్తం నాలుగు ఇస్రో ప్రాజెక్టులు సిద్ధం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 18 ప్రభాతవార్తం:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనుంది. బుధవారం కేంద్ర కేబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. ఇప్పటి దాకా శ్రీహరికోటనుంచి మూడుసార్లు చంద్రయాన్‌లను ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు నాలుగవ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించింది. శాస్త్రవేత్తలు సైతం ఇప్పటికే ఈ దిశలో అడుగులు వేస్తున్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు చంద్రయాన్-4 చంద్రునిపై వెళ్లడమే కాకుండా భూమికి తిరిగి రావడానికి, అక్కడి నమూనాలను తీసుకురావడానికి తద్వారా తన సాంకేతికతను ప్రపంచానికి ప్రదర్శించడానికి ఈ ప్రయోగం విజయవంతం కావాల్సి ఉంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 2040 నాటికి చంద్రునిపై చంద్రయాన్-4 దిగనుంది. అక్కడ నుంచి సాంకేతిక సామర్థ్యాలను సాధించి సురక్షితంగా తిరిగి భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. డాకింగ్/అన్‌డాకింగ్, ల్యాండింగ్, భూమికి సురక్షితంగా తిరిగి రావడానికి చంద్ర నమూనా సేకరణ కోసం శాస్త్రవేత్తలు విశ్లేషించేందుకు కూడా ఈ సాంకేతిక వ్యవస్థ ఉపయోగపడుతుంది. 2035 నాటికి అంతరిక్షంలో భారతీయ అంతరిక్ష్ స్టేషన్, చంద్రునిపై 2040 నాటికి భారత ల్యాండింగ్‌ను ఊహించి అమృత్‌కాల్ సమయంలో భారత అంతరిక్ష కార్యక్రమం కోసం ప్రభుత్వం విస్తృత దృష్టిని ఈ సమావేశంలో వివరించింది. సంబంధిత అంతరిక్ష రవాణా మరియు మౌలిక సదుపాయాల సామర్థ్యాల అభివృద్ధితో సహా చంద్రయాన్ ఫాలో ఆన్ మిషన్లు ఊహించబడ్డాయి. చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్-3లోని ల్యాండర్ సురక్షితమైన మరియు మృదువైన ల్యాండింగ్ విజయవంతంగా ప్రదర్శన వల్ల ఇప్పటికే కీలకమైన సాంకేతికతలను నిరూపించుకోగలిగిన మన దేశం కొన్ని ఇతర దేశాలు మాత్రమే కలిగి ఉన్న సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఈ చంద్రయాన్-4ను ఉపయోగించుకోనుంది. సాంకేతిక ప్రదర్శన కోసం చేపడుతున్న చంద్రయాన్-4 ప్రాజెక్టుకు 2104.06 కోట్లు అవసరమవుతాయని కేబినెట్ పేర్కొంది. వ్యోమనౌక అభివృద్ధి, ఎల్‌విఎం-3 లోని రెండు ప్రయోగ వాహనాల మిషన్లు, బాహ్య డీప్ స్పేస్ నెట్‌వర్క్ మద్దతు మరియు డిజైన్ ధ్రువీకరణకోసం ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంకూడా ఈ ప్రయోగ ఏర్పాట్లలో ముఖ్యమైనవి. ఇందుకోసం భారతీయపరిశ్రమల యొక్క గణనీయమైన సేవలు అందుకునే అవకాశాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రధాన ప్రాజెక్టులు నిర్ధారణ కాగానే అటు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇటు షార్ శాస్త్రవేత్తలు, అధికారుల్లో కూడా మరోసారి తమ సత్తా చాటుకునే అవకాశం దొరికిందని పలువురు అంటున్నారు.



## ఇజ్రాయెల్, గాజా యుద్ధానికి ముగింపు పలకాలి
### -కమలా హారిస్

**వాషింగ్టన్, సెప్టెంబరు 18:** గతేడాది మొదలైన ఇజ్రాయెల్, గాజా యుద్ధంలో వేల మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా ఉపాధ్యక్షురాలు పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్, పాలస్తీనా ఎన్‌క్లేవ్‌ను తిరిగి ఆక్రమించవద్దని సూచించారు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 41,252 మందికిపైగా మృతి చెందగా 95,497 మందికిపైగా గాయపడినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఫిలడెల్ఫియాలో జరిగిన విలేకరుల సమావేశంలో హారిస్ మాట్లాడారు. ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మిలిటెంట్ల మధ్య కాల్పుల విరమణ జరగాలి. ఇరాన్ శక్తిమంతం కాకుండా పశ్చిమాసియా స్థిరత్వాన్ని సాధించాలి. ఇది ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేస్తుంది అని కమల అన్నారు. వలసదారులపై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఇది ద్వేషపూరితమైనదిగా అభివర్ణించారు. అమెరికాలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక శ్రేయస్సు వంటివి ప్రస్తుతం ప్రజలను ప్రభావితం చేసే పెద్ద సమస్యలలో ఒకటిగా హారిస్ వ్యాఖ్యానించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు కమలాహారిస్ ఫోన్‌చేసి పరామర్శించినట్లు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రమాదం నుంచి ట్రంప్ క్షేమంగా బయటపడినట్లు తెలుసుకుని హారిస్ సంతోషం వ్యక్తం చేశారని వెల్లడించింది.

## రాహుల్ గాంధీ హత్యకు కుట్ర
### - అజయ్ మాకెన్ ఆరోపణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు పలువురు బిజెపి నేతలపై బుధవారం ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ ఫిర్యాదు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. రాహుల్‌గాంధీని ఉగ్రవాదిఅని సంభోధిస్తూ పలువురు ఎన్డీఏ నేతలు వారి మిత్ర పక్షాలు ఆయనపై దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. రాహుల్ పేదలు, దళితులు, మహిళలు, విద్యార్థుల సమస్యలపై కేంద్రాన్ని నిరంతరం ప్రశ్నిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో అశాంతి నెలకొనేలా చేయడానికి కుట్రలు పన్నుతున్నారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెప్టెంబరు 11న రాహుల్‌పై బహిరంగ బెదిరింపులకు పాల్పడిన బిజెపినేత తర్విందర్ సింగ్ మార్వా, రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ బిట్టు, శివసేనఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాలుకను ఎవరైనా కోసేస్తే వారికి రూ.11 లక్షల రివార్డు అందిస్తానంటూ ఇటీవల మహారాష్ట్రలోని బుల్దానా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

## హత్యాచారం కేసులో కీలక ఆధారాలు నాశనం

### బెంగాల్ పోలీసులపై సిబిఐ ఆరోపణలు



**కోల్‌కతా, సెప్టెంబరు18:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిబిఐ చేపట్టిన ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. హత్యాచార ఘటనలో పోలీసుల తీరుపై దర్యాప్తు సంస్థ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ ఘటన తర్వాత నిందితుడికి సంబంధించిన వస్తువులను ఆలస్యంగా స్వాధీనం చేసుకోవడమే అందుకు కారణం. తొలుత ఈ కేసును బెంగాల్ పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే ఆ విచారణపై అనుమానాలు వ్యక్తమవడంతో కోల్‌కతా హైకోర్టు ఆ కేసును సిబిఐకి బదిలీ చేసిన సంగతి తెలిసిందే. వైద్యురాలిపై అఘాయిత్యం జరిగిన రెండు రోజుల తర్వాత నిందితుడు సంజయ్‌రాయ్ దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని సిబిఐ ఆరోపించింది.
ఒకవేళ వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని ఉంటే సాక్ష్యాధారాలు దొరికే అవకాశం ఉండేదని తెలిపింది. అప్పుడు కేసులో కొంతవరకు పురోగతి కనిపించేదని పేర్కొంది. తొలుత బెంగాల్ పోలీసులు కీలక ఆధారాలను నాశనం చేసే ఉద్దేశంతోనే విచారణ చేపట్టారని సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొంది. కాగా కోల్‌కతా ఆర్‌జి కర్ వైద్యకళాశాలలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ వైద్యులు నిరసనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ కేసు విచారణలో భాగంగా వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ మోసపూరిత సమాధానాలు ఇస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఆయనకు పాలీగ్రాఫ్ టెస్టు, వాయిస్ అనాలిసిస్ నిర్వహించగా కీలకమైన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదని సిబిఐ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే నిరసనలు తెలుపుతున్న వైద్యులు వినిపించిన అయిదు డిమాండ్లను సిఎం మమతా బెనర్జీ మూడింటిని అంగీకరించారు. పలు డిమాండ్లను వినిపించేందుకు మరోసారి సిఎంతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతు చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్‌కు వైద్యులు మెయిల్ పంపించారు. అప్పటివరకు తమ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు.

## సిఎం మమతతో మళ్లీ సమావేశానికి వైద్యుల డిమాండ్

**కోల్‌కత్తా, సెప్టెంబరు 18:** కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన ఇప్పటికీ ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలుజరిపిన వైద్యులు తమ నిరసనలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సిఎంతో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలనికోరారు. బాధితురాలికి పూర్తిగా న్యాయం జరిగేంతవరకూ తమ నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఆరోగ్యకార్యదర్శిని తొలగించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం ఉదయంనుంచి రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసనలు కొనసాగిస్తున్నారు. మా డిమాండ్లు పూర్తిగా నెరవేవరేంతవరకూ ఈనిరసనలు కొనసాగుతూనే ఉంటాయి. కోల్‌కత్తా ఆరోగ్యశాఖకార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధులనుంచి తొలగించాలి. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత వాతావరణం కల్పించాలి. ఆరోగ్యవ్యవస్థను పునర్నిర్మించడం అత్యవసరం మరికొన్ని డిమాండ్లను వినిపించేందుకు సిఎంతో మరోసారి చర్చలుజరపాల్సిన అవసరం ఉందని వైద్యులు చెపుతున్నారు.
సిఎం మమతతో మరోసమావేశాన్ని ఏర్పాటు చేయాలనికోరుతూ ప్రధాన కార్యదర్శిమనోజ్ పంత్‌కు మెయిల్‌పంపించినట్లు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులకు కల్పించే భద్రతతోపాటు ప్రభుత్వం కేటాయించిన రూ.100 కోట్లను ఎలా ఖర్చుచేయాలనుకుంటున్నారనే అంశాలపై సమగ్రంగా చర్చించాలని పేర్కొన్నారు. కాగా జూనియర్ వైద్యురాలి హత్యాచారఘటన రాజకీయాలనుకుదిపేస్తోంది. ఈ ఘటనను నిరసిస్తూ ఆందోలన చేస్తున్న వైద్యులతో మమతాబెనర్జీ చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. వైద్య విద్యార్థులు ఐదు డిమాండ్లలో మూడింటిని దీదీ అంగీకరించారు. ఆందోళనకారులు డిమాండ్ మేరకు కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌పై వేటుపడింది. ఈ క్రమంలోనే నూతనకమిషనర్‌గా మనోజ్‌ఖుమార్ వర్మను నియమిస్తూ దీదీప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే మరికొన్ని డిమాండ్లు వినిపించేందుకు మరోసారి సిఎంతో సమావేశం నిర్వహించాలని వైద్యులు కోరుతున్నారు.

## ఏకకాలంలో ఎన్నికలు ఆచరణకు అసాధ్యం



### ఇండియా కూటమిలోని 15 పార్టీల వ్యతిరేకత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఏకకాలంలో ఎన్నికల నిర్వహణను దేశంలోని 15 రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి. కాంగ్రెస్‌తోపాటు కూటమిలోని ఇతర పార్టీలు కూడా కొన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. కాంగ్రెస్ తన వైఖరినిచెపుతూ ఇది ఎంతమాత్రం ఆచరణసాధ్యం కాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. వచ్చేనెలలో జరిగే హార్యానా ఎన్నికలకోసం పార్టీమేనిఫెస్టోను విడుదలచేస్తూ ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారుచేస్తున్న కొత్తకుట్ర అని వ్యాఖ్యానించారు. దేశప్రజలు ఈ పద్ధతిని ఎంతమాత్రం ఆమోదించరని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినపుడల్లా వారికి సమస్యలు కనిపించవని అందువల్లప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటివి తెరపైకి తెస్తుంటారని ఖర్గే ఎద్దేవాచేసారు. గతవారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిచిదంబరం కూడా ఏకకాలం ఎన్నికలు ఆచరణ సాధ్యం కాదని వాదించారు. ప్రస్తుత రాజ్యాంగ వ్యవస్థలో ఒకే ఎన్నిక ఒకేదేశం ఎట్టిపరిస్థితుల్లోను అమలుచేయలేరని ఇందుకు సంబంధించి కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం అవుతాయన్నారు. ఇతర పార్టీలపరంగా సమాజ్‌వాదిపార్టీ, తృణమూల్‌కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలుకూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడులోని డిఎంకె అయితే గత లోక్‌సభ ఎన్నికల్లోనే అధినేత స్టాలిన్‌మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒకదేశం ఒకే ఎన్నిక విధానాన్ని రద్దుచేస్తుందని అన్నారు. రెండునెలల తర్వాత టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ కూడా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చివేసేందుకు ఎన్డీయే కుట్రచేస్తోందని ఆరోపించారు.
అలాగే కొన్నిప్రాంతీయ పార్టీలు కూడా కొంత ఆందోళన వ్యక్తంచేసాయి. పరిమిత వనరులున్న తమ పార్టీలకు ఎన్నికల వ్యయం అధికం అవుతుందని, ఓటర్లకు ప్రధాన సమస్యలను ప్రస్తావించలేనిపరిస్థితి వస్తుందని, కేవలం జాతీయ స్థాయి సమస్యలు లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అవుతాయని వాదిస్తున్నాయి. అలాగే మరింత సంఖ్యలో ఇవిఎంలను కొనుగోలుచేయాలని, ఇందుకు సంబంధించి ప్రతి 15 ఏళ్లకోసారి పదివేలకోట్లు వ్యయం అవుతుందని చెపుతోంది. ఒకేదేశం ఒకే ఎన్నిక అంటే దేశంలోని ఓటర్లు అందరూకూడా లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఓటుహక్కు వినియోగించుకుంటారు. ఏకకాలంలో అంటే ఒకే సంవత్సరంలో మాత్రమే ఎన్నికలప్రక్రియముగుస్తుంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో కొత్తప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాలు కొత్తప్రభుత్వాలతో ఉన్నాయి. అలాగే ఇప్పటికే దేశం మొత్తం ఏప్రిల్,జూన్‌నెలల్లో లోక్‌సభ ఎన్నికలు పూర్తిచేసింది. ఇక వచ్చేనెలలో హార్యానా ఎన్నికలు జరుగుతాయి. జార్ఖండ్, మహారాష్ట్రలు కూడా ఈ ఏడాదిలోనే ఎన్నికలుజరగాలి. జమ్ము కాశ్మీర్‌లో ఇప్పటికే ఎన్నికలప్రక్రియ ప్రారంభం అయింది. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్లకాలం సైకిల్‌ను అనుసరించాలి. కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే ఓటింగ్ పూర్తిచేసుకున్నాయి. ఇపుడు విపక్షాలకు ఈ అంశాలే ప్రధాన అస్త్రాలుగా మారాయి. ఎన్నికైన ప్రభుత్వాల కాల వ్యవధిని కూడా కటిచేయడం వల్ల ఆరాష్ట్రాలకు అదనపు భారం పెరుగుతుందని వాదిస్తున్నాయి. నాలుగింటిలో బిజెపి మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తెలంగాణల్లో అధికారంలోకి వచ్చింది. ఈ రాష్ట్రాలు వచ్చే 2028లో మాత్రమే మళ్లీఎన్నికలకు వస్తాయి.

## కేరళలోమరో ఎంపాక్స్‌కేసు నమోదు

**మలప్పురం(కేరళ), సెప్టెంబరు 18:** ప్రాణాంతకంగా మారుతున్న మంకీపాక్స్ వ్యాప్తి ఇప్పటికే పలు దేశాలను కలవరపెడుతోంది. ఇప్పటికే ఒక కేసు వెలుగులోకి రావడం వాటిపై కట్టడిచర్యలు చేపట్టిన ఆరోగ్యశాఖకు ఇపుడుమరోకేసు కూడా నమోదుకావడంతో ఆందోళన పెరిగింది. యుఎఇ నుంచి వచ్చిన 38ఏళ్ల వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తి మంకీపాక్స్ లక్షణాలతో ఆసుపత్రిలోచేరి చికిత్స పొందుతున్నాడని ఆరోగ్యశాఖమంత్రి వీణాజార్జ్ ఫేస్‌బుక్ వేదికగా వెల్లడించారు.
విదేశాలనుంచి వచ్చే ఎవ రైనా మంకీపాక్స్ లక్షణాలు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, త్వరగా చికిత్స పొందాలని ఆమె విజ్ఞప్తిచేసారు. బాధితుడు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి తన కుటుంబం నుంచి ఐసొలేట్ అయ్యాడని తెలిపారు. ప్రస్తుతం మంజేరి వైద్యకళాశాలలో చికిత్స పొందుతున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.
ఆతడి నమూనాలను పరీక్షలకు పంపించగా మంకీపాక్స్ పాజిటివ్ లక్షణాలు నిర్ధారణ అయ్యాయని ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ వెల్లడించారు.



హార్యానా ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు

## కరోనాలో కొత్త 'ఎక్స్ఇసి' వేరియంట్

### 27 దేశాల్లో వేగంగా వ్యాప్తిచెందుతున్న వైరస్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** కరోనాలో కొత్త వేరియంట్ ఇపుడు సతమతం చేస్తోంది. మొత్తం 27 దేశాల్లో శరవేగంగా వ్యాప్తిచెందుతున్నట్లు వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. మహమ్మారి కట్టడికి రెండేళ్లపాటుప్రపంచం మొత్తం అవిరళ కృషిచేసింది. ఇపుడు ఈ కొత్తవేరియంట్ పెరుగుతుండటంతో శాస్త్రవేత్తలు కూడా కలవరం వ్యక్తంచేస్తున్నారు. ఎక్స్ఇసి వేరియంట్ అని పేరున్న ఈ కొత్తప్రమాదకర వేరియంట్ గత వేరియంట్లకంటే ప్రమాదకరమైనదని తీవ్రత కూడా ఎక్కువేనని చెపుతున్నారు. యూరోప్ దేశాల్లో ఈ వేరియంట్ విపరీతంగా విస్తరిస్తున్నట్లు తేలింది. యూరోప్ ఇతర ప్రాంతాలకు కూడా అక్కడినుంచి వ్యాపిస్తోంది. ఆగస్టులోనే పరిశోధకులు ఈ వేరియంట్‌పై హెచ్చరికలుచేసారు. బ్రిటన్, అమెరికా, డెన్మార్క్, పోలండ్, పార్వే, లగ్జెంబర్గ్, ఉక్రెయిన్, పోర్చుగల్, చైనా వంటి దేశాల్లో శరవేగంగా వ్యాపిస్తున్నట్లు గుర్తించారు. ఎక్స్ఇసి వేరియంట్ గత జూన్‌లో జర్మనీలో కూడా వెలుగులోకి వచ్చింది. ఈ మొత్తం 27 దేశాలనుంచి 500 నమూనాలను సేకరించి పరీక్షలకు పంపిస్తే పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇపుడున్న అన్ని వేరియంట్లకంటే ఈ కొత్తఎక్స్ఇసి వేరియంట్ మరింతగా ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఉప వేరియంట్‌గా ఎక్స్ఇసిని గుర్తించారు. ముందు జర్మనీలోని బెర్లిన్‌లో గుర్తించారు. కొవిడ్ డేటా అనలిస్టు మైక్ హనీ ఈ కొత్తవేరియంట్‌ను ధృవీకరించారు. యూరోప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాల్లో ఈ వేరియంట్ వేగంగా విస్తరిస్తున్నట్లు కూడా హెచ్చరించారు. ఆగస్టు నెలలో స్లోవేనియాలో కూడా ఇదేవిధమైన కొవిడ్ వేరియంట్‌ను గుర్తించారు. సేకరించిన నమూనాల్లో పదిశాతం శాంపిల్స్ పరీక్షచేస్తే పాజిటివ్ నిర్ధారణ అయింది. జర్మనీ, డెన్మార్క్ వంటి దేశాల్లో మరింత శక్తివంతంగా వృద్ధిలోకి వస్తున్నట్లు తేలింది. ఇతర కొవిడ్ వేరియంట్లకు ఉన్న లక్షణాలే ఈ ఎక్స్ఇసికి కూడా ఉన్నాయి. సాధారణంగా జలుబు, ఫ్లూవంటి జ్వరముందు కనిపిస్తుంది. ఎక్స్ఇసి సోకినవారికి ముందు అత్యధిక టెంపరేచర్ నమోదవుతుంది. వొళ్లునొప్పులు, అలసట, గొంతు బొంగురుపోవడం, దగ్గు వంటివి కనిపిస్తాయి. కొన్నివారాల్లోనే ఎక్కువ కేసులు రికవరీ అవుతున్నాయి. సుదీర్ఘ కాలంగా బాధపడుతున్నవారికి మాత్రం కొంత జాగ్రత్తలు తప్పనిసరి అని కొవిడ్ డేటా అనలిస్టు మైక్ హనీ చెప్పారు. ముందు ఈ వేరియంట్ సోకినవారిని ట్రాకింగ్‌చేయడం, రొటీన్ కొవిడ్ పరీక్షలు కూడాచేయాల్సి ఉంటుందని దీనివల్ల కొంతవరకూ కట్టడి చేయవచ్చని చెపుతున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఉపవేరియంట్ అని చెపుతున్నా శాస్త్రవేత్తలు మాత్రం ప్రస్తుత వ్యాక్సిన్లతోనే చేయవచ్చని, బూస్టర్ డోసులు ఇస్తే మరికొంత రక్షణ ఉంటుందని చెపుతున్నారు. తీవ్రస్థాయిలో ఉంటూ ఆసుపత్రుల పాలయిన వారిపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెపుతున్నారు.ఎక్స్ఇసి వ్యాప్తి వేగాన్ని కట్టడిచేసేందుకు కొవిడ్‌కు నిర్వహించే అన్ని పరీక్షలు నిర్వహించవచ్చని చెపుతున్నారు. ఎక్స్ఇసి వేరియంట్ సోకిన రోగులను నిశితంగా నిరంతరం పరీక్షిస్తుండాలని, నిరంతరాయంగా చికిత్సద్వారానే ఈ వేరియంట్‌ప్రభావం ఇతరులకు సోకకుండా చూడగలమని వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు.

## లాలూప్రసాద్, తేజస్వికి ఢిల్లీ కోర్టు సమన్లు



**పాట్నా, సెప్టెంబర్ 18:** మనీలాండరింగ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వినీ యాదవ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధమున్న మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లాలూకు సమన్లు జారీచేసింది. ఎకె ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కు డైరెక్టర్ ప్రతాప్ యాదవ్‌కు, మరికొందరికి న్యాయస్థానం సమన్లు పంపింది. అక్టోబరు 7 లోపు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. 2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వేలో గ్రూప్ డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చెలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఇడి గతేడాది మార్చిలో ఢిల్లీ, బీహార్, ముంబయిలలో మొత్తం 25 చోట్ల సోదాలు చేపట్టింది.
అనంతరం లాలూ కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లతో చార్జిషీట్‌ను దాఖలు చేసింది. లాలూ సతీమణి, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమార్తెలు ఎంపి మీసాభారతి, హేమాయాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్ధిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానంద్‌లతో పాటు ఎకె ఇన్ఫోసిస్టమ్స్, ఎబి ఎక్స్‌పోర్ట్స్‌లపై అభియోగాలు మోపింది.

## అధికార నివాసాన్ని వీడనున్న కేజ్రీవాల్

### ఆయన భద్రతపై ఆప్ ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:** ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. ఇంటితో పాటు అన్ని రకాల సౌకర్యాలను వదులుకునేందుకు సిద్ధమయ్యారని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ వెల్లడించారు. దీంతో ఆయన భద్రతపై పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లోగా కేజ్రీవాల్ అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల వసతులను వదులుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. కొత్త ఇంటి కోసం అన్వేషణ జరుగుతోంది. కేజ్రీవాల్ ప్రజల మనిషి, ఆయన ఢిల్లీవాసులతో కలిసి జీవించాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం ఉంటున్న నివాసం ఆయనకు సరైన భద్రత కల్పిస్తోంది. ఇప్పుడు ఆయన బయటకు రాబోతున్నారు. కేజ్రీవాల్ భద్రతపై మేమంతా ఆందోలన చెందుతున్నాం అని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్‌పై ఆప్ నేత విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. కేజ్రీవాల్ రాజీనామాపై ఢిల్లీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన రాజీనామా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. ఆయన అవినీతిపరుడంటూ పరువు తీసేందుకు బిజెపి రెండేళ్లుగా ప్రయత్నిస్తోంది. తప్పుడు ఆరోపణలతో కేజ్రీవాల్‌ను జైలుకు పంపింది అని ఆరోపించారు. కాగా ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సిఎం కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల తీహార్ జైలు నుంచి విడుదలైన ఆయన సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. దీంతో ఆప్‌నేతలంతా ఢిల్లీ మంత్రి అతిశిని సిఎంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు కేజ్రీవాల్ తన రాజీనామా లేఖను అందచేశారు. పదవి నుంచి వైదొలగడంతో అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. కొత్తనివాసంకోసం కుటుంబసభ్యులు వెతుకుతున్నట్లు తెలుస్తోంది. కేజ్రీవాల్ భద్రతపై ఆప్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# గంజాయి నిర్మూలనకు చేపట్టిన యాక్షన్ ప్లాన్ సక్సెస్

## 100రోజుల్లో రూ.1కోటి13లక్షల విలువైన 2275కేజీల గంజాయి సీజ్

## -24 గంజాయి కేసుల్లో 64 మంది అరెస్టు

చింతూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త





ఎపిలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి ప్రభుత్వం తీసుకున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ చింతూరు పోలీస్ సబ్‌డివిజన్‌లో సక్సెస్ అయ్యిందని చింతూరు ఎయస్‌పి పంకజ్ కుమార్ మీనా అన్నారు. బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ జూన్ నెలనుంచి ప్రారంభమైన ఈ యాక్షన్ ప్లాన్‌లో చింతూరు పోలీసు సబ్‌డివిజన్ పరిధిలోని దొంక రాయి, మోతుగూడెం, చింతూరు, ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం పోలీసు ఠాణాల పరిధిలో మొత్తం 24 కేసులు నమోదు అవ్వగా 64 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు.మొత్తం రూ.1,13,75000 విలువైన 2275 కేజీల గంజాయిని సీజ్‌చేశారు. తాజాగా మంగళవారం సాయంత్రం యంహెచ్ 12, జిజెడ్ 7367 నెంబరుగల షిఫ్ట్‌కారులో తరలిస్తున్న 100కేజీల గంజాయి చింతూరు పోలీసులకు పట్టుపడగా కారులో ఉన్న మహారాష్ట్రకు చెందిన స్వప్నిల్ రాతీలాల్‌కోలి, ఆకాష్ విలాస్ చవాన్‌లను అరెస్టు చేశారు. ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లాలో సాగవుతున్న గంజాయినీ ఎపి మీదుగా తెలంగాణా, మహారాష్ట్రకు తరలిస్తు న్నారని, నిత్యం పోలీసులు వాహనాల తనిఖీ, పక్కా సమాచారంతో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవ టానికి కృషిచేస్తున్నట్టు చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా తెలిపారు. పూర్తి స్థాయిలో గంజాయి రవా ణాను అడ్డుకోవటానికి అల్లూరి జిల్లా ఎస్‌పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మరిన్ని కఠిన చర్యలు తీసుకుంటు న్నామని, తనిఖీలను ముమ్మరం చేసి గంజాయి రవాణాను అడ్డుకుంటామని, సరిహద్దు రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకొని ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయటానికి చర్యలు తీసుకుంటు న్నామని, స్పెషల్ టీంను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో చింతూరు సిఐ దుర్గాప్రసాద్, ఎస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రేపటి నుంచి మూడు రోజుల పాటు ఫిజీషియన్ల వార్షిక సదస్సు

## సదస్సులో ప్రసంగించనున్న 60 మంది ప్రముఖ వైద్యులు -ఏడు రాష్ట్రాల నుంచి 1200 మందికి పైడా పాల్గొననున్న వైద్యులు -ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డా. కె.రాంబాబు

ఆరిలోవ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



సౌత్ జోనల్, సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇం డియా వార్షిక సదస్సు ఈ నెల 20న విశాఖపట్నంలో ప్రారంభం కానున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం విమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజులు పాటు నగరంలో వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరినాలో ఈ సదస్సు జరగ నుందన్నారు. సౌత్ జోన్ ఫిజీషియన్ సదస్సు విశాఖలో జరగడం ఇదే మొదటిసారని, ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న 60 మందికి పైగా ప్రముఖ వైద్యులు ఈ మూడు రోజులు సదస్సులో ప్రసం గించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలతో పాటు లక్షదీవులు, పాండిచ్చేరి నుంచి 1100 నుంచి 1200 మంది వైద్యులు పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే వైద్యులకు, వైద్య విద్యార్థులకు, వైద్య విధా నంలో వచ్చిన మార్పులు, నూతన పద్దతులు అంశాలు గురించి వివరిస్తారన్నారు. పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు గోల్డ్ మెడళ్లు, అవార్డులు అందజేయనున్నామన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్నట్టు తెలిపారు. సౌత్ జోన్ నుంచి ఏఐజి చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డా.సెంధిల్ రాజప్ప, బెంగుళూర్‌కి చెందిన ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డా.సతీష్‌చంద్రతో పాటు పలు వైద్య విభాగంలో నిపుణులైన వైద్యులు హాజరుకానున్నరన్నారు.

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచంద్రను కలిసిన

## డా.బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ సభ్యులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



విశాఖ వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ చంద్రను డా.బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ మిషన్ అధ్యక్షులు బయ్యా మల్ల య్య, కార్యదర్శి ఎస్.మోహన్‌బాబు, ఉపాధ్యక్షులు దాసరి పుల్లారావు మోరి గణేష్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేసారు. ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ విశాఖ వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రను కలిసి ఆగస్టు 1న సు ప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణపై క్రిమీలేయర్ పై ఇచ్చిన తీర్పులో అంశాలు పై న్యాయపరమైన కొన్ని అంశాలను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరామన్నారు. ఇటీవల 125మంది బీజేపీ ఎంపిలు, క్రిమీలేయర్ ఇతర అంశాలపై రివ్యూ చేయడానికి కేంద్రం రవివ్యూ పిటిషన్ వేయాలని కోరారన్నారు. అదే అంశాన్ని మరోసారి రామచంద్రదృష్టికి తీసుకొచ్చిమన్నారు. తీర్పులో కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలను తొలగించాలని కోరడమైందన్నారు. ప్రభుత్వ రంగ విభాగాల్లో ప్రమోషన్లు, బ్యాక్ లాగ్ పోస్టులు, ఎంత వరకు అమలు అవుతున్నాయో జిల్లా రివ్యూ లో సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో డైరెక్టర్ సునీల్‌కుమార్‌బాబు, పర్సనల్ సెక్రటరీ క్రాంతి కుమార్ స్టీల్‌ప్లాంట్ ఎస్సీ ఎస్టి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య, బిజెపి ఉత్తరాంధ్ర మహిళ జోనల్ కన్వీనర్ పద్మ, ఎస్ మోహన్‌బాబు పుల్లారావు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టు ఆధ్వర్యంలో ఎవీఎన్ కాలేజీలో వినూత్న కార్యక్రమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



స్వచ్ఛత హిసేవ కాంపెయిన్‌లో భాగంగా విశాఖ పోర్టు ఆధారిటీ ఆధ్వర్యంలో ఎక్‌పెడ్ మాకే నామ్ అమ్మపేరుతో ఒక మొక్క వినూత్న కార్యక్రమాన్ని ఏవీఎన్ కాలేజ్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాలేజీ విద్యార్థులు సిబ్బంది అత్యంత ఉత్సాహంగా 800మొక్కలను నాటారు. తల్లిపేరుతో ఒక చెట్టు కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పిల్లల సంరక్షణలో తల్లుల ప్రాముఖ్యత ఎంత ఉంటుందో అలాగే పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించుకోవాలి అనే ఉద్దేశ్యంతో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమానికి రూపకల్పన చేశారు. సుమారు 300మంది విద్యార్థులు , కళాశాల సిబ్బంది 50మంది పేరెంట్స్ పాల్గొన్నారు. మనిషికి ప్రకృతికి మధ్య ఉన్నసంబంధాన్ని తెలయజేయ దంతో పాటు మొక్కలను తల్లి లా సంరక్షించేలా పెంపోదించేందుకు ఈకార్యక్రమం. ఈకార్యక్రమంలో పోర్ట్ సీనియర్ అధికారులు, కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 21నుంచి 24 వరకు నాలుగు రోజుల ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ఆయుర్వేద రంగంలో నిష్ణాతులైన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ నాలుగ రోజులపాటు విశాఖలో అందుబాటులో ఉంటారని వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినూప్ తెలిపారు. ఈమేరకు పోస్టర్ను బుదవారం రాంనగర్ కేంద్రంలో ఆవిష్కరించారు. 21, 22వ తేదీలలో తమ మురళినగర్ కేంద్రంలోను 23, 24 తేదీలలో రామ్‌నగర్‌లోని వైద్యరాజ్ ఔషధాలయాలోనూ డాక్టర్ అందుబాటులో ఉంటా రని తెలిపారు. దీర్ఘకాల రోగాలకు నగరంలోని వైద్యరాజ్ ఔషధాలయాలలో కేరళ ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజర్ దినూప్ తెలిపారు. అనేక సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో కేరళ వైద్యులు డా.ఉన్నికృష్ణన్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. డాక్టర్‌ను సంప్రదించాల్సిన అపాయింట్మెంట్ కొరకు 7675861446, 9030568264 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## షామియానా రంగానికి నా సహకారం అందిస్తా

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ది వైజాగ్ పటం ఫంక్షన్ మెటీరియల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో షామియాన రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై భారీ సమావేశంను నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ జి.మంగవేణి పోలారావు,జిల్లాకోర్టు బార్ అసోసియేషన్ పూర్వాధ్యక్షులు, అసోసియేషన్ న్యాయ సలహాదారు ఎన్.వి.సుమన్‌లు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. షామియానా రంగానికి ఏ సమస్య వచ్చినా తప్పకుండా పరిష్కరించే దిశగా విశాఖపార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ద్వారా ప్రయత్నిస్తానన్నారు. భవిష్యత్ లో నా పూర్తిసహకారం అందచేస్తానని హామి ఇచ్చారు. అసోసియేషన్ న్యాయసలహాదారు ఎన్వి.సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్లయర్న రంగాన్ని ఆదుకోవాలనికోరారు. న్యాయపరంగా అసోసియేషన్‌కు తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్‌వి.సుబ్బారావు సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ షామియానా రంగాన్ని చిన్నతరహా పరిశ్రమగా గురి చమని ఇప్పటికే ప్రజా ప్రతినిధులను కోరడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు.ఈ సమావేశానికి విశాఖ నుంచే కాకుండా విజయనగరం, కాకినాడ, రాజమండ్రి, భీమవరంవిజయవాడ తదితర ప్రాంతాల నుంచి అయా అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గాదిరాజు ప్యాలెస్ జీఎం ఎం.మధుసూధన్, ఉపాధ్యక్షులు చిట్లూరిగిరిధర్ కార్యదర్శి బి.సాయిబాబు, కోశాధికారి కెవిఎల్ గురునాథ్,మీడియా ఇన్‌చార్జి ఎం.వి.ఆజశేఖర్ సంయుక్తకార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విచ్చేసిన వారందరిని అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## భారత ప్రధాన జన్మదినం సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



భారత ప్రధాని మన ప్రియతమ నేత నరరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దక్షిణ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు బీజేపీ సీనియర్ నాయకులు కోరాడ పావని, సదాశివుని ఈశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా రైల్వే స్టేషన్ రోడ్డులో ప్లాట్‌ఫారమ్‌పై పడుకున్న వారికి కంబళ్లు కప్పే మహత్తర కార్యక్రమం ప్రారంభించారు. దీంతో పాటు దక్షిణనియోజవర్గంలో అన్ని వార్డు లో సేవాకార్యక్రమాలు జరుపుతామని తెలియజేశారు.

# వైభవంగా చండీ సహిత సుదర్శన యాగం

ఆరిలోవ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు తోటగరువు ఎర్నిదుర్గామాంబ ఆలయ ప్రాంగ ణంలో చండీ సహిత సుదర్శన యాగం బుధవారం అత్యంత వైభ వంగా ప్రారంభమయింది. సహస్రాధిక దేవాలయ ప్రతిష్టాపకులు శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు, స్మార్త ఆగమ పండితులు సుసరావు చంద్రశేఖర శర్మ, జోష్యుల గోపాల శర్మల ఆధ్వర్యంలో విశ్వక్సే న పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం భక్తులతో రుద్రాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన పూజ, శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్స వంలో భక్తులు పాల్గొన్నారు. యాగం నేపథ్యంలో ఆ ప్రాంతమంతా వేద పటనంతో మారుమోగింది.

# సంతల్లో గిరిజనులకు విక్రయించే వస్తువులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలి

## చింతూరు ఐటిడిఎ పిఓ అపూర్వభరత్

చింతూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఎ పరిధిలోని వారంతపు సంతల్లో విక్రయించే వస్తు వులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం చిం తూరు సంతలో వ్యాపారులు గిరిజనులకు విక్రయిస్తున్న పలు వస్తువులను పివో పరిశీలించారు. వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని చింతూరు యంపిడివోను ఆయన ఆదేశించారు. అక్కడ నుండి చింతూరు ఎపిస్‌ఆర్‌టిసి బస్తాడును పరిశీలించిన ఆయన అక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,బస్తాండులో దుకాణాల సము దాయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధవారం చింతూరు ఐటిడి ఎలో నిర్వహించిన స్పందన కార్యక్రమములో నాలుగు మండలాల నుంచి ప్రజలు చింతూరు ఐటిడిఎకు చేరుకోని తమ తమ సమస్యలు పరిష్కరించాలని పివోకు వినతి పత్రాలు అందజేశారు.వాటిలో ముఖ్యంగా భూసమస్య పరిష్కరించాలని 10,ఆర్ అండ్ ఆర్ ఇప్పించాలని 4,జీవనోపాధి కల్పించాలని 5,పోడు భూములకు పట్టాల గురించి 1,సెటిల్‌మెంటు పట్టా గురించి 2,ఇతర సమస్యలపై 19 విన తులు పివోకు అందజేశారు. పివో వినతులు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# నేటి నుండి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాలు

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ఈనెల 19 నుండి సమన్వయ సరస్వతి, వాగ్దేవి వరపుత్ర, వాచస్పతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాలు, అలాగే వారు రచించిన శివప దం వ్యాఖ్యానంతో 'శివపదం సంకీర్తనా యజ్ఞం నిర్వహించనున్నారు. విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం రుషిపీం స్వ ంగసభ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల సెప్టెంబర్ 19,20,21 తేదీల్లో మద్దిలపాలెంలోని విఎండిఎ కళాభారతి ఆడిటోరియంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటలవరకు నిర్వహించనున్నారు. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ అద్యక్షతన, వారి పర్యవేక్షణలో జరిగే ఈ సంకీర్తన యజ్ఞంలో ఆస్తిక మహాశయులు పాల్గొని విజయవంతంచేయాలని విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి అద్యక్షులు మంతెన సత్యనారాయణరాజు, కార్యదర్శి డా.జి.ఆర్.కె.ప్రసాద్ (రాంబాబు),ఆహ్వాన సంగం కందాళఅరుణగాయత్రి, డి.శ్రీనివాస్, వివి. ఆదినారాయణ తెలిపారు.వివరాలకోసం 9393100434, 9160885953 సంప్రదించాలని కోరారు.

# కార్పొరేటర్ కెల్ల చేతుల మీదగా అన్నసమారాధన

ఆరిలోవ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



శ్రీసిద్ధి వినాయకున్ని మహోత్స వాల్లో భాగంగా బుధవారం స్థానిక 13వ వార్డు శివాజీనగర్-2, ఎస్‌కెఎంఎల్ నగర్‌లో అన్నసమారాధనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజర య్యారు. అనంతరం వాళ్ళు చేతులు మీదుగా భక్తుల కు ప్రసాదం వితరణ చేశారు. వినాయకున్ని ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి హాజరై అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 22న శాంతి, అభివృద్ధి సదస్సు

## -ప్రపంచ శాంతిదినం గోడపత్రిక ఆవిష్కరణ

జగదాంబ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ఐక్యరాజ్యసమితి ప్రతి ఏడాది సెప్టెంబర్ 21న ప్రపంచశాంతి దినం సభ్యదేశాలు జరుపుకోవడం ఆనవాయితీ, ఇందుకు సంబంధించిన గోడపత్రిక ను బుధవారం ఉదయం ఎంవిపి కాలనీలో గల ఎస్‌వివిపి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీవ్వరరావు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ ఐఎఆర్‌ఎఫ్ చైర్మన్ నరవప్రకాశరావు కలిసి ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ జి.బాబ్జి,బి.రమాదేవి,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నరవప్రకాశరావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రతి ఏడాది సెప్టెంబర్ 21నఅంతర్జాతీయ శాంతిదినం జరుపుతుంటారని ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈనెల 22న ఆదివారం ఉదయం 10 గంటలకు ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్‌బి కాలేజీ ప్రాంగణం లోగల గాంధీసెంటర్ హాల్లో శాంతి, అభివృద్ధి అంశంపై సదస్సు నిర్వహిస్తున్నారు.ఈ సదస్సును నాగార్జున యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య వి.బాలమోహన్‌దాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభిస్తారని నరవప్రకాశరావు తెలిపారు.ఇతర వివరాలకు 9032477463లో సంప్రదించాలన్నారు.


## ఐపిఓ విడుదల చేసిన లక్ష్మి డెంటల్

ఆరిలోవ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

డెంటల్ ఉత్పత్తుల సంస్థ లక్ష్మీ డెంటల్ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా నిధులను సేకరించేందుకు క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. ఐపిఓ అనేది గత వారం దాఖలు చేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం రూ.150 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ, ప్రమోటర్లు ఇతర వాటాదారుల ద్వారా 1.28 కోట్ల షేర్ల ఆఫర్ ఫర్ సేల్ కలయిక ప్రీ-ఐపిఓ ప్లేస్‌మెంట్ రౌండ్‌లో కంపెనీ రూ.30 కోట్లను సేకరించడాన్ని పరిగణించవచ్చు. అటువంటి ప్లేస్‌మెంట్ పూర్తయితే, తాజా ఇష్యూ పరిమాణం తగ్గుతుంది. లక్ష్మి డెంటల్, ఎండ్-టు-ఎండ్ ఇంటిగ్రేటెడ్ డెంటల్ ప్రొడక్ట్స్ కంపెనీ, కస్టమ్-మేడ్ కిరీటాలు, బ్రిడ్జ్‌లు, అలైన్నర్ సొల్యూషన్స్, పీడియాట్రిక్ డెంటల్ ప్రొడక్ట్‌ల వంటి బ్రాండెడ్ డెంటల్ ఉత్పత్తులను కలిగి ఉన్న సమగ్ర పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది.

## ఘనంగా జరిగిన శ్రీఆంజనేయస్వామి వారి మాన్యుసూక్తహోమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో బుధవారం భద్రపద మాస మాన్యుసూక్తహోమం జరిగింది. ఈ హోమం రుసుము 516, ఈ హోమం ప్రతినెల పౌర్ణమి తిథి నాడు జరుగును అని తెలిపారు. ఈ హోమం ఫలితం నరగోషా శత్రుగోషా ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వాహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల రొయ్యిపిల్లల ఉత్పత్తిదారుల..

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల రొయ్యి పిల్లలు ఉత్పత్తిదారులు అసోసియేషన్ సమావేశం ఉత్తరాంధ్ర హేచరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. బుధవారం ఒక హోటల్ నందు జరిగింది. హ్యాచరీస్ మాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈసమావేశానికి ఆల్ ఇండియా రొయ్య పిల్లల ఉత్పత్తిదారుల అసోసియేషన్ చైర్మన్ ఎల్లంకి రవికుమార్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. సమావేశంలో డా.రవికుమార్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ మార్కెట్ విశేషాలు రొయ్య విత్తనం నాణ్యత ప్రమాణాలు పెంచాలని తన ద్వారా ఇండస్ట్రీ ఒడిదుడుకులు ఎదుర్కొకుండా ముందుకు వెళుతుందని చెప్పారు. ఉత్తరాంధ్ర హేచరీస్ సెక్రటరీ డాక్టర్ నాగేశ్వరరావు ట్రెజరర్ గోగుల రామారావు ఇతర కార్యవర్గ సభ్యులు శ్రీకాకుళం భోగాపురం, విశాఖపట్నం, అనకాపల్లి, జిల్లాలో హేచరీస్ యాజమాన్యం పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు

7వ పేజీ తరువాయి..

అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఎలమంచిలి గీతాంజలి కాలేజీకి చెందిన ప్రిన్సిపల్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ అనుమతుల కోసం గత నెలలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సొసైటీ వారికి దరఖాస్తు చేసుకున్నారు. ఓపెన్ స్టడీ స్కూలు సెంటర్కు సంబంధించి గుంటూరు హెడ్ ఆఫీస్ నుంచి అనుమ తులు పొందెందుకు వాటి ప్రక్రియ మొదలుపెట్టేందుకు జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్ 30వేలు లంచం డిమాండ్ చేశారని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. అనకాపల్లి జిల్లా డీఈఓ కార్యాలయంలో కుమార్ 30వేలు లంచం తీసుకుంటుం డగా పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి ఏసిబి కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## విశాఖ తీరంలో బయటపడిన బంకర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ తీరంలో ఓ బంకర్ బయటపడింది రెండో ప్రపంచ యుద్ధంలో సైనికులు దాక్కునేందుకు అప్పట్లో వుడా పార్కు అప్పు ఘర్, జాలరిపేట,ఆర్కే బీచ్ (పాండురంగ స్వామి ఆలయం ఎదురుగా) ప్రాంతాల వద్ద ఈ బంకర్లను ఏర్పాటు చేశారని పూర్వీకులు చెబుతారు. వాస్తవానికి సెప్టెంబర్ నెలలో సముద్రం కొంచెం వెనక్కు జరుగుతుంది. తీరం వద్ద నల్లటి ఇసుక కనిపిస్తుంది. నీరు కూడా రంగు మారిపోతుంది. సరిగ్గా అదే సమయంలో ఈ బంకర్ బయట పడుతుంది. బంకర్‌లో పది మంది కూర్చునేందుకు వీలుంటుంది. మళ్ళీ అటు పోట్లు రావడం, సుముద్రం ముందుకు వచ్చేయడం, నీటితో నిండిపోవడంతో నెలరోజుల తర్వాత బంకర్ మరి కనిపించకపోవడం జరుగుతుందని వాతావరణ అధ్యయన శాఖ సిబ్బంది చెబుతున్నారు. బంకర్ బయటపడడం తో ఆర్కేబీచ్‌కు విచ్చేసిన సందర్శకులు పర్యాటకులు దానిని ఆసక్తిగా తిలకించారు.

### కోతులగుట్ట ప్రభుత్వాసుపత్రిలో

# స్వచ్ఛత హై సేవా కార్యక్రమం

## పరిసరాలు శుభ్రం చేసిన వైద్యులు, వైద్య సిబ్బంది



కూనవరం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద బుధవారం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంతో పాటు పరిసరాల్లో ఉన్న చెత్తా, పొదలు, శుభ్రం చేశారు. అలాగే ఆసుపత్రి ప్రాంతంలో వేసిన ప్లాస్టిక్‌ను కూడా తొలగించారు. ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉంచేలా ప్రతీ ఒక్కరూ చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేశ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ వివేక్ నాయక్, సి.తేజ, గైనకాలజిస్టు డాక్టర్ పి.శ్వేత, ఫార్మాసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, శానిటేషన్ సూపర్ వైజర్ కె.సాయికుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎన్ఆర్‌సీ కౌన్సిలర్ కె.రమేష్, సిబ్బందది వై.అనసూర్య, శ్రావణి, బి.లక్ష్మి, రామాంజనేయులు, సుబ్బారావు, తేజ, జోగయ్య, అఖిల్, బాపిరాజు, ప్రసాద్, సతీష్, కూరం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నానో డిఏపితో పంట దిగుబడి పెరుగుదల

అల్లిపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

దేశంలోని విభిన్న వ్యవసాయ వాతాకరణ మండలాల్లోని అనేక ప్రఖ్యాత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రి కల్చరల్ రీసెర్చ్ సంస్థలు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నిర్వహించిన క్షేత్ర స్థాయి ప్రయోగాఇల డేటా నానో డిఏపి పంటల దిగుబడిని పెచంగలదని వెల్లడిస్తున్నాయి.కోరమాండల్ ఇంటర్నేషనల్ గ్రోమోర్‌నానో డిఏపి ని తయారు చేస్తోంది సిఫార్సు చయబడిన మోతాదులో నానో డిఏపి వినియోగించినప్పుడు 2.4శాతం నుంచి 27శాతం వరకు దిగుబడి పెరిగినట్లు అధ్యయనాలు చెబుతున్నాయి ఈ డేటా సంప్రదాయ డిఏపి తో పోల్చితే నానోడిఏపి ప్రత్యేక ప్రయోజనాన్ని ప్రధర్శిస్తుంది. భారతదేశ వ్యాప్తంగా 3వేలు కంటే ఎక్కువ ప్రదేశాలలో రైతుల పోలాల్లో ఈ ప్రయోగాలు జరిగాయి. వ్యవసాయ శాస్త్ర వేత్తల బృందం నేతృత్వంలో వరి గోధమలు, మొక్కజోన్న, పెసలు, శెనగ, ఎర్ర శనగ, వేరుశెనగ పత్తి, బంగాళదుంప ఉల్లిపాయి పొట్లకాయ క్యాబేజీ వంటివి పంటలపై వివిధ రాష్ట్రలలో అద్యయనం చేశారు. నానో డిఏపిని ఉపయోగించడం ప్రారంభించిన రైతులు దిగుబడుల పట్ల సంతోషంగా ఉన్నారు.

# ఇసుజ మోటార్స్ సమగ్ర డి-మ్యాక్స్ క్యాబ్ ఛాసిస్ వేరియంట్

అల్లిపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

తన మన్నిక, విశ్వసనీయత, ఉత్పాదకతలకు పేరుగాంచిన ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఇసుజ డి- మ్యాక్స్ పికప్ వాణిజ్య వాహన విభాగంలో వినియోగదారుల నిర్ధిష్ట అవసరాలను నెరవేర్చుటకు ఇప్పుడు కొత్త క్యాబ్ ఛాసిస్ వేరియంట్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ చర్యతో ఇసుజ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ తన డి-మ్యాక్స్ వాణిజ్య పికప్ వాహనాల శ్రేణిని భారతదేశంలో విస్తరించింది. కొత్త ఇసుజ డి-మ్యాక్స్ 1.7సింగిల్ క్యాబ్ క్యాబ్ ఛాసిస్ ఎస్‌టిడి వేరియంట్‌పాడైపోయేవి ఎఫ్‌ఎంసిజి, ఫుడ్ క్యాటరింగ్ లాస్ట్ మైల్ డెలివరీ వ్యాపారాలలో సుదూర ప్రయాణాలలో వాహనాల అప్లికేషన్స్ నిర్వహించే వినియోగ దారుల అవసరాలను నెరవేరుస్తుంది. ఇటువంటి వినియోగదారుల అవసరాలను నెరవేరుస్తుంది ఇటువంటి వినియోగదారులు ఇప్పుడు తమ వ్యాపార అవసరాలకు తగిన తమ సొంత లోడ్ బాడీస్‌ను నిర్మించుటకు అనుకూలత కలిగి ఉంటారు.

# డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన క్వాలిటీ పవర్

ఆరిలోవ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దాఖలు చేసింది. కంపెనీ ఈక్విటీ షేర్లు ప్రారంభ పబ్లిక్ సమర్పణ ద్వారా నిధులను సేకరించాలని యోచిస్తోంది. తాజా ఇష్యూతో కలిపి రూ.2,250 మిలియన్ మరియు ఆఫర్ ఫర్ సేల్ 12,000,000 ఈక్విటీ షేర్లు. క్వాలిటీ పవర్ అనేది 765 కేవీ, పవర్ టెక్నాలజీల వరకు క్లిష్టమైన శక్తి పరివర్తన పరికరాలు విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ ఎనర్జీ ట్రాన్సి షన్ కోసం అధిక వోల్టేజ్ ఎలక్ట్రికల్ పరికరాలు మరియు పరిష్కారాలను అందిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ, ఆటోమేషన్ రంగాలలో విద్యుత్ ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అందించడంలో కంపెనీ ప్రత్యేకత కలిగి ఉంది. ముఖ్యంగా కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో డీకార్బనైజేషన్ ప్రయత్నాలు, సుస్థిరత మరియు గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడంలో దోహదపడుతుంది.



జై సంతోషి మాత కొలనిలో క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీవరసిద్ధి వినాయక 11వ రోజు నిమర్జనం కార్యక్రమంలో ఆ కోలనీకి సంబంధించిన 16మంది మహిళలతో కూడిన శ్రీసిద్ధీశ్వరా కోలాటం, వయసు కలిగినా జషిక అనే బాలికతో సంగీతం ఇంకా మరెన్నో సంప్రదాయకరమైన కార్యక్రమాలను జయప్రదంగా జరిగాయి. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌ని తనిఖీ చేసిన స్పీకర్ అయ్యన్న





నర్సీపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్‌లో రివ్యూ కమిటీ మీటింగ్‌ను నర్సీపట్నం ఎమ్మెల్యే, స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఏరియా హాస్పిటల్‌లో ప్రతి వార్డు పరిశీలించారు ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించిన అనంతరం ఆయన ఆసుపత్రిలోని పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డోవో జయరాం ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణి పాల్గొన్నారు.

## పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే..

# ఎన్డీఏ కూటమి లక్ష్యం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు




నర్సీపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

నర్సీపట్నం మునిసిపాలిటీలో ఏరియా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన అన్నక్యాంటిన్ ను జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌తో కలిసి ప్రారంభించారు. ఈనేధ్యంలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొని మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఇచ్చిన స్ఫూర్తితో పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే ఎన్డిఏ కూటమి లక్ష్యం అని అన్నారు. అందులో భాగాంగా రాష్ట్రంలో 200 పైగా అన్న క్యాంటిన్లో ద్వారా ఐదు రూపాయలకే పెట్టెడు అన్నం పెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ఏపీ స్పీకర్ అయ్యన్న అన్నారు.న ప్రతి పేదవాడికి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం, రాత్రికి డిన్నర్ 5రూపాయలకే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ జయరాం, మునిసిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, అక్షయప్రాత అధ్యక్షురాలు చింతకాయల పద్మావతి కౌన్సిలర్ రాజేష్ ఇన్చార్జి సూర్య చంద్ర అధికారులు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి

# గీతం రూ.కోటి విరాళం



విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి గీతం విద్యాసంస్థల తరపున కోటి రూపాయలు విరాళాన్ని బుధవారం గీతం అధ్యక్షుడు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎమ్ శ్రీభరత్ అందజేశారు. విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఎం.శ్రీభరత్ విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. గీతం ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని ఈ విధంగా అందించారు. విజయవాడ వరద బాధితులకు 50వేల ఆహర ప్యాకెట్లను సహితం గత నెలలో గీతం ద్వారా అందజేశారు. కాగా గీతం విద్యా సంస్థల ఉద్యోగస్తుల ధాతృత్వాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కాగా మరో కోటిరూపాయలు మొత్తాన్ని తెలంగాణా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించినట్లు శ్రీభరత్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఐఎస్ అధికారి, గీతం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బిఆర్ మీరొనా పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల రొయ్యిపిల్లల ఉత్పత్తిదారుల

# అసోసియేషన్ సమావేశం



6లో

# భీమిలిలో విషాదం

### చిన్నారిని చిదిమేసిన స్కూల్ బస్సు -పరారీలో డ్రైవర్

విశాఖక్రైమ్, ప్రభాతవార్త

రోజు స్కూలుకు వెళ్ళే స్కూల్ బస్సు ఆ చిన్నారిని చిదిమేసింది ఐదేళ్లకే ఆ బాలుని నిండు జీవితం ముగిసింది భీమిలి పరిధిలో చోటు చేసుకున్న ఈ విషాదకర సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి మండలం నారాయణ రాజుపేట గ్రామానికి చెందిన నర్సరీ విద్యార్థి బాంధే పురప్పు, వేణుతేజ (5)రేవడీలోని ఆంధ్ర స్కూల్లో చదువుతున్నాడు. ఎల్పటిలాగే బుధవారం ఉదయం స్కూల్ బస్సులో పాఠశాలకు వెళ్లాడు తిరిగి మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో బస్సులో నారాయణరాజు పేట గ్రామానికి చేరుకొని బస్సు దిగి వెనుక నుంచి వెళ్తుండగా, ఇది గమనించకుండా డ్రైవర్ బస్సు ను వెనక్కి తిప్పాడు. దీంతో స్కూల్‌బస్సు క్రింద పడి బాలుడు వేణుతేజ అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యాడు. సంఘటన జరిగిన వెంటనే డ్రైవర్ మజ్జి నాయుడు పరారైనట్టు పోలీసులు తెలిపారు. భీమిలి సిఐ సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీచ్ పరిసరాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

స్వచ్ఛతాహీ సేవ 2024కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ స్థానిక ఆర్‌కె బీచ్ పరిసరాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం బీచ్ రోడ్లో స్వచ్ఛతీహ సేవ సమైక్యతా శిబిరాన్ని ప్రారంభించిన ఆయన బీచ్ పరిసరాల్లోని చెత్తను సేకరించి అందరిలో స్ఫూర్తి నింపారు. ప్లాస్టిక్ కవర్లు, చిత్తు కాగితాలను గాజుపెంకులను తొలగించి చెత్త తొట్టెలో వేశారు. పర్యాటకులకు సాధారణ పౌరులకు అసౌకర్యం కలగకుండా బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాం చేపట్టారు. ఆయనతో నగర మేయర్ గొలగాని హరింవెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాంలో బాగస్వామ్యమయ్యారు.

# స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనం



9లో

స్వచ్ఛతా హీ సేవలో ప్రజల భాగస్వామ్యమే ప్రధానం -విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి -స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి : జిల్లాకలెక్టర్ -నగరంలో స్వచ్ఛత కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం కార్యక్రమాలు నిర్వహణ : జీవీఎంసీ కమిషనర్

# విశాఖను గ్రీన్ సిటీగా మార్చటమే ప్రధాన లక్ష్యం



9లో

సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటాలి -కైలాసగిరిపై విత్తన బంతులను వెదజల్లే కార్యక్రమంలో మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్

# విశాఖ తీరంలో బయటపడిన బంకర్



6లో

# అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు






### 30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కుమార్

అనకాపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం రేగింది. చాలాకాలంగా జిల్లా విద్యాశాఖపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈనేపధ్యంలో ఏసీబీ దాడులు జరగడం ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రెడ్ హేండెడ్‌గా దొరకడం విశేషం. ఇందుకు సంబంధించిన ఏసీబీ అధికారులు మిగతా 6లో

## సత్య డిగ్రీ కళాశాల విద్యార్థికి తైక్వాండోలో కాంస్య పతకం



మాధవధార, సెప్టెంబర్, 18,ప్రభాతవార్త

సత్య డిగ్రీ, పీజీ కళాశాల లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అయిన కుమారి. షేక్ నూరున్నిష తేది 11 నుంచి 14 సెప్టెంబర్ 2024 వరకు జిల్లా మల్టి పర్పస్ ఇండోర్ స్టేడియం, ధి%శీ%డిగల్, తమిళనాడు లో జరిగిన ఖేలో ఇండియా సౌత్ వెస్ట్ జోన్ 2వ అస్మిత తైక్వాండో లీగ్ 2024-25 లో తృతీయ స్థానం సంపాదించి కాంస్య పతకం పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ జాతీయ స్థాయి పోటీలు అక్టోబర్ నెలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభ లో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు గారు మాట్లాడుతూ నూరున్నిష ను అభినందిస్తూ జాతీయ స్థాయిలో కూడా మంచి గా రాణించి పథకాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మరియుఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి సూరపు నాయుడు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చౌక్ బాల్ పోటీలకు అసెంట్ స్కూల్ విద్యార్థులు

ఆనందపురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



మండలంలోని పాలవలస అసెంట్ స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి చౌక్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇక్కడ చదువుతున్న చుక్క పార్థు, తిమనాన జగన్ అనే ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వారు ఈ నెల 22 వ తేదీన రాజస్థాన్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలో ఆంధ్ర టీం తరపున ఆడుతారని అసెంట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు, విశాఖ జిల్లా చౌక్ బాల్ సెక్రెటరీ గాదిపల్లి సురేష్, స్కూల్ చైర్మన్ శంకర్రావు తెలిపారు.

## నారా లోకేష్‌తో సనపల వరప్రసాద్ భేటీ



మాధవధార, సెప్టెంబర్, 18,ప్రభాతవార్త

రాష్ట్ర మానవ వనరులు,ఐటీ, రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) శాఖ మంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి,50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ అమరావతితో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి వినతి అందజేశారు.ఈ సందర్భంగా గడిచిన 35 సంవత్సరాలనుండి తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం పాటు పడడం జరిగిందని రానున్న నామినేటెడ్ పోస్టులలో అత్యుత్తమ స్థానం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఎన్నో రకాల తప్పుడు డాకుమెంట్స్ తో రిజిస్ట్రేషన్ లు జరిగాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వేల సంఖ్యలో పిర్యాదులు అందుతున్నాయని, నియోజకవర్గంలో భూ వివాదాలు,రిజిస్ట్రేషన్ లు పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి పెడుతుందని నిషేధిత భూముల జాబితా (22ఏ)పై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని,నియోజకవర్గం ఇంచార్జి ను త్వరలో ప్రకటిస్తామని అన్నట్లు వరప్రసాద్ అన్నారు.

## స్వచ్ఛ భారత్ ర్యాలీ, నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల చింతరేవుపల్లి గ్రామంలో బుధవారం విద్యార్థులు స్వచ్ఛతే హే సేవ (స్వచ్ఛమైన సేవ) ర్యాలి నిర్వహించారు. ఇందులో భాగంగా, స్థానిక మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సర్పంచ్ పిట్టా రామారావు చేతుల మీదుగా నులిపురుగుల నివారణ ఆల్ బెండాజోల్ 400. మిలిగ్రాముల మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామారావు మాట్లాడారు. గడిచిన 15.రోజులుపాటు ప్రజలు గోదావరి వరదలకు పడిన ఇబ్బందులను ప్రస్తావించారు. వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రేయనక, పగలనకా కష్టపడి అనేక జాగ్రత్తగా చర్యలు తీసుకొని, వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవటం జరిగిందన్నారు. ఈ కారణంగానే సెప్టెంబర్ 17.న ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రారంభమై పదేళ్ళు పూర్తయిన సందర్భంగా నిర్వహించుకోవలసి ఉన్న స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఒకరోజు ఆలస్యంగా జరుపుకోవటం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కోటం నాగిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాదర్శి వెంకటేశ్వర్లు, వి.ఆర్.ఒ వినోద్, స్థానికులు గూటాల ముత్యాల రావు, కోటం జయరాజు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యాకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలి



నక్కపల్లి, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

ఆధునిక బోధనాపద్ధతులపై ప్రతీ ఉపాధ్యాయుడు అవగాహన కలిగి మెరుగైన బోధన చేయాలని యలమంచిలి ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు అన్నారు.బుధవారం వేంపాడు,చినదొడ్డిగల్లు .హైస్కూలులో నిర్వహించిన సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశనైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధనోపకరణాలద్వారా ఆసక్తికరమైన బోధన చేయాలన్నారు.శిక్షణాతరగతులలో రిసోర్స్ పర్సన్ లు చెప్పిన అంశాలను తరగతిలో బోధనలో జోడించి నేర్చుకున్న అంశాలను దైనందిన జీవితాలకు అన్వయించు కునేలా ఉండాలన్నారు.ఇంటరాక్టీవ్ ప్యానల్ బోర్డులు ను బోధనకు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ఈ తరగతులను మండలవిద్యాశాఖాధికారులుకె. నరేష్ , వేమగిరి నూకరాజు ఆద్యంతం పర్యవేక్షించారు.

**డొక్కా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలన**

వేంపాడు హైస్కూలులో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని డివైఈవో పి.అప్పారావు, మండలవిద్యాశాఖాధికారులు నరేష్, వి.నూకరాజు లు పరిశీలించారు.విద్యార్థులతో కలిసి వారు భోజనం రుచి చూశారు.విద్యార్థుల ను పలు ప్రశ్నలు వేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని పాఠశాలలలో మెనూప్రకారం రుచికరమైన భోజనం వండి వడ్డించాలని వారు పేర్కొన్నారు.

## ఎన్. నర్సాపురం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్..

నక్కపల్లి, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

మండలంలోని ఎన్ నరసాపురం పంచాయతీ రికార్డులు నిర్వహణ సక్రమంగా లేదని నిధులు దుర్వినియోగం అయ్యాయని జిల్లా పంచాయతీ అధికారి విచారణలో వెల్లడి కావడంతో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి ఆ కార్యదర్శి బాబురావును విధులను తప్పిస్తున్నట్లు మండల పరిషత్ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. ఇది ఇలా ఉండగా ఆ గ్రామ సర్పంచ్ చెక్ పవర్ ని కూడా మూడు నెలల పాటు తొలగించారు. రికార్డులు సక్రమంగా నిర్వహణ లేదని వాటికి సంబంధించి నిధులు విషయమై జరిగిన పొరపాటులపై 15 రోజుల్లోగా సంజాషి ఇవ్వాలని ఆ సస్పెన్షన్ ఉత్తర్వులలో డిపిఒ పేర్కొన్నారు. కార్యదర్శి బాబురావు సస్పెండ్ చేస్తూ నక్కపల్లి పంచాయతీ ఈవో గా ఉన్న పివిపి రాజశేఖర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్ప చెప్పారు. చెక్కు నిర్వహణ విషయమై సర్పంచ్ ఉత్తర్వులు నర్సాపురం పంచాయతీ బాధ్యతలు అప్పజెప్పారు.

## జడ్డంగిలో వినాయకుని లడ్డు వేలం



రాజవొమ్మంగి, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

జడ్డంగి గ్రామ రామాలయం సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు వేలం జరిగింది. తొమ్మిది కిలోల లడ్డుని జనపరెడ్డి ప్రసాద్, దుర్గ (బద్రర్స్) రూ.. 11 వేలకు సొంతం చేసుకున్నారు. కమిటీ సభ్యులు లడ్డుని జనపరెడ్డి (బద్రర్స్) కు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గంజాల త్రిమూర్తులు పూజకు అన్నదం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సింగిరెడ్డి రామ్మోహన్ రావు, గంజాల తాతారావు, సింగిరెడ్డి రవి, పెద్దిరెడ్డి సత్యనారాయణ, ఈర పాపారావు, ఊర నానాజీ, దొంగర శ్రీనివాస్, వాసంశెట్టి గంగాధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.. అన్నదాన కార్యక్రమంలో 1000 మంది భక్తులు పాల్గొని భోజనాలు చేయడం జరిగింది. ఏదిఏమైనప్పటికి తల్లి అలయం వద్ద వినాయకుని చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీస్థాయిలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## దొంగతనాలకు పాల్పడిన జువెనైల్ హోమ్ కి తరలింపు

**2కేసులో రూ. 24,500 లు.. మొబైల్ ఫోన్ స్వాధీనం**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని పలు దొంగతనాలకు పాల్పడిన జువెనైల్ ను పోలీసులు హోమ్ కు తరలించారు. చైతన్య నగర్, పాత గాజువాక కు చెందిన బొబ్బర వరలక్ష్మి(42) ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. ఆమె ప్రస్తుతం ప్రైవేట్ స్కూల్ లో టీచర్గా పనిచేస్తున్నారు. ఆమె ప్రతిరోజు ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తారు. వారి పిల్లలు ఇంటర్మీడియట్ చదువుతున్నారు.. బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి తాళాలు షూ స్టాండ్ క్రింద ఉంచేవారు. ఆమె ఎప్పటిలాగే గత నెల 13న ఇంటికి తాళాలు వేసి షూ స్టాండ్లో ఉంచారు.. తర్వాత ఆమె కుమార్తె కళాశాల నుండి వచ్చి బెడ్రూం గదిలోకి వెళ్లి తలుపులు తెరిచి చూడగా అల్మారా తెరిచి ఉండటం గమనించింది.. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి లాకర్ తాళం పగులగొట్టి రూ.5,000 అపహరించారని గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేసారు. రంగంలోకి దిగిన సెంట్రల్ క్రైమ్ డీ సి పి నేరాలకు పాల్పడింది జువెనైల్ గా గుర్తించారు, ఆ మేరకు బుధవారం సాయంత్రం 1700 గంటలకు సీఎంఆర్ దగ్గర పట్టుకొని 2 కేసు లో మొత్తం రూ. 24,500 లు మొబైలు ఫోన్ రికవరీ చేసారు. నేరాలకు పాల్పడిన జువెనైల్ ఇంటర్ మొదటి ఏడాది స్నేహితులతో తిరిగి చెడు వ్యాసనలు కు బానిసై చదువు మానేసి, డబ్బులు లగ్జరీ సంపాదించాలని దురుద్దేశం తో దొంగతనాలకు అలవాటుపడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.. ప్రజలు ఎక్కడికైనా వెళ్తునప్పుడు తాళాలు షూస్టాండ్ లో గాని, లేక కిటికీ దగ్గర గాని పెడితే అది గమనించి దోపిడీలు జరిగే అవకాశం ఉంటుంది గనుక ఎక్కడకి వెళ్లిన తాళాలు తీసుకొని వెళ్లాలని పోలీసులు సూచించారు.

## యువతి అదృశ్యం



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైనట్లు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. బుధవారం పోలీసుల అందించిన సమాచారం మేరకు, స్థానిక బర్మా క్యాంప్ శ్రీనివాస్ నగర్ లో నివాసం ఉంటున్న పి నళిని(22) ఈనెల 14న సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్ళింది. అలా వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఫలితం లేకుండా పోయింది. దీంతో యువతి తండ్రి అన్నాజీ రావు స్థానిక పోలీసుకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ వానపల్లి రవికుమార్ నేతృత్వంలో హెచ్ సి వై ప్రకాషరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 14 మంది సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

14 మంది సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం, ఏలూరు, గుంటూరు, కర్నూల్ రేంజ్ కి చెందిన 14 మంది సివిల్ ఇన్స్పెక్టర్లు (సీఐలు) ఈ డీఎస్పీ ఉత్తర్వు అందుకున్నారు. విశాఖ రేంజ్ లో ఉన్న 1995 బ్యాచ్ కి చెందిన సీఐలకు పదోన్నతి లభించింది. వారిలో విశాఖ రేంజ్ నుంచి బి. నాగేశ్వరావు, ఎస్ హెచ్ విజయ్ ఆనంద్, కే. లక్ష్మణమూర్తి, కే. వెంకట్రావు ఉన్నారు.

## 65వ వార్డు బానోజీతోటలో బిజెపి సభ్యత్వం నమోదు

గాజువాక, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కుంజా రంజిత్ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే దేశ వ్యాప్తంగా రెండు కోట్ల మందికి పైగా సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. గాజువాకలో ఇదే స్ఫూర్తితో ఆయా వార్డు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అనురాగ్ సింగ్, వెంకట్, రామస్వామి,నాయుడు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సఫాయిమిత్ర సురక్ష శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు





విశాఖపట్నం,సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛత హి సేవ -2024 కార్యక్రమాలలో భాగంగా సఫాయిమిత్ర సురక్షా శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ స్వచ్ఛత హి సేవా 2024లో భాగంగా జీవీఎంసీ జోన్ 4 నందు 34వ వార్డు పరిధిలోని కొబ్బరి తోట లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తో కలసి సఫాయిమిత్ర సురక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు సఫాయిమిత్రా సురక్ష శిబిరం ఏర్పాటు చేయడమైనదని, ఈ శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనదని ,ఈ కార్యక్రమం అక్టోబర్ 5వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతోందన్నారు.అనంతరం ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా 2024లో భాగంగా సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఎన్.యు.హెచ్.ఎమ్ కన్సల్టెంట్ శశిభూషణ్, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, సఫాయిమిత్రా పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 28న 5వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం,సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలో గల వార్డు నెం 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది.28-09-2024, ఉదయం 11.00 లకు 5 వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించబడునని జోనల్ కమీషనరు ఆర్.జి.వి.క్రిష్ణ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,24,48,52, 54,55,56,57 మరియు 58, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.1 %ఉ% 2, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.02, త్రినాధపురం షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం.01, వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపంలకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్స్ లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్స్ హోకర్ మండలం, పల్లివీది రోడ్ సైడ్ మార్కెట్, జనతా కాలనీ (బుధవారం) వారం మార్కెట్, కంచరపాలెం రోడ్ సైడ్ మార్కెట్, తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్, అక్కయ్యపాలెం రోడ్ సైడ్ మార్కెట్ లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు గుత్తకిచ్చుటకు వేలం పాట జరుగును. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొన వలసిందిగా కోరడమైనదని, తదుపరి పూర్తి వివరాల కొరకు జోన్-5 (జ్ఞానాపురం) కార్యాలయము పని దినములలో పర్య వేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలియజేసారు.

## మేజర్ పంచాయతీ మాకవరపాలెంలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ శిరీష



మాకవరపాలెం,సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ మాకవరపాలెంలో డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ అల్లంపల్లి శిరీష పనులు ప్రారంభించారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ కాలనీ నుంచి పెద్ద గోరుచుకు వర్షపు నీరు ప్రవహించే విధంగా డ్రైనేజీ నిర్మాణం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాలనలో వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అన్నారు. కనీసం కాలువలు పూడిక తీసేందుకు పంచాయతీలో నిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీలు అద్వానంగా తయారయ్యాయి అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు మరి ముఖ్యంగా పంచాయతీలకు మంచి రోజులు వచ్చాయని శిరీష అన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రాష్ట్ర ప్రభుత్వం 998 కోట్ల రూపాయలు పంచాయతీలకు విడుదల చేయడం శుభపరిణామం అన్నారు. దీంతో ఒక్కసారిగా పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు మార్గం సుగమనం అయిందన్నారు. దీనిలో భాగంగా మాకు పరువు అంబేద్కర్ కాలనీ వర్షం పడితే చాలు కాలనీవాసులు నానా అవస్థలు పడుతుండేవారని సర్పంచ్ అన్నారు. దీనికి పరిష్కారంగా అంబేద్కర్ కాలనీ నీరు పెద్ద గోజుకు తరలించే విధంగా పూర్తిస్థాయి డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని శిరీష తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకటరమణ గ్రామీణ మంచి నీటిపారుదల ఇంజనీర్ శివ పంచాయతీ కార్యదర్శి బాల దొర వార్డ్ మెంబర్ గంజి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తేవాలి

ఆనందపురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



సేకరించిన చెత్త నుంచి సంపదను సృష్టించడానికి ఏర్పాటు చేసిన కేంద్రాలను వినియోగంలోకి తేవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ చెప్పారు. ఆయన బుధవారం మండలంలోని చందక, గొట్టిపల్లి, కుసులవాడ, ముకుందపురం, బోని తదితర పంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా చెత్త నుంచి సంపదను తయారుచేసే కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకరించిన చెత్తను తడి, పొడి గా వేరుచేసి తొట్టెలు లో వేయాలన్నారు. తడి వ్యర్థాలతో ఎరువులను తయారు చేయడానికి ఎంతో అవకాశం ఉందన్నారు. ఎరువులు నాణ్యతగా తయారు కావడానికి వానపాములను వినియోగించాలని చెప్పారు. ఇలా తయారైన ఎరువులను విక్రయించి పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని చెప్పారు. అలాగే కేంద్రాల ఆవరణలో విరివిగా మొక్కలను పెంచాలని చెబుతూ ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. అక్టోబర్ 2 నాటికి అన్ని గ్రామాలలో చెత్తా చెదారాలను తొలగించి పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో అడపా లవరాజు, ఈవోపి ఆర్డి కెల్లా రామారావు, ఆయా పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్న సమారాధన నిర్వహించిన జిల్లా ఎస్పీ



అనకాపల్లి, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏవో బి.శారద మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలో పాల్గొని సిబ్బందికి అన్న సమారాధన ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన లో జిల్లా ఎస్పీ స్వయంగా సిబ్బందికి వడ్డించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ వెంకట చిట్టి, ఎస్.బి., డీ.సీ.ఆర్.బీ., పోలీస్ కంట్రోల్ రూం, ఐ.టీ కోర్ టీం మరియు సూపరింటెండెంట్ లు కుమార్, నిర్మల, వరలక్ష్మి, కార్యాలయ యూనియన్ ప్రెసిడెంట్ అప్పలరాజు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ముంపు నష్టపరిహారం ప్రతి రైతుకీ చెల్లించాలి : సిపిఎం

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త




పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వరద ముంపు నష్టపరిహారం మండలంలోని ప్రతి రైతుకు చెల్లించాలని,సిపిఎం జిల్లా నాయకులు పూనెం.సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవన్ లో, ఆ పార్టీ మండల నాయకులు పంకు.సత్తిబాబు అధ్యక్షతన పార్టీ మండల విస్తృత సమావేశం జరిగింది. సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు.పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు చెల్లించాల్సిన భూ నష్టపరిహారం,ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి చెల్లించక, పునరావాస కాలనీలకు తరలించకుండానే, మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండటం దారుణమన్నారు. ఫలితంగా ఏడాదికి రెండు సార్లు ముంపు ప్రాంత రైతులు పంటలను కోల్పోతున్నారన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చినప్పుడు, అవి పోలవరం ప్రాజక్ట్ ముంపులోవి అని సాకులు చెప్పటం విచారకరమన్నారు. తక్షణమే ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో సర్వేలు చేపించి, రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అదే విధంగా వరదలకు ఇళ్ళు నీట మునిగిన ప్రజలకు విజయవాడ తరహాలో రూ.25.వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో ఎంపిపి కారం. లక్ష్మి, సర్పంచ్ లు పులి. సంతోష్ కుమార్, వెట్టి. లక్ష్మి, పూనెం సరోజిని, ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, సున్నం రాజులు మండల నాయకులు కారం. సుందరయ్య, తోడం. రాజు, కదల. కొండారెడ్డి, వడ్లాది. రమేష్, తుర్రం. బాబురావు, సున్నం. పార్వతి, పోడియం. శ్రీరామ్మూర్తి, పులి. బొజ్జి, కారం.సత్తిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడి అన్నసంతర్పణ



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

మండలంలోని అరకు సంతబయాలు గ్రామం లో ఘనంగా గణనాథుడి యొక్క వేడుకలను పురస్కరించుకొని అరకు సంత భయాలలో ఘనంగా పోతురాజు యూత్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు సంత బయలు గ్రామంలో బుధవారం అనేకమంది భక్తులు పాల్గొని అన్నసంతర్పణను ప్రతి ఒక్క భక్తులు పుచ్చుకున్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న అనేకమంది గణనాథుడి యొక్క భక్తులు పోతురాజు యూత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..




**గుంట సీమ సర్పంచ్ నాగేష్.**

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఐసిడిఎస్ సిడిపిఓ నీలిమ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పౌష్టిక మహోత్సవాలు మండల వ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గుంటసీమ పంచాయతీ కేంద్రంలో, జకర గూడ గ్రామాలలో పౌష్టిక మహోత్సవాలు బుధవారం జరగాయి . అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. అలాగే బాలింతలతో పాటు చలింతలు కూడా పౌష్టికాహారం భుజించాలని అని చెప్పారు. రాతియుగం కాలం పోయి నేటి కంప్యూటర్ యుగంలో బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగమణి, శిరీష , అంగన్వాడి టీచర్లు,గ్రామస్తులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

**- విశాఖ నార్త్ ఏసిపిగా అప్పలరాజు బాధ్యతలు స్వీకరణ**



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

విశాఖ నగర నార్త్ ఏసీపీగా ఎస్.అప్పలరాజు బాధ్యతలు చేపట్టారు .. వెయిటింగ్ లో ఉన్న అప్పలరాజు బదిలీపై విశాఖ నార్త్ డివిజన్ కు వచ్చారు. బుధవారం మధురవాడ ,పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పైన ఉన్న నార్త్ ఏసీపి కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం నార్త్ డివిజన్ లోని పలువురు అధికారులు ఏసీపీని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు .. ..గతంలో అప్పలరాజు విశాఖలో పలు కీలక పోలీస్ స్టేషన్లలో సీఐగా విధులు నిర్వహించారు.తర్వాత ఇంటిలిజెన్స్,అనకాపల్లి డీఎస్పీగా పనిచేశారు..మొన్నటి వరకు నార్త్ ఏసిపి గా ఉన్న సునీల్ కుమార్ ను హెడ్ క్వార్టర్స్ కు రిపోర్ట్ చేయగా నూతన ఏసిపి గా అప్పలరాజు బాధ్యతలు చేపట్టారు.

## ఏరియా ఆస్పత్రే నా మానస పుత్రిక.... స్పీకర్ అయ్యన్నపాత్రుడు...

**కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో సందర్శన..**

నర్సీపట్నం సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



ఏరియా ఆస్పత్రే నా మానస పుత్రిక. దీన్ని చెడగొట్టేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదు, అంటూ భావోద్వేగంతో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు , కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఆస్పత్రిలో రోగులకు సేవ చేయడం వైద్యులకు దేవుడిచ్చిన వరమని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే, నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావడం తన లక్ష్యమని పేర్కొన్నారు.తన హాయాంలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి, లిఫ్ట్, మొబైల్ బ్లడ్ బ్యాంక్, ఆర్థోపెడిక్ ఎక్స్-రే, డయాలసిస్ యూనిట్ తదితర విషయాలపై వివరించారు. ఐదు సంవత్సరాల కాలంలో ఆస్పత్రి నుంచి 6,000 మంది గర్భిణీ మహిళలను ప్రవేట్ హాస్పిటలకు పంపారని అన్నారు.2018లో ప్రతిరోజు 500 డెలివరీలు జరిగేవి, ఇప్పుడు ఎంత జరుగుతున్నాయని ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నీలవేణిని ప్రశ్నించారు. కొత్త ఎమ్మెల్యే ఇంకా ప్రమాణ స్వీకారం చేసి మూడు నెలలైనా కమిటీ వేయకపోవడంపై కూడా ప్రశ్నించారు.ప్రైవేటు ఆస్పత్రులకు రోగులను పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మొబైల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా గత ఐదు సంవత్సరాల కాలంలో ఎన్ని యూనిట్ల రక్తం సేకరించారో తెలియజేయాలని కోరారు. ఆస్పత్రి సిబ్బంది డబ్బులు వసూలు ఆరోపణలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.స్వల్పసేవల నిర్వహణలో లోపాలపై శ్రద్ధ వహించాలని, ప్రైవేటు ఆంబులెన్స్ లకు ప్రత్యేక ధర నిర్ణయించాలని సూచించారు. ఆయుష్ హాస్పిటల్ పూర్తయి ఐదు సంవత్సరాలు అవుతున్న నిరుపయోగంగా ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. హాస్పటల్ శాస్త్ర చికిత్స కు కావలసిన పరికరాలు మరియు మరొక ఆరో వాటర్ ప్లాంట్ హాస్పటల్ కు సమకూర్చుతానని స్పీకర్ తెలిపారు.కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ, ఆస్పత్రికి కొత్త అంబులెన్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా, స్నేక్ బైట్ కేసును ఎందుకు ప్రైవేటు ఆస్పత్రికి పంపారో విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డీసీహెచ్ ఎస్ శంకర్ ప్రసాద్, ఆర్డీవో జయరాం,మునిసిపల్ కమిషనర్ సురేంద్ర,మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, అక్షయపాత్ర అధ్యక్షురాలు చింతకాయల పద్మావతి,అధికారులు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు..

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా అన్న క్యాంటిన్ ప్రారంభోత్సవం



నర్సీపట్నం సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రారంభించారు.ఈ అన్న క్యాంటిన్ నిర్వహణ బాధ్యతలు హరేరామ హరికృష్ణ సంస్థ చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం హయాంలోనే అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయబడినవి, అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ క్యాంటిన్లను నిలిపివేసింది. గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు నిలిపివేయడంతో స్వంత నిధులతోనే అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో చింతకాయల పద్మవతి, రెండు రూపాయలకే అన్న క్యాంటిన్ నిర్వహించారన్నారు.ప్రతి నియోజకవర్గంలో పేదవారి కోసం అన్న క్యాంటిన్లు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ క్యాంటిన్లు పేదవారి కోసం ప్రత్యేకంగా నిర్వహించబడుతున్నాయని, ప్రతి రోజు ఉదయం టిఫిన్ మరియు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామని అన్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సతీమణి పద్మావతి, కోడలు దివ్యరాజేష్, జిల్లా కలెక్టర్లతో కలిసి అన్నా క్యాంటీన్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యన్న సతీమణి చింతకాయల పద్మవతి, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర, జడ్పిటిసి రమణమ్మ ఆర్డీవో జయరామ్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన జనావాణి కార్యక్రమానికి పెరుగుతున్న ఆదరణ..

నక్కపల్లి, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



ప్రజాసమస్యల పరిష్కారంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలకి అత్యంత చేరువుగా గత ఏడు రోజులుగా జరుగుతున్న జనసేన పార్టీ జనవాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఆదరణ లభిస్తుంది. నియోజవర్గంలో అనేక ప్రాంతాలనుంచి సమస్యలతో పెద్దలు, మహిళలు జనవాణిలో పాల్గొని వారి సమస్యలను వివరించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు మాట్లాడుతూ పక్క నియోజకవర్గాల నుంచి కూడా అర్జీలు రావటం విశేషం అని అన్నారు. అర్జీలు అందుకున్న వారిలో జనసేన పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పాము గణేష్, యలమంచిలి చంద్రావు, రాయవరం మండల సంయుక్త కార్యదర్శి ఎస్కే రంగనాథ్, జగన్నాథరావు, జగన్, పినపాత్రుని సతీష్, మహేష్, కొండబాబు, ప్రసన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు గుడ్లు,చిక్కీల పంపిణీ



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

వి.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు కోడి గుడ్లు,పల్లి చక్కిలను, బుధవారం ప్రధానోపాధ్యాయులు చిచ్చడి బాబురావు, విద్యా కమిటి చైర్మన్ ముత్యాల శంకర్రావుల సమక్షంలో పంపిణీ చేశారు. గోదావరి వరదల సమయంలో పాఠశాలలు కొద్ది రోజులపాటు మూతపడ్డ విషయం విధితమే. ఆ రోజులకు గాను విద్యార్దులకు అందించాల్సి ఉన్న గుడ్లు, చక్కీలను ఇప్పుడు అందించారు. కార్యక్రమంలో విద్యా కమిటి వైస్ చైర్మన్ వినోదలక్ష్మి, కమిటీ సభ్యులు మోదుగు వెంకన్నబాబు, పెట్ట శివ, ఎ.ప్రసాద్, ముత్యాల.సీతామహాలక్ష్మి, పి.స్వర్ణలత, కడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జ్ఞాపికల అందజేత



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

అరుకు పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాదిలో పది పరీక్షల్లో ప్రతిభను కనబరిచి విద్యార్థినిలకు యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్టు డైరెక్టర్ నీలి నారాయణ నగదు బహుమతితోపాటు జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలలో అత్యదిక మార్కులు తెచ్చుకున్న ముగ్గురు విద్యార్థినిలకు అభినందించారు. పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం చేయూత అందిస్తోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని చెప్పారు. పాఠశాల స్థాయిలోనే ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధ్యాయులకు, బడికి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్, పీఆర్టీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గెన్ను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతూరు ఐ టీ డి ఏ లో బాల్య వివాహాలపై రివ్యూ



చింతూరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వభరత్ ఆధ్వర్యంలో బుధవారం డివిజనల్ స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీ రివ్యూ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియపరిచేలాగా అవగాహన సమావేశాలు నిర్వహించాలని సంబధిత అధికారులను అదేశించారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్ధాలను గురించి తెలియజెయాలని, ప్రతి శాఖ వారి యొక్క భాగస్వామ్యం ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలు చేసి ప్రతి ఒక్కరికి విషయము తెలియజేయాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం అండ్ హెచ్ ఒ పుల్లయ్య మాట్లాడుతూ ఐసిడిఎస్,హెల్త్ సహకారంతో గ్రామాల్లో అవగాహన మెరుగుపడిందని దీనివలన 18 సంవత్సరాలు లోపు జరిగే వివాహాల సంఖ్య తగ్గిందని, ఐటిడిఏ పిఓకు తెలియజేసినారు మరియు ప్రతి గ్రామంలోనూ ఆశ అంగన్వాడీ కార్యకర్తలతో గృహ సందర్శన జరిపిస్తూ ఈ వివాహాలు పట్ల అవగాహన ను పెంచుతున్నామని తెలియజేసినారు. వెలుగు ఏపీఎం మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ జరిగే వివో మీటింగ్ నందు ఈ బాల్య వివాహాలు గురించి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ డిపార్మెంట్ వారు కూడా వచ్చి పాల్గొని వారికి అవగాహన కల్పిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని ఐటిడిఏ పిఓకు తెలియజేసినారు. చింతూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీమతి విజయ గౌరీ,కార్యక్రమంలో ఏపీఓ సుజాత,ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ నుంచి దుర్గాప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కుమార్,ప్రియాంక,సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## వినాయక గుడిలో భారీ అన్న సంతర్పణ



కొయ్యూరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలోని వినాయక గర్భగుడిలో బుధవారం భారీ ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి గ్రామం నుండే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా గురువారం భారీ ఎత్తున వినాయక నిమజ్జన ఊరేగింపు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు అనిశెట్టి రమణ, ఫోటోలు బుజ్జి, గూడెపు శేషు, చింతల సుబ్రహ్మణ్యం, చిన్ని, బగ్గు దుర్గాప్రసాద్, అనిశెట్టి జనార్ధన్, గల్లా రాజా, గల్లా హరీష్ తదితరులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి తోటి ఉపాధ్యాయుల ఘన సన్మానం

**భావితరాల భవిష్యత్తుకై శ్రమించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నాం : ఉత్తమ ఉపాధ్యాయుడు కామేశ్వరరావు**

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



మండలంలో జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు గ్రహీత అద్దరవీధి ప్రధాన ఉపాధ్యాయులు ముక్కలి కామేశ్వరరావు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందడం మండలానికే గర్వకారణమని జీకేవీది మండల తోటి ఉపాధ్యాయులన్నారు. బుధవారం ఉపాధ్యాయ బృందంతో ఘనంగా కార్యక్రమం ఏర్పాటు చేసి దుస్సాలువతో సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందడం బండలానికే గర్వకారణమని కామేశ్వరరావు మాస్టారు సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కామేశ్వరరావు మాస్టారు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకై శ్రమించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని కలెక్టర్ల చేతుల మీదుగా మూడవసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకమని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో జీకేవీది బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పల్లవి,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ఏక్యుజె విద్యార్థులు శ్రమదానం



ఆనందపురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

మండలంలోని గుడిలోవలో ఉన్న ఏక్యూజె కళాశాల విద్యార్థులు వేములవలస పుల మార్కెట్ లో శ్రమదానం చేసారు. స్వచ్ఛత హే సేవా కార్యక్రమం లో భాగంగా జాతీయ సేవా పథకం విద్యార్దులు మార్కెట్ లోని చెత్తా చెదరాలను తొలగించారు. ఎన్ ఎస్ ఎస్ పిఓ పవన్ కుమార్, సుమారు 60 మంది విద్యార్దులు పాల్గొన్నారు.




## జీవీఎంసీ జోనల్ కమిషనర్ల బదిలీలు

విశాఖపట్నం,సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో పలువురు జోనల్ కమిషనర్లకు బదిలీ అయ్యింది. ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. మధురవాడ (జోన్-2) జోనల్ కమిషనర్‌గా జి.శైలజావల్లి వుండగా ఈమె స్థానంలో పి.సింహాచలంని నియమించారు. భీమిలి (జోన్-1) జోనల్ కమిషనర్‌గా కె.కనకమహలక్ష్మీ ఉండగా ఈమె స్థానంలో పి.ప్రేమ ప్రసన్నను, జోన్ - 3 జోనల్ కమిషనర్ గా జె.విజయలక్ష్మి ఉండగా ఈమె స్థానంలో కె.శివప్రసాద్ ను, జోన్ - 4 లో కమిషనర్ గా బిహెచ్.సంతోష్ కుమారి ఉండగా అతని స్థానంలో ఎమ్.మల్లయ్యనాయుడిని , జోన్ - 5 లో కమిషనర్ గా ఉన్న ఆర్.జి.వి .కృష్ణ ఉండగా అతని స్థానంలో బి.రామును, జోన్- 6 లో కమిషనర్ గా ఉన్న బి.సన్యాసినాయుడు స్థానంలో బి.ఆర్.ఎస్.శేషాద్రి లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పూర్తి స్థాయిలో రాజకీయాలకు చోటు లేకుండా బదిలీలు చేపట్టడం జరిగిందని తెలుస్తోంది...


## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు రక్షణ టోపీలు పంపిణీ

మాకవరపాలెం,సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీల పాలనలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సర్పంచ్ వబ్బల రెడ్డి వెంకటరమణ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బూరుగుపాలెం పంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని చెత్తాచెదారం ఊడ్చే కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులతో కలిపి ఉద్యోగుల ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు బూరుగుపాలెం సర్పంచ్ వెంకటరమణ ప్రత్యేక దుస్తులు రక్షణ టోపీలను( హెల్మెట్స్ ) కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుల చేస్తున్న సేవలకు వెలకట్టలేమన్నారు. ప్రస్తుత వర్షాకాలం కావడంతో మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి వస్తుంది అన్నారు. కార్మికులు వేతనం కోసం కాకుండా బాధ్యతతో పనిచేయడం వల్లనే ప్రజలు రోగాలు బారిన పడకుండా రక్షణ రక్షణ కలుగుతుందని సర్పంచ్ వెంకటరమణ కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగరాజు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రుల మహోత్సవాలకు రాట ప్రారంభోత్సవం




భీమునిపట్నం సెప్టెంబర్, 18 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం తగరపువలస జీవీఎంసీ 1వ వార్డ్ రావులమ్మ థియేటర్ ప్రక్కన మెయిన్ రోడ్ లో శ్రీశ్రీ ఎల్లారమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవ రాట కార్యక్రమం స్థానిక పెద్దలు గరే చంద్రమౌళి దంపతుల చేతుల మీదుగా బుధవారం ఉదయం 10:30 గంటలకు ఉత్సవ రాట పూజా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద పాల్గొన్నారు సదానంద మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తాం అమ్మ వారి ఆశీస్సులతో పెద్దలు మా కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా కోరుచున్నాను ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు భోగాపురపు గోవింద్, కృష్ణ ,వెంపాడు శ్రీనివాస్ రెడ్డి, వినోద్ కుమార్, రామ్ గోపాల్, పిల్లా సాయికుమార్, గిడుతూరి చిరంజీవి, శీలా నవీన్. వెంపాడు జనార్దన్ రెడ్డి, కటారి సునీల్ ,చిట్టిబాబు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయస్వామి ఆలయానికి జమాల్ ఖాన్ బియ్యం వితరణ

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



మండలంలోని ఉమ్మిడివరం గ్రామంలో గల అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి, బుధవారం చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ బియ్యం వితరణగా అందించారు. సంబంధిత ఆలయం వద్ద ప్రతిష్టించి ఉన్న విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం జరుగనుంది. అన్నదానానికి గాను ఖాన్ బియ్యం అందించి, సర్వమతాలొక్కటే నని తన భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సయ్యద్.సర్ప రాజ్, ముత్యాల రామారావు, బొర్రా.నరసింహ రావు, ఆచంట శ్రీను, ముత్యాల.మల్లికార్జున రావు, ముత్యాల.సిద్దు, శంకర్, రాజు, చక్రపాణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసికి ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ పరామర్శ



కొయ్యూరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ప్రస్తుతం విశాఖలోని ఆయుష్మాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జడ్పిటిసి వారా నూకరాజును ఆంధ్ర మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. పసుపులేటి లక్ష్మణరావు బుధవారం నేరుగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నూకరాజు ఆరోగ్య పరిస్థితి, అతనికి అందుతున్న వైద్య చికిత్స తదితర వివరాలను ఆరా తీశారు. వ్యాధి నయమై త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు అపోలో ఉద్యోగి గసాడి బాబురావు పాల్గొని జడ్పిటిసి నూకరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్‌షాపులు

గొలుగొండ సెప్టెంబర్, 18 ప్రభాతవార్త

కృష్ణాదేవిపేట పరిసర గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. గ్రామంలో నాలుగు నుంచి ఐదు బెల్ట్ షాపులు, పెద్ద గ్రామాల్లో అయితే 10 ఆ పైన బెల్ట్ షాపులు ఉన్నాయి. మద్యం బాబులకు గ్రామం దాటకుండానే మత్తెక్కించే కార్యక్రమం జోరుగా సాగుతుంది. అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో బెల్ట్ షాప్ లు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. . ఏ. ఎల్ పురం, కృష్ణా దేవి పేట, నాగపురం, కొంగ సింగి, లింగంపేట, చోద్యం, గాదంపాలెం,లింగం దొరపాలెం పంచాయతీలతోపాటు అనుబంధ గ్రామాల్లో కూడా బెల్ట్ షాపులు జోరందుకున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి బెల్ట్ షాపుల్లో విక్రయాలు సాగుతున్నాయి. బెల్ట్ షాప్ లో అయితే సమయపాలన లేకుండా మద్యం దొరుకుతుండడంతో మందుబాబులకు మత్తు దిగటం లేదు. ఇక అధికారుల ఈ విషయంపై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. అరికట్టి గ్రామాల్లో మద్యం విక్రయాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## బిట్రగండలో స్వేచ్ఛత హి సేవ

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 18, ప్రభాతవార్త




మండలంలోని కొల్లాపుట్టు పంచాయితీ పరిధిగల బిట్రగండ, సోవ్వా గ్రామాల్లో బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ పి.రామ్మూర్తి,సెక్రటరీరాజ్ కుమార్, సోవ్వా పంచాయతీ కార్యదర్శి వంతల సద్దు ఆధ్వర్యంలో గ్రామస్తులతో స్వేచ్ఛతహి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2 వరకు స్వేచ్ఛతాహి సేవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అనంతరం బ్యానర్ పట్టుకుని గ్రామంలో ర్యాలీ చేస్తూ గడపగడపకు సందర్శిస్తూ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్త తులమ్మ, అంగన్వాడి కార్యకర్త అప్పలమ్మ, వార్డు సభ్యుడు సుందర్, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ కస్తూరి కావ్య ,సోవ్వా గ్రామ సచివాలయం సిబ్బంది రాములమ్మ, సంగీత, టీచర్ అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మలేరియా వ్యాధి తీవ్రత తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు : 28 డెంగ్యూ కేసులు

**5 లక్షల,75 వేల దోమ తెరలు పంపిణీకి చర్యలు:**

**డిప్యూటేషన్ పై ఏజెన్సీకి సిబ్బంది: అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా:**


పాడేరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా మలేరియా ఎండమిక్ ప్రాంతము మరియు విశాఖపట్నం జిల్లాలో గిరిజన ప్రాంతం, తూర్పుగోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం తో గిరిజన జనాభా కలిగి ఏర్పడిందని. మలేరియా వ్యాధి వ్యాప్తికి అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఎక్కువగా ఉండటం వలన మలేరియా వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంటుందనీ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా పేర్కొన్నారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రుతుపవనాలు ఆధారంగా మే నెల నుండి అక్టోబర్ వరకు మలేరియా వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది అలాగే డెంగ్యూ వ్యాధి తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ మండల కేంద్రాలు పాడేరు, అరకు, చింతపల్లి, రంపచోడవరం ప్రాంతాలలో కేసులు నమోదవుతున్నాయన్నారు. మలేరియా కేసులు 2024 సంవత్సరంలో సెప్టెంబర్ 8 వరకు 2534 నమోదు కాగా 2023 సంవత్సరం ఇదే కాలానికి 2984 కేసులు నమోదయ్యాయన్నారు.అలాగే డెంగ్యూ కేసులు 2024 సంవత్సరంలో 28 కేసులు నమోదు కాక 2023 సంవత్సరంలో ఇదే సమయంలో 114 కేసులు నమోదు అయ్యాయన్నారు. మలేరియా నియంత్రణలో భాగంగా మలేరియా ఉధృతి ఉన్న పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు హాట్ స్పాట్ గా గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని డీ ఎం అండ్ హెచ్ ఓ జామాల్ భాషా తెలిపారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్లు, లేబరేటరీల లో మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు చేసి చికిత్స మరియు నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష తెలిపారు.


## భర్తపై అనుమానంతో గొడవపడి వివాహిత ఆత్మహత్య..

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



భర్త పై అనుమానంతో గొడవపడి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కంచరపాలెం పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక రెడ్డి కంచరపాలెంలో నివాసముంటున్న దేవాది కుసుమ(35)కు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఇంటి సమీపంలోని లాండ్రీ షాపు నడుపుతూ ఉంటారు. అయితే తరచూ భర్త పై అనుమానంతో భార్య కుసుమ గొడవ పడుతూ ఉంటుందని కుటుంబ సభ్యులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి భర్తతో గొడవపడిన అనంతరం కుటుంబ సభ్యులు నిద్రకు ఉపక్రమించగా బుధవారం తెల్లవారుజామున బెడ్ రూమ్ లోని ఫ్యానుకు ఉరి వేసుకొని కుసుమ ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. మృతురాలి సోదరుడు అప్పలరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ వానపల్లి రామారావు నేతృతంలో కంచరపాలెం అదనపు ఎస్ఐ ఆదిరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 93 కేజీల లడ్డు 23,516కు పాడిన మిన్నా నాయక్, కోడా సురేష్ కుమార్




పాడేరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని పాడేరు మండలం మండల కేంద్ర మండల కేంద్రం గుడివాడ గ్రామంలో వినాయక మండపం దగ్గర జరిగిన లడ్డూ వేలం పాటలో మిన్నా నాయక్, కోడా వెంకట సురేష్ కుమార్ లు పాల్గొని వినాయకుడిణ్ణి లడ్డును 23,516 రూపాయలకు పాట పాడి సొంతం చేసుకున్నారు. బుధవారం గుడివాడ సావడి నందుఉన్నవినాయకుడి విగ్రహాన్నిఅంగరంగ వైభవంగా అందరంగా వైభవంగా పాడేరు పురవీధుల్లో పాడేరు పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరిపి అనుపు ఉత్సవం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.

## తుంగ్లాంలో ఘనంగా అన్నసమారాధన

గాజువాక, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ తుంగలాం గ్రామంలో శ్రీ విజయ రాఘవ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వినాయక నవరాత్రులు సందర్భంగా బుధవారం అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై పోరాడుతా, సాధిస్తా...!

**గోధుమలంక గిరిజనులకు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు హామీ - బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

కొయ్యూరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

గిరిజన గ్రామాలలో ఏ కష్టం వచ్చినా, వెంటనే స్పందించి తన వంతు సాయం అందించడమే కాక, వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేసి, సాధిస్తానని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. ఇటీవల మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ, గోధుమ లంక గ్రామానికి చెందిన బాలిక పాంగి హిందూజ (11) కాలువదాటుతూ, కాలువలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయమై బుధవారం గోధుమ లంక గ్రామాన్ని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సందర్శించి, బాధిత కుటుంబీకులను ఓదార్చారు. అంతేగాక ఆ గ్రామ గిరిజనులతో మాట్లాడుతూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోధుమ లంక గ్రామానికి రోడ్డు నిర్మాణంతోపాటు, కాలువపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామం గిరిజన గ్రామాలలోని సమస్యలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానన్నారు. బాధిత కుటుంబానికి తనవంతుగా ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, తాత్కాలిక ఇల్లు నిర్మాణం కొరకు తన సొంత నిధులతో రేకులు అందిస్తానని, ఇక ప్రభుత్వం ద్వారా పక్కా ఇల్లు నిర్మాణానికి తన వంతు ఒత్తిడి చేస్తానన్నారు. ఇంత ఆధునిక యుగంలో కూడా ఎస్టీ గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం తనను ఎంతగానో బాధిస్తోందన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని గిరిజన గ్రామాల అభివృద్ధికి వినియోగిస్తానన్నారు. అలాగే పోతల పాలెం, వంతమర్రి పాఠశాలలను సందర్శించిన ఆయన, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఆ భవనాల స్థానే నూతన భవనాల నిర్మాణానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. అర్హతగల విన్నతి, స్పందించడానికి వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైసిపి మండలాధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, వైసిపి నేతలు గాడి సత్యనారాయణ జైతి రాజులమ్మ, బిడిజన అప్పారావు, బండి సుధాకర్, మునిలి నాయుడు, పొట్టిక పోతురాజు, సుమర్ల సూరిబాబు, ధూపం శ్రీను, సాగిన సంజీవ్, సమిరెడ్డి కృప, కునిశెట్టి మల్లికార్జున్, వంతల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

చింతూరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతూరు ఏరియా ఆసుపత్రిలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పరిసర శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణతో పాటు ఆసుపత్రి పరిసరాలలో ఉన్న చెత్తా చెదారం, చిన్న చిన్న పొదలను తొలగించడం జరిగింది. అనంతరం స్వచ్ఛ భారత్ పై వైద్య సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2గాంధీ జయంతి వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛ భారత్ పై ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి వైద్యులు డా.కౌశిక్, డా.హర్ష, డా. జ్యోత్స్న ప్రియ, హెడ్ నర్స్ కుమారి, సిబ్బంది రామశేఖర్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భలే సింప్లిసిటీ.. అందుకే అతనికంత క్రెడిబిలిటీ...!

**కాలినడకన గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు**

కొయ్యూరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



సింప్లిసిటీగా వ్యవహరిస్తూ, ప్రజలతో మమేకమవుతున్నందుకే ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు అంత క్రెడిబిలిటీ సొంతం అయిందంటూ పలువురు కొనియాడుతున్నారు. తను ఒక ఎమ్మెల్యేనన్న దర్పాన్ని పక్కన పెట్టి, ఎటువంటి ఆర్భాటం లేకుండా వీలైతే బైక్ పై, అదికూడా వీలుకాకపోతే కాలినడకన బుధవారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మండలంలోని మారుమూల భూదరాళ్ల పంచాయతి గ్రామాలలో పర్యటించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇటీవల గోధుమ లంక గ్రామానికి చెందిన పాంగి హిందూజ అనే గిరిజన బాలిక కాలువలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. దీనితో బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు దారిలో ప్రతి గ్రామంలో ఆగుతూ, ఎదురుపడిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అంతేగాక తన వాహనం కాలువ దాటే వీలులేకపోవడంతో, తన దిగి కాలినడకన వాగు దాటి, అటుపై ఓ ద్విచక్ర వాహనంపై గోధుమలంక చేరుకున్నారు. గ్రామంలో కూడా గిరిజనులతో మాట్లాడే సమయంలో ఎటువంటి ధర్పం ప్రదర్శించకుండా సామాన్యుడిలా గిరిజనులతో కలిసి పోయారు. ఎమ్మెల్యే తీరును చూసిన వారు అభినందించకుండా ఉండలేకపోయారు. అతని సింప్లిసిటీ మూలంగా అతనికి దక్కిన క్రెడిబిలిటీ వలే ఎన్నికల్లో అతనికి 19,800 ఓట్ల అధిక్యంతో గెలిపించిందని కొనియాడటం కనిపించింది.

## “ఇంటర్నేషనల్ పీస్ పోస్టర్ - 2024” పెయింటింగ్ పోటీలు

గాజువాక, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా గాజువాక లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ పీస్ పోస్టర్ కాంటెస్ట్2024 ను తేదీ 21 శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్నట్లు బుధవారం నిర్వాహకులు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. ఎల్లలు లేని ప్రపంచ శాంతి కొరకు అనే అంశం పై పెయింటింగ్ పోటీలు జరుగుతాయని ఒక్కొక్క పాఠశాల నుండి ఆసక్తి ఉన్న బాలికలు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. రెండు రోజులు ముందు పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని,11 సం,, లు నుండి 13 సం,, లు ఉన్న బాలబాలికలు 6,7,8 తరగతులు చదువుతున్న బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. పోటీలు అనంతరం బహుమతుల ప్రధానం జరుగుతుందని,ఈ చిత్రలేఖనం పోటీకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని తెలిపారు. మరిన్ని వివరాలకు - సెల్ నెంబర్-9989087875 ను సంప్రదించాలని లైన్స్ ఇంటర్నేషనల్ ,గాజువాక లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సత్యాల కోటేశ్వరరావు తెలియజేశారు.

## పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి..

పాడేరు, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక స్థలాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక మండలి చైర్మన్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న తరహా నుండి పెద్ద తరహా వరకు వివిధ ప్రాజెక్టులకు సంబంధించి డిపిఆర్ తయారు చేయాలని, అందులో వచ్చే ఆదాయం, ఖర్చుల వివరాలు, రవాణా, ఆతిధ్యం, వసతి తదితర వివరాలు పొందుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో మండలి సభ్యులు సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస ఫాణి, జిల్లా టూరిజం అధికారి జి. దాసు, జిల్లా పంచాయతి అధికారి టి. కొండల రావు, జిల్లా అటవీ అధికారి వినోద్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రశాంత్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ లు డివిఆర్ఎం రాజు, వేణుగోపాల్, పంచాయతి రాజ్ ఇఇ కొండయ్య పడాల్, డిపిఆర్ఓ పి.గోవింద రాజులు, అడ్వంచర్ అసోశియేసన్ ప్రతినిధి జస్టిన్, స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రతన్ రాజు, మ్యూజియం క్యూరేటర్ మురళి, పలువురు తహసిల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ రాముని హత్య చేసిన నలుగురు అరెస్ట్

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

కార్పెంటర్ రాముని హత్య చేసిన నలుగురుని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. బాపూజీ కొండ, రంగరీజువీధి ప్రాంతానికి చెందిన భరణికా రాము వడ్రంగి పనులు చేస్తూ జీవనం కేవలం సాగిస్తున్నారు. వీరికి కి ఇద్దరు కుమార్తెలు. రాజేష్ అనే వ్యక్తి రాముతో కలిసి కార్పెంటర్ పనులు చేస్తుంటాడు. రాజేష్ రాము వారి వ్యాపారంలో తరచూ గొడవలు పడుతూ తరచూ ఒకరినొకరు దూషించుకునేవారు. ఈ తరుణంలో రాజేష్ తన భర్తను చంపేస్తానని హెచ్చరించినట్టు పోలీసులు తెలిపారు. మామ కుంచయ్య కారణంగా రాము సోదరి చనిపోవడంతో, ఆమె భర్త కుంచయ్యలతో కూడా రాముకి గొడవలు జరిగాయని పేర్కొన్నారు. వారం రోజుల క్రితం రాము కొత్త రోడ్‌లోని దీప్తి రెస్టారెంట్ బార్‌లో మద్యం సేవిస్తుండగా, రాజేష్ స్నేహితుడు సతీష్ అక్కడికి వచ్చి గొడవపడి అతని తలపై బీరు బాటిల్‌తో కొట్టాడు. దీంతో రాముకి గాయాలయ్యాయి కాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదు. తర్వాత రాము, సతీష్ ఇంటికి వెళ్లి గొడవ పడగా, అప్పుడే రాముని చంపేస్తానని భార్య భరణికా మహేశ్వరి యోచన దేవి తెలిపారు. అలాగే నిందితులు కుంచయ్య, సతీష్, రాజేష్‌లు సన్నిహితంగా మెలిగేవారని, ఇది గమనించిన రాము తనకు వ్యతిరేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నాడని భావించి తన తనతో చెప్పినట్లు ఫిర్యాదులో ఆమె పేర్కొంది. దీనికి సంబంధించి ఈ నెల 16న సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో కుంచయ్య తన భర్తను గణేష్ విగ్రహాల నిమజ్జనానికి వెళ్లాలని పిలిస్తే వెళ్లాడని చెప్పారు. అదే రోజు అర్ధరాత్రి దాటిన తన భర్త రాకపోవడంతో, రాము సెల్ ఫోన్ కి కాల్ చేయగా గాయాలతో భర్త కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడని తెలుసుకుని వెంటనే కేజీహెచ్‌కు వెళ్లానని తెలిపారు. రాము, కుంచయ్య బైక్‌పై అఫీషియల్ కాలనీ ఫస్ట్‌లైన్‌కు వెళ్లగా రాజేష్, సతీష్, అప్పన్న మరో బైక్‌పై వెళ్లారు. వారిలో రాజేష్, సతీష్ కత్తులు తీసి రాము మెడ, ముఖం, శరీరంపై ఇతర భాగాలపై దాడి చేశారు. విచక్షణారహితంగా కత్తులతో దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలైన రాముని అతని స్నేహితులు హరి, చిన్ని తదితరులు కేజీహెచ్‌కు తీసుకోని వెళ్ళగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటాక రాము మృతి చెందాడు. రాజేష్, సతీష్, అప్పన్న, కుంచయ్య పథకం వేసి రాముని హత్య చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు పై నలుగురిని వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ భాస్కరరావు నేతృత్వంలో వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలకు ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలు అందజేత

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి మండల పరిషత్ పాఠశాలకు బుధవారం జనసేన నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల చిత్ర పటాలను ప్రధానోపాధ్యాయులు మల్లేష్ చేతుల మీదుగా అందించారు. జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ చిన్నారులకు నోట్ పుస్తకాలు,పెన్నులను పంపిణీ చేసి,ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యాదర్శులు బాగుల.అంజనరావు, పెట్టా.నాగేంద్ర బాబు (శ్రీరామగిరి పంచాయతీ ఇంచార్జ్ ), పరాంకుశం.మణికంఠ, కోట్ల.రాజిరెడ్డి, కొవ్వాసి.జలకృష్ణ, నాల్లారపు.పోసి బాబు, టిడిపి నాయకులు నాల్లారపు.సత్యనారాయణ, ముత్యాల.పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను గ్రీన్ సిటీగా మార్చటమే ప్రధాన లక్ష్యం

**(విశాఖపట్నం - ప్రభాత వార్త)**: విశాఖను గ్రీన్ సిటీగా మార్చడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని మెట్రోపాలిటన్ కమీషనర్ కేఎస్ విశ్వనాథన్ అన్నారు. బుధవారం వివిఎమ్మార్డీయే ఆధ్వర్యంలో కైలాసగిరిపై విత్తనబంతులను వెదజల్లే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వాతావరణ కాలుష్యంతో పర్యావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయని, తద్వార భూతాపం విపరీతంగా పెరిగి ప్రకృతి వైపరీత్యాలు తరచు సంభవిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జీవ వైవిధ్యం ఉపయోగాలు, ప్రస్తుతం అందులో జరుగుతున్న వివిధ మార్పులు ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరు ఒక మొక్కను విధిగా నాటాలన్నారు. వివిఎమ్మార్డీయే పరిధిలో విరివిగా మొక్కలను పెంచడం కోసం తగిన ప్రణాళికలను రుపొందిస్తున్నామని, మరీ ముఖ్యంగా విశాఖను గ్రీన్ విశాఖగా మార్చటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. ఇదొక అత్యంత ప్రాధన్యమైన అంశంగా పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్తామన్నారు. ఈరోజు మర్రి, రావి, జువ్వి, చింత, ఏనుగు గురువింద, దిరిసిన, పొగడ, నిద్ర గన్నేరు, గంగ రావి, బాదం, అడవి బాదం, ఫాల్స్ అశోక, అడవి చింత, వేప, కరక్కాయ, ఇందుగ, రేల, తురాయి, రామాఫలం, సీతాఫలం, వేప వంటి దాదాపు 35 రకాలైన వృక్షజాతులకు చెందిన విత్తనాలను మట్టితో చేసిన సుమారు 3000 బంతులను గ్రీన్ క్లైమేట్, విశాఖ వారి పర్యవేక్షణలో కైలాసగిరి కొండపై వెదజల్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాట్ల కీర్తి, డీఎఫ్ఓ శాంతి స్వరూప్ గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపకులు రత్నం, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివానీ, వర్ద్ ఇన్స్పెక్టర్ సత్యన్నారాయణ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దివిస్ “లాబరేటరీ కంపెనీ” 645,000 సహాయం


భీమునిపట్నం సెప్టెంబర్, 18 ప్రభాతవార్త



భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హర్యానాలోని రోహతక్ లో ఆగస్టు రెండు నుంచి నాలుగు వరకు జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలో పథకాలు సాధించిన వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాకారుల గురించి పత్రికలో ప్రకటన రాగ దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారు స్పందించి అభినందన సభ నిర్వహించారు. చిప్పాడ ,అన్నవరం ,మూలకొద్దు ,పెద్దనాగమయ్యపాలెం,టీ నగరపాలెం, పంచాయతీలకు చెందిన వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 18 క్రీడాకారులను సెప్టెంబర్ నాలుగు నుంచి ఏడు వరకు నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనడానికి ప్రయాణ ఖర్చు ఎంట్రీ ఫీజు ఒక్కొక్కరికి 35000రూపాయిలు వంతున 18 మందికి 6,45,000 రూపాయిలు విలువ గల చెక్కులను డైరెక్టర్ ఎస్ దేవేందర్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి రమణ జనరల్ మేనేజర్స్ వై యస్ కోటేశ్వరరావు, ఈ. రామకృష్ణ పాల్గొన్నారు నేపాల్ జాతీయ బాక్సింగ్ పోటీలలో 18 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో 16 మంది బంగారు పథకాలు ఇద్దరు వెండి పతకాలు సాధించటం అభినందనీయమని జనరల్ మేనేజర్ వై.ఎస్. కోటేశ్వరరావు అన్నారు, ఈ క్రీడాకారులను 10/ 9/24 తేదీన దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ సంస్థలో అభినందించి ఈ క్రీడాకారుల ప్రతిభ అందరికీ తెలియాలనే ఉద్దేశంతో క్రీడాకారులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జ్ఞాపికను ఇచ్చి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులు M v t రత్నం, కోచ్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత హి సేవ

అరకులోయ, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త





అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో బుధవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అధ్యాపకులు కళాశాల నుండి అరకులోయ నాలుగు రోడ్ల కూడలి వరకు పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం, మొక్కలు నాటడం తదితర అంశాల పట్ల అవగాహన కల్పించే నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారం గా ఏర్పడి సామూహికంగా స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యాలయ ఈఓ రాజకుమార్, అధ్యాపకులు కె బాలరాజు, , కె ధర్మారావు, డాక్టర్ పి బలరాం ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



## మానసికంగా బాధపడుతున్న వ్యక్తి అదృశ్యం

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 18, ప్రభాతవార్త

కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తి అదృశ్యమైనట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. బుధవారం పోలీసులు అందించిన సమాచారం మేరకు, స్థానిక నలంద నగర్ లో నివాసం ఉంటున్న కే రాము(37) కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఐదేళ్ల క్రితం భార్య వదిలేయడంతో తల్లి రాజ్యలక్ష్మి వద్ద రాము ఉంటున్నారు. ఇదిలా ఉండగా కొద్దిరోజుల క్రితం చిన్న వాల్తేరు లోని మానసిక ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొంది తిరిగి రాము ఇంటికి చేరుకున్నాడు. ఈ తరుణంలో గత నెల 25న అతను ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యం అయ్యాడు. దీంతో అతని కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువులు ఇళ్ల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. తల్లి రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ వానపల్లి రామారావు నేతృత్వంలో కంచరపాలెం హెచ్ సి సోనీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై నిరసన తెలిపిన దళిత సంఘ ప్రతినిధులు

కసింకోట సెప్టెంబర్, 18, ప్రభాతవార్త



మండల కేంద్రమైన బుధవారంనాడు వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ ‘వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి’, ‘ది వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ పూలే- అంబేద్కర్’ మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో కశింకోట మండల అధ్యక్షుడు వంకర.రాజు నేతృత్వంలో నిరసన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. కశింకోట పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహంనకు పూలమాల వేసి అక్కడ నుంచి పాలకేంద్రం వద్ద గల పొట్టిశ్రీరాములు విగ్రహం వరకూ శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కశింకోట జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి వర్గీకరణకు వ్యతిరేకంగా నినదించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి.శ్రీనివాసరావు గారు హాజరైనారు. ఈ సందర్భంగా హాజరైన అతిథి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా జరగలేదని, ఇది ముమ్మాటికి రాజకీయ ప్రమేయంతో జరిగిందని అన్నారు. ఎస్.సి వర్గీకరణ జరిగితే కేవలం మాలలు మాత్రమే కాదు మిగతా 59 కులాలుగా ఉన్న దళిత వర్గాలు కూడా నష్టపోతాయని, క్రమేపీ దేశంలో రిజర్వేషన్లను పూర్తిగా తొలగించే భాగమే వర్గీకరణ అని అన్నారు. ఇప్పటికైనా ఎస్.సి లలో కోల్పోతున్న హక్కుల కోసం జిల్లా స్థాయిలో పోరాటం చేసే దిశగా నిర్ణయం తీసుకుంటున్నట్లు గ్రామ మండల స్థాయిలలో మాలలంతా ఐకమత్యంగా కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు వంకర.వెంకటరావు, బోని.గణేష్, దొమ్మేసి.సత్యారావ్, మైలపల్లి.పోతురాజు మరియు జిల్లా నాయకులు వేచలపు.ప్రకాష్, బూసి.కోటి, కొత్తపల్లి.శ్రీనివాసరావు మరియు ప్రోత్సాహకులు రాజాన.బుజ్జిబాబు, శివలంక.సత్యనారాయణ, కార్లి.సాయిసుందర్ మరియు ఎస్సీ ఎస్టీ జిల్లా మోనిటరింగ్ కమిటీసభ్యులు మరువాడ.ఈశ్వరరావు, ఎమ్.అప్పలరాజు మరియు దళితనాయకులు బోని.రాంబాబు, బీల.గణేష్, బరుకు.గంగరాజు, గొంది.ఆనంద్, చాపల.ఈశ్వరరావు, కారు.అప్పారావు, గొంది.అప్పారావు, సత్యాడ.కాళి, వంద్రని.శేషు, కొత్తాడ.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనం.

(విశాఖపట్నం - ప్రభాత వార్త):

స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని, స్వచ్ఛతా హి సేవ లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆర్.కె.బీచ్ సమీపంలో స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు జివిఎంసి, ఎ.పి.టూరిజం సంయుక్తంగా నిర్వహించిన “స్వచ్ఛతా హి సేవ 2024” కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ లతో కలసి ఆమె ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, “స్వచ్ఛతా హి సేవ సెల్ఫీ బూత్ ను ఆవిస్కరించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య, పరిశుభ్రతా పనులను నిరంతరంగా నిర్వహించిన జివిఎంసి పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల సహకారం, పారిశుధ్య కార్మికుల సేవలతోనే విశాఖ నగరం దేశంలోనే నాల్గవ పరిశుభ్ర నగర స్థాయిని దక్కించుకుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు “స్వచ్ఛత హి సేవ 2024” కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేది వరకు నగరంలో జివిఎంసి నిర్వహిస్తుందని, అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతిని పురస్కారించుకొని “స్వచ్ఛతా దివాస్” కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంద సంస్థలు, ఎన్.జి.ఒ.లు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛతా స్వభావం, స్వచ్ఛతా సంస్కారం పరిశుభ్రతకు నిదర్శనమని అందరూ భావించాలని, ప్రజా అవగాహన కొరకు కళాజాత, వాక్ థాన్, సైకిల్ థాన్ తదితర కార్యక్రమాలు జివిఎంసి చేపడుతుందన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకాలని, నైట్ ఫుడ్ కోర్ట్ ల వద్ద, బహిరంగ ప్రదేశాలు రోడ్లపై, కాలువలలో, ఫుట్పాత్ లపై వ్యర్ధాలను పడవేయకుండా పరిశుభ్రతను ప్రజలు అందరూ పాటించినట్లయితే విశాఖ నగరం దేశంలోనే ఆకర్షిత నగరంగా, పరిశుభ్ర నగరంగా ప్రథమ స్థానాన్ని దక్కించుకుంటుందని అందుకు ప్రజలు అందరూ భాగస్వామ్యమై సహకరించాలని కోరారు.

**“స్వచ్ఛత హి సేవ 2024” కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి %-% జిల్లా కలెక్టర్**


అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజూ, ప్రతి గంటా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. పరిశుభ్రత ప్రతి మనిషికి ఒక అలవాటుగా కావాలన్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్ధాలు బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జాగ్రత్తలు వహించినట్లయితే ఎటువంటి వరదలు సంభవించినా నగరానికి నష్టం వాటిల్లదని, సముద్రం కలుషితం కాకుండా మత్స్య సంపదను పెంపొందించుకోగలమన్నారు. విశాఖ నగరం దేశంలోనే పరిశుభ్ర నగర ఖ్యాతిని పొందిందని, ప్రథమ స్థానమే లక్ష్యంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకు ప్రజలందరూ “స్వచ్ఛత హి సేవ 2024” కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించడం ద్వారా విశాఖ నగరం విహార యాత్రికులను, తీర్ధ యాత్రికులను ఆకట్టుకుంటుదన్నారు.


**నగరంలో స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం కార్యక్రమాలు నిర్వహణ %-% జివిఎంసి కమీషనర్**

అనంతరం జివిఎంసి కమీషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజల సహకారంతో, జివిఎంసి యంత్రాంగ కృషితో స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరం ప్రతి ఏటా అద్భుతాలను సృష్టిస్తోందన్నారు. నగరంలో 83 ప్రాంతాలు అపరిశుభ్రంగా వున్నాయని, వాటిని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు “స్వచ్ఛత హి సేవ 2024” కార్యక్రమాన్ని ఒక సంజీవినిలా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిందన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నేపధ్యంగా స్వచ్ఛతా కీ భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం అనే మూడు ప్రధాన అంశాలతో విశాఖ నగరంలో పరిశుభ్రత చర్యల దిశగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన సదస్సులు, ర్యాలీలు, మార్ థాన్ లు, పోటీలు, ఎంపిక చేసిన పబ్లిక్ ప్రదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, సోషల్ మీడియా ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కల్పించడం, పరిశుభ్రత డ్రైవ్ లు నిర్వహించడం, మురుగు మరియు బ్లాక్ స్పాట్ లను తొలగింపుపై దృష్టి సారించడం, ప్రధానంగా మార్కెట్లు, పాఠశాలలు, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ హబ్ లు, పర్యాటక ప్రదేశాలు, వాటర్ బాడీస్, శుభ్రత పై దృష్టి సారించడం, శానిటేషన్ ఉద్యోగులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించడం, భద్రతా వస్త్రాల పంపిణీ, సామాజిక సంక్షేమ లింకేజులు అందించేందుకు శిభిరాలను జివిఎంసి ఏర్పాటు చేస్తుందన్నారు. “స్వచ్ఛత హి సేవ 2024” కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేదీ వరకు నగరంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ జివిఎంసి నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా స్వచ్ఛతా శిబిరాన్ని అన్ని ఆసుపత్రుల సహాయంతో నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2024లో విశాఖ నగరాన్ని ప్రధమ స్థానం ద్యేయంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందని, అందుకు ప్రజలు భాగస్వామ్యంతో విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేసారు. అనంతరం అదనపు కమీషనర్ డి.వి. రమణ మూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆదేశాల మేరకు “స్వచ్ఛత హి సేవ 2024” కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నగరం లో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని, అక్టోబర్ 2వ తేదిన గాంధీ జయంతి ని పురస్కరించుకొని స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక ప్రతిభ కనబరచిన పారిశుధ్య కార్మికులకు సత్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం విజయవాడలో వరద ముంపు ప్రాంతాలలో జివిఎంసి పారిశుధ్య కార్మికులు చేసిన సహాయక చర్యలకు అభినందిస్తూ వారికి రెండు జతల వస్త్రాలను అందిస్తూ, సఫాయి మిత్ర వర్కర్లను మేయర్, కలెక్టర్, కమీషనర్ సత్కరించారు. అనంతరం “స్వచ్ఛత హి సేవ 2024” పోస్టర్ ను విడుదల చేసి, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతిజ్ఞను అందరితో కలసి చేసి బీచ్ లో వ్యర్ధాలను వెలికి తీసి అందరికి స్ఫూర్తిని కలిగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు అఫ్ ఇండియా ప్రతినిధులు 7 లక్షల రూపాయల చెక్కును జివిఎంసి వ్యర్ధాల తరలింపు వాహనాల కొనుగోలు నిమిత్తం మేయర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ, ఎ.పి.టురిజం అధికారి జ్ఞాన వేణి, కార్పొరేటర్లు పి.వి.సురేష్, బిపిన్ జైన్, గాడు చిన్ని కుమారి లక్ష్మి, జివిఎంసి జోనల్ కమీషనర్ లు, పి.డి.-యుసిడి ఎం.వి.డి.ఫణిరాం, పర్యవేక్షక ఇంజనీర్లు, సహాయ వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజు నిమర్జనం

విశాఖపట్నం,సెప్టెంబర్, 18, ప్రభాతవార్త





జై సంతోషి మాత కొలని లో క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ వరసిద్ధి వినాయక 11వ రోజు నిమర్జనం కార్యక్రమం లో ఆ కోలనీకి సంబంధించిన 16మంది మహిళలతో కూడిన శ్రీ సిద్దీశ్వరా కోలాటం మరియు (5 సం”) వయసు కలిగినా జషిక అనే బాలికతో సంగీతం ఇంకా మరెన్నో సంప్రదాయకరమైన కార్యక్రమలను జయప్రదంగా జరిగినవి

## పదిహేను కేజీల గంజాయి స్వాదీనం



**మెరకముడిదాం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని గాదేల మర్రివలస, ఊట పల్లి జంక్షన్‌లో బుధవారం ఉదయం సుమారు పదిన్నర గంటల సమయంలో విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు ప్రకారం పదిహేను కేజీల గంజాయి స్వాదీనం చేసుకున్నట్లు బొబ్బిలి డిఎస్పీ జి.శ్రీనివాసరావు వెల్లడిం చారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం బుదరాయవలస పోలీస్టేషనల్లో డిఎస్పీ శ్రీనివాస రావు విలేకర్లతో మాట్లాడారు. మండలంలో గాదేల మర్రివలస, ఊటపల్లి జంక్షన్లో అనుమానస్పదంగా ప్రయాణి స్తున్న ఒక బైకు, ఒక ఆటోను అడ్డగించడం జరిగింది. బైకు మీద ఉన్న వెంకటేష్, శ్రీరామ్ అనే వ్యక్తులు ఆటోలో ఉన్న చిన్నారావు, నాగరాజు, సత్యనారాయణలు పారిపోవటానికి ప్రయత్నించగా పోలీసులకు పట్టుబడ్డారు. ఆటోలో పరిశీలించి చూడగా పదిహేను కేజీల గంజాయి అక్రమ రవాణా కోసం ఉంచినట్లు గుర్తించారు. ఆటోను బైకును సీజ్ చేసి సంబందిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసు విషయంలో అత్యంత చొరవ చూపి గంజాయి స్వాదీనం చేసినందుకు చీపురు పల్లి సిఐ శంకరరావును, బుదరాయవలస ఇన్‌చార్జి ఎస్ఐ బి.లోకేశ్వర రావును డిఎస్పీ అభినందించారు.

## చీకటి క్రీడలకు నిలయంగా క్రీడా ప్రాంగణం



**చీపురుపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సొమ్ము సర్కార్లే కదా ఎఆ పోతే మనకేంటి అనుకుంటున్నట్లు పాలకులు అధికా రులు పనితీరు దర్శనమిస్తుందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కోటిన్నర రూపాయల ప్రజా ధనాన్ని వృదాగా పారబోసిన వైనం చీపురుపల్లి నియోజకవర్గ ప్రదాన కేంద్రంలో కానరావడం పట్ల పలువురు క్రీడాకారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పలు క్రీడలతో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ యువతీ యువకులు తమ ప్రతిభను నిరూపించుకోలేక కనుమరుగవుతన్నారన్న ఉద్దేశ్యంతో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ధ్యేయంతో 2012 అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం చీపురుపల్లి గరివిడి పట్టణాల మధ్య కొండ ప్రాంతాన్ని ఆనుకుని కోటిన్నర లక్షలు రూపాయల వ్యయంతో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ, మంత్రి ఎం.విశ్వరూప్ పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఎం.మహేందర్‌రెడ్డి, అప్పటి పార్లమెంటు సభ్యురాలు బొత్స ఝాన్సీలక్ష్మిలు సంయుక్తంగా 2012 సెప్టెంబర్ 14న ఈ ప్రాంతంలో క్రీడా ప్రాంగణం నిర్మాణం కోసం కోటిన్నర రూపాయల వ్యయంతో శంకుస్థాపన జరిపారు. అయితే భవన నిర్మాణం సగం పూరి చేసి మధ్యలోనే పనులను నిలిపివేయడంతో ప్రస్తుతం ఆ భవనం చీకటి క్రీడలకు నిలయంగా మారిందంటూ పలువురు క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రభుత్వ లక్ష్యం పూర్తి కాకపోవడంతో క్రీడాకారులు నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుత పాలకులైన ఈ సమస్య పట్ల దృష్టి సారించి వృదాగా పోతున్న కోటిన్నర రూపాయల ప్రజాధనాన్ని వాడుకులోకి తీసుకొచ్చి భవన నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు క్రీడాకారులకు కావాల్సిన వసతులు కల్పించాలంటూ పలువురు క్రీడాకారులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ఓ విద్యార్థికి పాము కాటేయండంతో వసతి గృహ విద్యార్థులు కూడా భయాందోళనకు గురువుతున్నారు. ఇప్పటికైనా పాలకులు దృష్టి వృదాగా పడి ఉన్న క్రీడా పాంగణం భవనాన్ని వాడుకునేలా తీసుకొచ్చి ప్రజాధనాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## ఇంటింటి కొళాయి పనులను ప్రారంభించిన సర్పంచ్



**పాచిపెంట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలో కోటికిపెంట పంచాయతీ పరిధిలో గల గోగాడవలస, చండివలస గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతో ఇంటింటి కొళాయి నిర్మాణం పనులను కోటికి పెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు బుధవారం భూమి పూజ చేశారు. పై రెండు గ్రామాల్లో 129 ఇళ్ళకు ఇంటి కొళాయిల జలజీవన్‌మిషన్ కింద మంజూరు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈయన వెంట గ్రామ పెద్దలు ఎరుకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తప్పుడు స్టేట్‌మెంట్లు ఇవ్వకండి




**సాలూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** నేను కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు రాజన్నదొర రాజకీయాల్లో రాలేదని అలాగే ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను ఆయన దగ్గరికి వెళ్ళి పనులు చేయించకున్నానని చెప్పిన మాటల్లో వాస్తవాలు లేవని టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు (చిట్టి) స్పష్టం చేశారు. బుధవారం మంత్రి సంధ్యారాణి క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తను విద్యా కమిటీ చైర్మన్‌గా డబ్బివీధి స్కూల్‌ను అభివృద్ధి చేశానని అలాగే అంటివలస ఆశ్రమ పాఠశాల పనులు కాంట్రాక్టర మధ్యలో ఆపివేస్తే అధికారులు పిలిచి చేయమంటే ఆ పాఠశాల అభివృద్ధి పనుల చేశానన్నారు. వీటితో రాజన్నదొరకు ఎటువంటి సంబంధం లేదని అలాగే కొన్ని ఉద్యోగాలు అడిగానని పేపర్ స్టేట్‌మెంట్లు ఇచ్చినవన్నీ అబద్దాలు అని తెలిపారు. అంతేకాకుండా మంత్రి సంధ్యారాణి గాలిలో గెలిచారని రాజన్నదొర విమర్శించడం ఎంతవరకు సమంజసమని రాజన్నదొర మొదట కోర్టు తీర్పు ద్వారా ఎమ్మెల్యే అయ్యి దూలిలో గెలిచారా అని ఎద్దేవా చేశారు. మంత్రి నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు మంచి స్పందన రావడం చూసి ఓర్వలేక ఇలాంటి అవాకులు చవాకులు చెప్పడం మీస్థాయి కాదని ఇలా తప్పుడు స్టేట్‌మెంట్లు ఇవ్వడం మానుకోవాలని హితవు పలికారు. టీడీపీ నాయకులు పరమేష్, నాగరాజు, లక్ష్మోజి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ చుట్టూ పెంట కుప్పలు



**దత్తిరాజేరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని వంగర ఎంపియుపి స్కూల్ చుట్టూ పెంట కుప్పలు మధ్యలో స్కూల్ పిల్లలు చదువులు విద్యార్థులు స్కూల్‌కు రావడానికి కనీసం రహదారి కూడా లేదని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల చుట్టూ గ్రామస్తులు చెత్తాచెదారం పోషిస్తు న్నారని గతంలో ఎంపిడివోకి పిర్యాదు చేశామని పంచాయతీ అధికారిని పంపించి తాత్కాలిక పనులు చేయించారని ఉపాధ్యాయులు అన్నారు. స్కూల్ పక్కన మురుగు కాలువలులో చెత్త పేరుకుపోయిందని వాటి వల్ల పిల్లలకు దుర్వాసన వస్తుందన్నారు. చెత్త ఎక్కువ ఉండటంతో దోమలు చేరి విష జ్వరాలు సంభవిస్తాయని ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయాందోళనతో బతుకుతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన గ్రామ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్కూల్ పక్కన ఉన్న పెంట కుప్పలను తొలగించి కాలువలో పేరుకు పోయిన చెత్తను తీయించి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు.

## విద్యార్థుల్లో చదవడం, రాయడం మెరుగుపడాలి



**గుర్ల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో చదవడం, రాయడంలో సామర్థ్యాలను మెరుగుపరిచే విధంగా అవగా హణ కల్పించాలని జిల్లా విద్యాశాఖాధి కారి ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం గుజ్జంగివలస జిల్లా పరిషత పాఠశాలను సందర్శించారు. స్కూల్ కాంప్లెక్స్‌లో ఆంగ్లం సబ్జెక్టు బోదన పద్దతులు, విద్యార్థుల్లో సామర్థ్యాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడి విద్యను అలవరుచుకుంటే భవిష్యత్ అంత బాగుంటుందని తెలియజేశారు. విద్యార్థుల్లో బోదన తరగుతులు అర్థమయ్యే రీతిలో బోధనలు చేయాలని సూచించారు. అలాగే క్రమశిక్షణలు కూడా మెరుగుపడే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సెక్రటరీ సన్యాసిరాజు, మండల విద్యాశాఖాధికారి భాను ప్రకాష్, తదితరులు ప్రధానోపాధ్యాయులు సందర్శించారు.

## ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పార్వతీశానికి ఘనసన్మానం



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశా లలో బుధవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమంలో పాల్గొన్న గొలజాం జడ్పీ హైస్కూల్ ఇంగ్లీషు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పి.పార్వతీశంను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ హెచ్.ఎం పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వచ్చే నెలలో రిటైర్ కాబోతున్న పార్వతీశం మాస్టర్ విద్యార్థులకు ఇంగ్లీషు నేర్పడంలో చేసి అశేశ కృషిని గుర్తించి ఆన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేపాడ, ఎల్.కోట ఆంగ్ల ఉపాధ్యాయులు, గుమ్మడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### కామన్‌వల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో

## బెల్లాన భార్గవికి రజత పతకం



**నెల్లిమర్ల, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కొండ వెలగాడకు చెందిన మరో క్రీడాకారిణి పతకంతో మెరిసింది. ఫిజి దేశంలో ఈ నెల 16వ తేదీ నుంచి జరుగుతున్న కామన్‌వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కొండవెలగాడ గ్రామానికి చెందిన బెల్లాన భార్గవి 49 కిలోల కేటగిరీలో భారతదేశం తరపున పాల్గొని స్నాచ్‌లో 69కిలోలు బరువు, క్లీన్ అండ్ జర్క్‌ఓ 86 కిలోలు మొత్తం 155 కిలోలు బరువు ఎత్తి వెండి పతకం సాదించింది. గతంలో ఇదే గ్రామానికి చెందిన వల్లూరు శ్రీనివాసరావు, మత్స సంతోషి అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కామన్‌వెల్త్ దేశాల వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించి ,దేశానికి రాష్ట్రానికి, కొండవెలగాడకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. ఈ సందర్భంగా విజేత భార్గవిని రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అద్యక్షురాలు నీలం శెట్టి లక్ష్మి, కార్యదర్శి దీన్బాబాబు, బడేటి వెంకటరామయ్య,జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బెల్లాన లక్ష్మీనరేంద్ర, కార్యదర్శి చల్లా రాము,అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

## ఎంవీజీఆర్ ఇంటర్నల్ హ్యాకథాన్-2024



**విజయనగరం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సృజనాత్మకత, సమస్య పరిష్కార ప్రదర్శ నలో ఐఐసి ప్రెసిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కల్లా నేతృత్వంలోని ఎంవీజీఆర్ ఐఐసి బృందం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2024 కోసం జట్లును నామినేట్ చేయడానికి ఎంవిజిఆర్ ఇంటర్నరల్ హ్యాకథాన్ -2024 విజయవంతంగా నిర్వహించారు. ఈ రెండు రోజుల వర్చువల్ ఈవెంట్‌లో 170 మంది ఔత్సాహిక విద్యార్థులతో కూడిన 30 కంటే ఎక్కువ బృందాలు తన వినూత్న ప్రతిపాదనలను ప్రదర్శించేందుకు కలిసి వచ్చాయి. ఎంవిజిఆర్ ఐఐసి వెబ్ పోర్టల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా హ్యాకథాన్ పాల్గొనే వారికి వివిధ సవాళ్లను పరిష్కారాలను ఆలోచనాత్మకంగా మార్చేందుకు, అభివృద్ధి పరించేందుకు సహకార స్థలాన్ని అందించింది. ఎంవీజీఆర్ నుంచి అద్యాపకులు, ఐఐసి సభ్యులతో సహ ఐదుగురు కంటే ఎక్కువ గౌరవనీయమైన జ్యూరీ సభ్యుల ప్యానల్ ప్రతిబృందం ప్రతిపాదనను క్షుణ్ణంగా మూల్యంకణ ప్రక్రియను నిర్వర్తించారు. ప్రిన్సిపాల్ ఆర్.రమేష్ మాట్లాడుతూ వ్యవస్థాపాక నైపుణ్యాలను పెంపొందించంలో ఈ అనుభవం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. స్టార్టప్‌లు, పెటెంట్‌లను ప్రారంభించడంపై దృష్టి పెట్టాలని పాల్గొనే వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంవిజిఆర్ ప్రయాణంలో మరో అద్యయనాన్ని గుర్తు చేస్తూ ఆ ఉత్సాహం అందరిలో స్పష్టంగా కనబడుతుందని ఆయన వ్యక్తం చేశారు.

## యాసిడ్ తాగి వ్యక్తి మృతి



**రామభద్రపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలో మేజర్ పంచాయతీ గ్రామంలో నిన్ననుపూడి వీధిలో పూడి చంద్రశేఖర్‌రావు (38) మృతి చెందాడు. ఈయన బాతురూమ్‌కు వాడే యాసిడ్‌ను తాగి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడు తముడు రామకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అక్టోబర్ నుంచి మద్యం ప్రియులకు పండుగే పండుగ



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సాంప్రదాయ ప్రకారం ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటారు. ప్రతి ఇంటా పెద్ద ఎత్తున పండుగ వాతావరణం నెలకొంటుంది. సంక్రాంతి పండుగ కంటే మరింత గొప్పగా జరుపుకోనున్నట్లు తెలుస్తోంది. ఏంటి స్పెషల్ అనుకుంటున్నారా కూటమి ప్రభుత్వం అక్టోబర్ 1 తేదీ నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీని అమలు చేయనున్న నేపథ్యంలో మంచి క్యాలిటీ గల లిక్కర్ మద్యం బాటిల్స్‌ను మందు బాబులకు తక్కువ ధరలకే అమ్మకాలు చేపట్టనున్నట్లు ప్రకటించడంతో మందుబాబులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వం నేరుగా మద్యం షాపులను ఏర్పాటు చేసి అయదేళ్ళుగా చీఫ్ లిక్కర్‌లను అత్యధిక ధరలకు అమ్మకాలు చేపట్టి పేద, మద్య సామాన్యుల మందు బాబుల రక్తంతో ఆడుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అప్పుడు చీఫ్ లిక్కర్‌లతో మందుబాబులు చాలా అనారోగ్య సమస్యలకు గురై ఆసుపత్రుల పాలవ్వడంతో పాటు చాలా మంది మృత్యువాత పడిన సంఘటనలు కూడా అనేకమనే చెప్పొచ్చు. అలా వైసిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మద్యం పాలసీని రద్దు చేస్తూ గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఉన్న మద్యం పాలసీ విధానాన్ని మళ్ళీ అమల్లోకి తీసుకొచ్చింది. లాటరీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులను కేటాయించి పేద, మద్య, సామాన్య తరగతుల మద్యం ప్రియులకు అందుబాటులో ఉండే విధంగా చౌకధరలకే లిక్కర్ మద్యం బాటిల్స్‌ను అందించేందుకు చర్యలు చేపట్టనున్నారని సమాచారం. ఈ మేరకు బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో కొత్త మద్యం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. క్యాలిటీ బ్రాండ్‌లను అందుబాటులో ఉంచి సగుటున మద్యం ధర 99 రూపాయలకు క్వాటర్ ఉండాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద అక్టోబర్ 1వ తేదీ నుంచే చౌకధరలతో మద్యం విక్రయాలు జరగనున్నాయి. మరి అక్టోబర్ 1వ తేదీ నుంచి మందుబాబులకు పండుగే పండుగ.

## వరదబాధితులకు సహాయం



**విజయనగరం (బొబ్బిలి), సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** స్థానిక వాసు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ తరపున రౌతు రామ్మూర్తి,రౌతు వాసుదేవరావు కలిసి తమవంతుగా లక్ష 16 వేల 116లను విజయవాడ వరదబాధితులకు సహాయార్థం ముఖ్య మంత్రి సహాయనిధి కోసం ఎమ్మెల్యే బేబినాయన క్యాంప్ ఆఫీస్‌లో అందజేశారు.

## రైతుల సమస్యల పరిష్కారంపై సీఎం దృష్టి పెట్టాలి



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** సన్నకారు రైతుల కష్టాలు చూసి వారికి తగిన న్యాయం చేయాలంటూ రైతు సంఘం నాయకులు రైతులు సీఎం చంద్రబాబుకి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎల.కోట రామాలయం వద్ద జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో రైతులు సమావేశం అయ్యారు. వీరు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్ణయించి సీఎంకి సమస్యలను వినతి పత్రంలో పొందుపరిచారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న 20 వేలు వెంటనే అందించాలని 2023 ఖరీఫ్ రబీ సమయంలో ప్రకృతి వైపరీత్యాలు కరువు వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంటల బీమా కింద ఇవ్వాల్సిన పరిహారం అందజేయాలని వ్యవసాయ మోటార్లకు మీటర్లు వద్దు అని జివో 22ను రద్దు చేయాలని జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని కౌలుదారులకు భూ యజమానుల సంతకలతో సంబందం లేకుండా కౌలు కార్డులు మంజూరు చేయాలని వారు కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ట్రాక్టర్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన



**చీపురుపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** భారత ప్రదాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బుధవారం రామలింగాపురంలో గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బారతీయ జనతాపార్టీ చీపురుపల్లి ఎస్సీ మోర్చా అద్యక్షుడు కింతాడ ప్రదీప్‌కుమార్ స్నేహబందం స్వచ్ఛంద సేవా సంస అధ్యఓఉడు ఆధ్వర్యంలో జేమ్స్ హాస్పటల్ రాగోల సహకారంతో రామలింగాపురం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కింతాడ ప్రదీప్‌కుమార్ తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కింతాడ ప్రదీప్‌కుమార్, చీపురుపల్లి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎస్‌విఎల్‌ఎన్‌రాజు, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ రాజేష్‌వర్మ, ఎంఎంపి అనంతం, జడ్పీటీసీ శ్రీను, రౌతు కామునాయుడు, పైల బలరాం, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 21న సరస్వతి శిశు మందిరం వద్ద ఉచిత వైద్య శిబిరం

**నెల్లిమర్ల, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** విజయనగరం వికాస తరంగిణి మహిళా ఆరోగ్య వికాస్ ఆధ్వర్యంలో ఈ నెల 21న శనివారం స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వైద్య శిబిరం ఆ రోజు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు కొనసాగుతుందని తెలిపారు. వివరాలకు ఇందిరాబాల (8985912112), చరితాదేవి (9347276094) లను సంప్రదించాలని తెలిపారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

## మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా



**భోగాపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధ వారం మెగా జాబ్ మేళాను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ప్రచారంలో మాట ఇచ్చానన్నారు. ఆ మాటను ఈ రోజు నిలబెట్టుకుంటున్నానన్నారు. ఈ జాబ్ మేళకు 1260 మంది అభ్యర్థులు ఎన్నికయ్యారని, మొత్తం 5800 మంది పాల్గొన్నారని మొత్తం 29 కంపెనీలు పాల్గొన్నాయని తెలియజేశారు. ఎంపిక పత్రాలను సిఇఒ ప్రసాద్ చేతులమీదుగా అభ్యర్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన అభ్యర్థులకు ఉచిత, రవాణా, ఆహారం, తాగునీరు అందజేశామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర అన్జనరావు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే భూసేకరణ పనులను పరిశీలించిన జేసీ



**గజపతినగరం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** రెవెన్యూ పరిధిలో గజపతినగరం మూడో రైల్వేలైన్ భూసేకరణ కోసం జరుగుతున్న పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాదవ్ బుధవారం పరిశీలిం చారు. ఈ రైల్వే మూడో లైన్ ఏర్పాటు కోసం చాన్నాలు గా జరుగుతున్న ఈ భూసేకరణ పను ఏ మేరకు పూర్తయిన్న విషయాన్ని అటు రైల్వే అధికారులను, ఇటు స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా అవసరమైన భూమి కోసం జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ భూ సర్వేలో భాగంగా ఇల్లు కోల్పో యిన వారికి పరిహారం చెల్లింపులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బొంతు రత్నకుమార్, సీనియర్ అసిస్టెంట్ మురళి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయశాఖాధికారిపై ఫిర్యాదు



**దత్తిరాజేరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దత్తిరాజేరు గ్రంథాలయ శాఖాధికారి విధులు సక్రమంగా నిర్వర్తించలేదని నూతన గ్రంథాలయ భవనం ప్రారంభించి 11 నెలలు కావస్తున్న నేటికీ ఆ అధికారి ఎప్పుడు వచ్చిన గ్రంథాలయంలో ఉండటం లేదని గడసాం గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల ప్రదాన కార్యదర్శి నేతేటి రామచంద్రరావు ఎంపిడివోకి బుధవారం ఫిర్యాదు చేశారు. కనీసం లైబ్రరీలో చదవడానికి కథలు పుస్తకాలు కనీసం న్యూస్ పేపర్లు అయినా లేవన్నారు. గ్రంథాలయానికి విద్యార్థులు వచ్చి వెళ్ళి పోతున్నారని గ్రంథాలయానికి ఎప్పుడూ తాళం వేసి ఉంటుందన్నారు. కాబట్టి రెగ్యులర్ గ్రంథాలయ అధికారిని నియమించాలని తెలిపారు.

## ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధ వారం నిర్వహించిన శాసనసభాపక్ష సమా వేశంలో ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి పాల్గొ న్నారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఇంటింటికి ఎమ్మెల్యేలు కార్యక్రమాలు నిర్వ హించి ఎన్డీఏ కూటమి వంద రోజుల పారిపాలన గురించి ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా ఎమ్మెల్యేగా పనితీరు అలాగే నామినేటెడ్ పదవులపై చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యఓఉడు పురందేశ్వరి, రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన



**పాచిపెంట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** రసాయన వ్యవసాయాన్ని ప్రకృతి వ్యయసాయంతో కలిపి అనుసంధానం చేసుకుని రసాయన ఎరువులు పురుగు మందులపై అయ్యే ఖర్చులు తగ్గించుకుని వ్యవసాయం చేయాలని రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశ్యామని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు అన్నారు. మండలంలో కోస్టు వలస గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై మొట్టమొదటిసారిగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బీజామృత జీవామృత ఉపయోగాలను వివరించడమే కాకుండా జిల్లేడు కషాయం తయారీని సూచించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు క్రమక్రమంగా ప్రకృతి వైద్య సేదం వైపు మల్లాలని గట్లపై కూరగాయాల సాగు చేపట్టాలని పెరటి తోటలు పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు వినోద్‌కుమార. ఐసిఆర్‌పి విజయ్ రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఇకెవైసీ నమోదు చేసుకోవాలి



**బలిజిపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** ఈ పం నమోద, రైతు ఇకెవైసి నమోదులో భాగంగా వంగాపురం గ్రామంలో రైతు ఇకెవైసి నమోదును పరిశీలించడం జరిగింది. బలిజిపేట మండలంలో వరిపంట, మొక్కజొన్న పంట, జీడి మామిడి, ఆయిల్‌పామ్, మామిడి, ఈ పంటలలో పంట నమోదు చేయడం జరిగింది. ఈ విధంగా నమోదు చేసిన రైతులు సాగు చేస్తున్న పంటలు నమోదు చేయడం జరిగింది. ఇంకా ఎవరైనా రైతు మిత్రులు నమోదు చేసుకోకపోతే మీరు సాగు చేసిన పంట మీ దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 23వ తేదీ ఈ పంట నమోదు కోసం రైతు ఇకెవైసి పంట దృవీకరణ కోసం రైతు మిత్రులు ఇకెవైసి నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసయాధికారి మోహన్ పాల్గొన్నారు.

### మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన

## కిమిడి మల్లిక్ నాయుడు, టీడీపీ నేతలు



**గుర్ల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని కొండగండ్రేడు గ్రామం తెలుగు దేశంపార్టీ మాజీ ఎంపిటిసి బోడింగి పైడినాయుడు భార్య లక్ష్మి అనారోగ్య కారణంగా మృతి చెందింది. బుధవారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి అయిన కిమిడి మల్లిక్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, జిల్లా తెలుగుదేశంపార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలరాజు కిరణ్‌కుమార్, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు చనమల్ల మహేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్.టియుసి ఉపాధ్యక్షుడు గొర్లె రాముడు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, గ్రామ నేతలు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో అక్రమ రవాణాను అరికట్టాలి

- జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
- పైడి భీమవరం చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ



రణస్థలం, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త :

అక్రమ మద్యం, గంజాయి, ఇసుక రవాణాలను పూర్తిస్థాయిలో నియంత్రించే విధంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించా లని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పోలీస్ యంత్రాంగానికి ఆదేశించారు. బుధవారం జెఆర్‌పురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అంతర్ జిల్లాల సరిహద్దు పైడిభీమవరం చెక్‌పోస్టును ఆయన తనిఖీ చేశారు. అదనపు సిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో సమ న్వయం చేసుకుంటూ పకడ్బందీగా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు ట్రాఫిక్ తదితర అంశాలను క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు. సిబ్బంది ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ 24గంటల పాటు ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా పైడిభీమవరం ప్రత్యేక పోలీస్ అవుట్ పోస్టును ఆయన తనిఖీ చేశారు. జెఆర్‌పురం సర్కిల్ కార్యాలయంలో కేసుల ధర్యాప్తుపై ఎస్పీ ఆరా మండల కేంద్రంలో జెఆర్‌పురం సర్కిల్ కార్యాలయాలన్ని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సందర్శించారు. సర్కిల్ కార్యాలయంలోని ముఖ్య రికార్డులు నిర్వహణ, కేసుల ధర్యాప్తు వివరాలపై ఎస్పీ ఆరా తీశారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాలను తనిఖీలు చేపట్టి మద్యం, గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ప్రమాదాలను నివారణకు రోడ్డు భద్రతా నియమాలు పాటించ వలసిన నిబంధనలపై వాహన చోదకులకు విస్తృతంగా అవగాహన కల్పించి, ద్విచక్ర వాహన చోదకులు ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధిస్తూ ప్రతిఒక్కరూ భద్రత నియమాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ఈతనిఖీలో డీఎస్పీ వివేకానంద్, సిఐలు అవతారం, ఈమైనాల్ రాజు, జెఆర్‌పురం ఎస్ఐ చిరంజీవి ఉన్నారు.

## బూరగాంలో కామ్రేడ్ సీతారం ఏచూరి సంతాప సభ

కంచిలి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



బూరగాం గ్రామంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ కప్ప గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు తారకేశ్వరరావు మాట్లాడుతూ దేశం మంచి అభ్యుదయ నాయకుల్ని కోల్పోయిందని అలాగే ప్రస్తుత మతతత్వ రాజకీయాలకు ఆర్థిక సంస్కరణలకి ఒక వ్యతిరేకంగా గట్టిగా పార్లమెంట్‌లోనూ అలాగే ప్రజాక్షేత్రంలోనూ మాట్లాడే ఒక మేధావిని దేశం కోల్పోయిందని పేర్కొన్నారు. యుపీఎ 1 ప్రభుత్వం ఉండేటప్పుడు వామపక్షాలు మద్ధతుతో ఉపాధిహామీ పథకం రూపకల్పనలో ప్రధాన భూమిక వహించిన ఏచూరి మన ముందు లేకపోవడం చాలా లోటు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో గ్రామస్తులు కాయ ప్రకాష్, కప్ప ఈశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు పి.నీలవేణి, తులసి, భవన నిర్మాణ కార్మికులు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ స్కూల్‌లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరిగింది. స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సిపూరి, సురేఖ పట్నాయక్, తనూజ, ఆశ సభ్యులు ఎస్.సరోజ, కె.రామలక్ష్మి పాల్గొన్నారు.

## ఐటిఐ ప్రవేశాలకు నాలుగో విడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తులాహ్వానం

రాజాం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వ, ప్రైవేట్, పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో వివిధ ట్రేడ్‌ల్లో మిగిలిన సీట్లను నాలుగో విడత కౌన్సిలింగ్ ద్వారా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26తేదీ లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం ఈ నెల 27వ తేదీన మీ సమీప ఐటిఐలో ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో వెరిఫికేషన్ చేయించుకోవల్సిందిగా కోరారు. ఈ నెల 28వ తేదీన స్థానిక ఐటిఐలో జరిగే నాలుగో విడత కౌన్సిలింగ్‌లో అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్, ఫోన్ నెంబర్ లింక్ కలిగిన ఆధార్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9000096048, 8309438446, 9959502238, 9052085679 నెంబర్లుకు సంప్రదించవచ్చని తెలిపారు.

## భాషలన్నింటికీ ముఖ్యం వర్ణం

కంచిలి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



భాషలన్నింటికి వర్ణం ముఖ్యమని ఎంయు టి.చిట్టిబాబు అన్నారు. పాఠశాల సముదాయం చైర్మన్ పద్మలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అక్షరం మీద దృష్టి సారింపజేసి పదములు సంయుక్త అక్షరములు, ద్విత్వ పదములు అనర్గళంగా వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని నిరంజన్ ఖడంగా కోరారు. డిఆర్‌పిలుగా వెంకటరావు వ్యవహరించి 10వ తరగతి ప్రశ్నాపత్రంపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు నిరంజన్‌ను కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ పద్మిని, గీత, నాగేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద కార్యక్రమానికి పోటెత్తిన భక్తులు



కొత్తూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :

మండల కేంద్రం కొత్తూరు రామాలయం దరిలో ఉన్న దమ్ములవీధిలో బుధవారం జరిగిన వినాయక మహోన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పదకొండు రాత్రులు పూర్తి చేసుకున్న సందర్భంగా గణనాధుని భారీ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, వీధివాసులు మాట్లాడుతూ వినాయక చవితి మొదలుకుని గడచిన పదకొండు రోజులు నుంచి ప్రతిరోజూ గణనాధునికి నిత్య పూజలు జరిపినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భారీ అన్నప్రసాద కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ భారీ అన్నప్రసాద కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావుతో పాటు కమిటీ సభ్యులు వందలాది మంది భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వీధుల్లో వ్యర్థాలు, చెత్తా చెదారాలు వేయకూడదు

కొత్తూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



వ్యర్థాలు, చెత్తా చెదరాలు వేయకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని వెలుగు సిసి అరుణజ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్ కాలనీలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొంటూ వీధులు శుభ్రం చేసుకుని చెత్తను వేయకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలని, అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, భవిష్యత్తులో నీరు గాలి కాలుష్యం కాకుండా చూసే బాధ్యత మనదేనని గుర్తు చేశారు. అవగాహనా ర్యాలీలో వెలుగు సీసీలు అరుణజ్యోతి, కనకమహాలక్ష్మి, చంద్రరావులతో పాటు గ్రామసంఘం అధ్యక్షులు సింహాద్రి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాబ్ ఛాసిస్ వేరియంట్‌ను తీసుకువచ్చిన ఇసుజు మోటార్స్ డి-మ్యాక్స్

గార, సెప్టెంబర్ 18, ప్రభాత వార్త :

తన మన్నిక, విశ్వసనీయత మరియు ఉత్పాదకతలకు పేరుగాంచిన ప్రపంచ-వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఇసుజు డి-మ్యాక్స్ పికప్ వాణిజ్య వాహన విభాగములో వినియోగదారుల నిర్దిష్ట అవసరాలను నెరవేర్చుటకు ఇప్పుడు కొత్త క్యాబ్ ఛాసిస్ వేరియంట్ లో అందుబాటులో ఉంటుంది. ఈ చర్యతో, ఇసుజు మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, తన డి-మ్యాక్స్ వాణిజ్య పికప్ వాహనాల శ్రేణిని భారతదేశములో విస్తరించింది. కొత్త ఇసుజు డి-మ్యాక్స్ 1.7 సింగిల్ క్యాబ్ క్యాబ్-ఛాసిస్ ఎస్?టిడి వేరియంట్ పాడైపోయేవి, ఎఫ్ఎంసిజి, ఫుడ్ & క్యాటరింగ్, లాస్ట్-మైల్ డెలివరీ మొదలైన వివిధ వ్యాపారాలలో సుదూర ప్రయాణాలలో వాహనాల అప్లికేషన్స్ నిర్వహించే వినియోగదారుల అవసరాలను నెరవేరుస్తుంది. ఇటువంటి వినియోగదారులు ఇప్పుడు తమ వ్యాపార అవసరాలకు తగిన తమ సొంత లోడ్-బాడీస్‌ను నిర్మించుటకు అనుకూలత కలిగి ఉంటారు.

## యూనిసెఫ్ వర్క్‌షాప్‌నకు లక్ష్మణరావు మాస్టారు

వీరఘట్టం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



అటల్ టింకరింగ్ లాబ్స్ ప్రస్తుత రాష్ట్ర సైన్స్ కరికులంకు అనుసంధానించడం కోసం యూనిసెఫ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష పర్యవేక్షణలో 4 రోజులు పాటు హైదరాబాద్‌లో జరుగుతున్న వర్క్‌షాప్‌కు పార్వతీపురం మన్యం జిల్లా నుంచి వీరఘట్టం జిల్లా పరిషత్ హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గిరడ లక్ష్మణరావు మాస్టారు పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన అటల్ టీచర్స్‌కు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌కు ఈయనకు ఆహ్వానం అందిది. ఈ మేరకు వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఒక్కో రాష్ట్రం నుంచి 8 మంది ఉపాధ్యాయుల చొప్పున మూడు రాష్ట్రాల నుంచి మొత్తం 24 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో ప్రస్తుత కరికులంకు అటల్ టింకరింగ్ లాబ్స్‌ను ఏ విధంగా అనుసంధానించాలని ఒక ఉపాధ్యా కరదీపికను తయారు చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి అందరు విద్యార్థులు సొంతంగా అటల్ లాబ్స్‌ను వినియోగించుకుని యాక్టివిటీలను చేయాలనేది యూనిసెఫ్ సంకల్పం. దీనికి సర్వశిక్షా అభియాన్ పూర్తి సహకారంతో రాష్ట్రంలో అటల్ లాబ్స్ బలోపేతం చేస్తున్నారు.

## పంట సాగులో సాంకేతిక విధానాలు అనుసరించాలి

రణస్థలం, సెపెంబరు 18, ప్రభాతవార్త :



మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపధ్యంలో పంట సాగులో సాంకేతిక విధానాలు అనుసరించాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు తెలిపారు. మండలంలోని కోష్ట గ్రామంలో బుధవారం జరిగిన రైతుమిత్రల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో విచ్చలవిడి వనాల విధ్వంసం, కాలుష్యం, పంటల్లో పరిమితికి మించి రసాయనాల వినియోగం వంటి దుష్పరిణామాలు వలన వాతావరణంలో మార్పులు సంబవించాయని సత్ఫలితంగా రైతులు నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో భూసార పరీక్షలు చేయించి సాంకేతిక విధానాలు అనుసరించి పంట సాగు చేయాలని ఆయన సూచించారు. తక్కువ నీటి వినియోగంతో పండే పంటలు, ఏడాది అంతటా నేలను ఖాళీగా ఉంచకుండా పంట మార్పిడి విధానాలు అవలంభించడం వలన వాతావరణ మార్పుల ప్రభావాలను కొంతవరకు అధిగమించవచ్చునని ఆయన రైతులకు సూచించారు. కూలీల కొరతను అధిగమించే నూతన యాంత్రీకరణ విధానాలు అవలంభించి వ్యవసాయాన్ని సులభతరం చేసి లాభసాటి దిశగా అడుగులు వేస్తే యువతరాన్ని వ్యవసాయ రంగం వైపు ఆకర్షించవచ్చుని దీని వలన వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించినవారమౌతామని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు, సమన్వయకర్తలు ఎస్‌పి నారాయణరావు, పి.రమణ, రైతులు పాల్గొన్నారు.

## కామర్స్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ ఉపాధ్యాయ పోస్టుకు అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ నెల 19వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ టి.సంతోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు ఎం.కాంలో 60శాతం ఉత్తీర్ణత సాధించినవారు పీజీ, డిగ్రీ, ఇంటర్, పదవ తరగత, కుల ధృవీకరణ, ఇన్‌కం సర్టిఫికేట్లుతో పాటు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫోటోలు రెండు పట్టుకుని ఈ నెల 19వ తేదీలోగా స్థానిక జూనియర్ కళాశాలకు అందజేయాలని ఆమె తెలిపారు. ఈ ఎంపికకు సంబంధించిన ఇంటర్వ్యూ ఈ నెల 21వ తేదీన డీవిఈఓ కార్యాలయం శ్రీకాకుళం నందు నిర్వహించడం జరుగుతుందని ఆమె వివరించారు.

## మేదర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన మేదరి కులస్తులను బీసీ ఏ జాబితా నుంచి ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర మేదరి బీసీ సాధికార సమితి కన్వీనర్ దూళిపాల యేసుబాబు అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా అంతర్ రాష్ట్ర మహేంద్ర మేదరి సంఘం సభ్యులు స్వామి భరతానంద గురూజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం రోటరీ హాలులో సమావేశం నిర్వహించారు. కులవృత్తికి ముడి సరుకు అయిన వెదురును ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. సామాజిక భవనాలు మంజూరు చేయాలని, ఆధునిక పరికరాలను అందించి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్‌రాష్ట్ర మహేంద్ర మేదరి సంఘం అధ్యక్షులు తెల్లి ధర్మారావు, కార్యదర్శి తెల్లి వెంకటకృష్ణ, కోశాధికారి కొయ్యి కృష్ణ, సలహాదారు తెల్లి బలరాం, తెల్లి వైకుంఠరావు, యాదం చంద్రరావు, కన్వీనర్ కొయ్యి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ సౌలభ్యం చేసుకోండి

ఆమదాలవలస, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకునే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు అడ్మిన్ మరియు ఎమినిటీ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సొంత ఇల్లు కలిగినవారు సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసుకొనుట వలన కలిగే లాభాలను ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ జి.రామారావు, మున్సిపల్ ఏఈ కె.అప్పలనాయుడు, ఇన్‌చార్జ్ మేనేజర్ కె.ఎన్.పి చక్రవర్తి, ఆర్ఐ టి.గోవిందరావు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

ఎస్ఎంసి చైర్మన్ భాస్కరరావు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావాలని పేరెంట్స్ కమిటీ చైర్మన్ అల్లు భాస్కరరావు అన్నారు. సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పేరెంట్స్ కమిటీ సమావేశం జరిగింది. ముందుగా కొంత మంది పేరెంట్స్ పిల్లలు చదువు, మధ్యాహ్న భోజనం క్రమశిక్షణ తదితర సమస్యలు సమావేశంలో ఉపాధ్యాయులకు తెలియజేశారు. మేము మాకు కేటాయించిన సమయం కాకుండా అదనంగా తరగతులు పెట్టి చదువు చెబుతున్నామని అందుకే ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు నిదర్శనమని హెచ్ఎం కామరాజు చెప్పారు. అయితే కొన్ని సమస్యలు విద్యార్థుల ద్వారా తెలిసిందని హెచ్ఎం కామరాజు తల్లిదండ్రులకు తెలిపారు. ఇక మీదట ఆ సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్ఎం హామీ ఇచ్చారు. పాఠశాలకు మౌళిక సదుపాయాల కోసం మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించి దశల వారీగా సమకూర్చుతామని కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్‌తో పాటు వైస్‌చైర్మన్ తంగి ఉమా, యువకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగాలవలస, కరవంజిలో స్వచ్ఛతా హీ సేవా

జలుమూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :




మండలంలోని లింగాలవలస జెడ్పీ హెచ్ఎస్, కరవంజి జెడ్పీహెచ్ఎస్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు అప్పలసూర్యనారాయణ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మన బాధ్యత, పరిశుభ్రత మన ప్రాధాన్యత అన్నారు. గాంధీ ఆశయాలను కొనసాగిద్దా అనే నినాదంతో ప్రతిజ్ఞ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, బి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మూడు గంటల పాటు అంధకారంలో సంతబొమ్మాళి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 18,ప్రభాత వార్త :



సంతబొమ్మాళి మండల కేంద్రం దాదాపు రెండు గంటలు పాటు అంధకారం లో ఉంది. సాయంత్రం 7గంటల నుంచి దాదాపు 9గంటల వరకు మండల కేంద్రంలో వినియోగదారుల విద్యుత్తుం సరఫరా లేక నానా అవస్థలుపడ్డారు. మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు స్థానికంగా ఉండక పోవడంతో తరచూ మండల కేంద్రానికి ఈ పరిస్థితి దాపురిస్తుందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడి నప్పుడు పవర్ సప్లై ఆపడం అనవయితీ వస్తున్న ప్పటికీ వర్షం లేనప్పుడు కూడా పవర్ ఆపడం ఏంటని పలువురు వినియోగదారుల ప్రశ్నస్తున్నారు. పవర్ ఎందుకు పోయిందని సంతబొమ్మాళి మండలం ఎలక్ట్రికల్ ఇంజనీర్ కు వార్త రిపోర్టర్ పలుమార్లు ఫోన్ చేసినప్పటికి ఆయన ఫోన్ రింగ్ అవుతున్నా మాట్లాడే ప్రయత్నం చేయలేదు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో తరచూ ఈ సమస్య వస్తున్న అధికారులలో చలనం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# శ్రీకాకుళం వార్త



## జీవో నెం.85ను రద్దు చేయండి

- విజయవాడలో పిహెచ్‌సి వైద్యుల నిరసన



వీరఘట్టం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 85 జీఓను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ జీఓ ద్వారా తమ మూడేళ్ల సర్వీసులు అర్థం లేకుండా పోతుందని, ఇలా ఆకస్మాత్తుగా జీఓను మార్చడం అన్యాయమని, తమ వృత్తికి, ప్రగతికి అన్యాయం జరుగుతుందని వైద్యులు వాపోతున్నారు. గత రెండు నెలలుగా 85 జీఓను రద్దు చేయాలని ఇటు అధికారులకు అటు ప్రజాప్రతినిధులకు అర్జీలు సమర్పించి మొరపెట్టుకున్నప్పటికీ నేటి వరకు ఎటువంటి ఫలితాలు లేవని వైద్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కోవిడ్ 19 సమయంలో తమ జీవితాలను ప్రమాదంలో సేవలందించినప్పటికీ నేడు 85 జీఓ ద్వారా తమకు పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, తమను నిరాశపర్చడమే కాకుండా ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇంత కాలం నిరసనలు, అర్జీలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడంతో నేడు విడుదలైన నీట్ పీజీ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ తర్వాత వైద్యులు ఇలానే కొనసాగడం సాధ్యం కాక, ఆందోళనకు దిగవల్సిన పరిస్థితి ఏర్పడిందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీఓ 85ని రద్దు చేసి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వీరఘట్టం పిహెచ్‌సి నుంచి డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఉమామహేశ్వరి హాజరు కాగా రాష్ట్రం నుంచి 1500 పిహెచ్‌సిల నుంచి వైద్యులు పాల్గొన్నారు.

## చిన్న చేతులు.. పెద్ద సాయం..!

ఆమదాలవలస, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



రాష్ట్రంలో సంభవించిన వరదల నేపథ్యంలో పట్టణంలోని భవిత స్కూల్ చిన్నారులు పెద్ద మనసుతో వరద బాధితులకు బుధవారం రూ.30 వేలు సేకరించారు. పాఠశాలలు ప్రతి చిన్నారి తమ వంతు సాయం అందించారు. ఈ మొత్తాన్ని సీఎం సహాయనిధికి పంపనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్.మురళీధరరావు, డైరెక్టర్ సువ్వారి సునీత వెల్లడించారు. పాఠశాలలో జి.భాగ్యశ్రీ, ఆర్.పవిత్ర, మెట్ట నెహా, జె.కావ్యశ్రీ బృందాలుగా ఏర్పడి వారి గ్రామాల్లో నిధులు వసూలు చేసి అందరి మన్ననలు అందుకున్నారు. చిన్నారులను పలువురు అభినందించారు. ఈ వసూళ్లకు ఎన్ఆర్ఐ (అమెరికా) సువ్వారి శ్రీనివాసరావు, జ్యోతిలక్ష్మి దంపతులు 101 డాలర్లు సాయం అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.వెంకటేశ్వరరావు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాధం అన్నారు. నషముత్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సమావేశం, మానవహారం నిర్వహించారు. అలాగే లొద్దపుట్టి, ఇన్నీసుపేట గ్రామాల్లో పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. అన్న ప్రాసన, సీమంత కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి 10, 13, 14, 12, 22, 17 మరియు 18 వార్డుల్లో పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించారు. 17వ వార్డులో జరిగిన కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్ పాల్గొన్నారు. 22వ వార్డు కార్యక్రమంలో కౌన్సిలర్ కాళ్ల దిలీప్‌యాదవ్, సూపర్‌వైజర్ నీలవేణి, సుజాత, కార్యకర్తలు సురేఖ, కోమలి, జ్యోతి, పుణ్య, పాతిమ, రమణమ్మ, ఇందిర, తదితరులు పాల్గొన్నారు. 21 వార్డులో అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్, కార్యకర్తలు కాళ్ల జయ, ఉమారాణి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## 'ఉపాధి'లో లెక్కకు మించిన అక్రమాలు

- రికవరీ పెద్ద టాస్క్
- సగం వేతనం ఇస్తే మస్తరు వేస్తా
- ఉపాధి పనిలో మృతి చెందిన వారు

ఆమదాలవలస, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :



ఉపాధి పనులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీలు మండలంలోని 30 పంచాయతీల్లో 30 మంది డిఆర్‌పిలు ఇద్దరు ఎస్ఆర్‌పిలు ఇంటింటికి తిరిగి వేతనదారుల వద్ద నుంచి సమాచాన్ని సేకరించారు. బుధవారం మండల జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యక్రమం ప్రజావేదిక వద్ద సేకరించిన సమాచారాన్ని వెల్లడించారు. ఫైనాన్షియల్ మేనేజర్, ఏపీడీ, ఏపీఓ, ఎంపిపి నాయకులు సమక్షంలో ప్రజావేదిక నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ఉపాధి పనులలో అక్రమాలు చోటు చేసుకున్నాయి. నివేదిక ఆధారంగా లక్షల్లో కొన్ని పంచాయతీల్లో అక్రమాలు జరిగాయి. కలివరం పంచాయతీలో లెక్కకు మించిన అక్రమాలు చోటు చేసుకున్నాయి. నెల్లిపర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌కు గ్రామసభకు గాని, ప్రజావేదిక వద్దకు గాని హాజరు కానట్లు అధికారులు గుర్తించి నోటీసులు అందజేయనున్నారు. సైలాడ ఎఫ్ఎ కి రిమూవ్ చేశామని నివేదిక వచ్చిన వెంటనే టెర్మినేట్ చేస్తామని ఏపీడీ లోకేష్ స్పష్టం చేశారు. సుమారు 49 లక్షల పనుల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ పేరు మీద 34000,చెరువు పనుల్లో 5లక్షల 15వేలు, కనీసం కూలీలకు చేసిన ఖర్చులు సగం మొత్తం కూడా వేతనదారులకు అందలేదని మామ పిడి స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఉపాధి ఏపీఓలకు ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు చేపట్టాలని లిఖితపూర్వక ధరఖాస్తులు అందించారు.

**సగం వేతనం ఇస్తే మస్టరు వేస్తా..:** ఉపాధి పనిలో మస్టర్ వేయాలంటే అతను తప్ప వేదవల్లారా మీకెందుకు మస్టరు అని కరివరం పీల్డ్ అసిస్టెంట్ వేతనదారులను తూలనాడినట్లు ఫిర్యాదు చేశారు. ధనుంజయరావు, ఆనందరావు సీతారాం మరి కొంత మంది పనులకు వచ్చినప్పటికీ మస్టర్ వేసేందుకు నిరాకరించినట్లు వారు ఫిర్యాదులో వెల్లడించారు. 46 మంది 210 దినాలు పని చేస్తే వారికి 52,400 చెల్లించినట్లు ఎం.బుక్ చూపిస్తున్నారు. అయినప్పటికీ వారి ఖాతాలో ఆ మొత్తాలు జమ చేయలేదు. ఇదేమని ప్రశ్నించిన వారికి పరుష పదజాలంతో మాట్లాడుతున్నట్లు వివరించారు. ఏ కాతాలో జమ అయ్యాయో అధకారులు వెల్లడించకపోవడంపై వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇలాగే అన్ని పంచాయతీల్లోనూ రాని వారికి మస్టర్ వేసి వారి వద్ద నుంచి కొంత మొత్తాలను తీసుకుంటున్నట్లు ప్రజావేదికలో వెల్లడైంది. దూసి, జొన్నవలస, బెలమాం, అక్కివరం తోటాడ, గాజుల కొల్లివలస, వంజంగి, మరికొన్ని పంచాయతీల్లో ఇతర జిల్లాల్లో ఉన్న వారి పేరును కూడా మస్టర్లు వేయడం బయటపడింది. వాటిని రికవరీ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఉద్యోగం చేస్తున్నవారికి అంగన్వాడీ ఆయాలకు మస్టర్లు వేసినట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, ఎండ అప్పలనాయుడు, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, ఎన్ని రామచంద్రరావు, ఉపాధిహామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

నేను ఆర్మీ నెం. 17019513 H, ర్యాంకు CFN, పేరు : దుర్గాసి లోకేశ్వరరావు, వయస్సు 32 సంవత్సరాలు తండ్రి దుర్గాసి పరశురాం నివాసము జగన్నాధపురం గ్రామం, లొద్దపుట్టి పోస్ట్, ఇచ్ఛాపురం మండలం శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిన్-532312. మా అమ్మ డి. నీలవేణి నుండి దుర్గాసి నీలవేణిగా, నా భార్య పేరు డి జ్యోతి నుండి దుర్గాసి జ్యోతిగా మరియు నా కుమార్తె పేరు స్నేహిత నుండి దుర్గాసి స్నేహిత గా మార్చడం జరిగినది. అఫిడవిట్ నోటరీ తేదీ 14.09.2024 ఇచ్ఛాపురం అన్ని ప్రయోజనాల కోసం.

# వాణిజ్యం

# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తం కావడంతో సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత పెట్టుబడులు పెరగడంతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరాయి. అయితే మధ్యాహ్నం నుంచి ఐటి, ఎనర్జీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 83,037.13 పాయింట్ల వద్ద స్వల్ప లాభంతో ప్రారంభమైంది. కాసేపట్లోనే సూచీలు రాణించడంతో సరికొత్త గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో చివరకు నష్టాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 83,326.38 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 25,482.20 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 41 పాయింట్లు కోల్పోయి 25,377.55 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతిసుజుకి, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్‌వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.66 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2,598.80డాలర్ల వద్ద ట్రేడయింది.



## ఆగస్టులో రెట్టింపు పెరిగిన బంగారం దిగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18:** కస్టమ్స్ డ్యూటీని భారీగా కోత విధించడం, పండుగ సీజన్ మొదలైన నేపథ్యంలో డిమాండ్ పెరగడంతో ఆగస్టులో బంగారం దిగుమతులు రికార్డు స్థాయిలో పెరిగాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత నెలలో 10.06 బిలియన్ డాలర్ల విలువైన బంగారం దిగుమతులు నమోదయ్యాయి. గతేడాది ఆగస్టులో దిగుమతి అయిన 4.83 బిలియన్ డాలర్ల కంటే ఇది రెట్టింపు. బంగారం దిగుమతులపై మాట్లాడిన వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్‌వాల్, బంగారంపై సుంకం రేట్లను భారీగా తగ్గించామని, దానివల్ల స్మగ్లింగ్, ఇతర కార్యకలాపాలు తగ్గుతాయని చెప్పారు. బడ్జెట్‌లో సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా పండుగ సీజన్ మొదలవడంతో ఆభరణాల వ్యాపారులు నిల్వ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఏప్రిల్-జులై మధ్యకాలంలో దేశ కరెంట్ ఖాతా లోటుపై ప్రభావం చూపే భారత బంగారం దిగుమతులు 4.23 శాతం తగ్గి 12.64బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. అగ్రస్థానంలో చైనా ఉంది. భారత్ దిగుమతి చేసుకునే మొత్తం బంగారంలో 40 శాతం స్విట్జర్లాండ్ నుంచే వస్తుంది.



## యాక్సెంచర్ ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్

**ముంబై, సెప్టెంబరు 18:** ప్రమోషన్‌ల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులకు ప్రముఖ కన్సల్టింగ్, ఐటి సంస్థ యాక్సెంచర్ చేదు వార్త చెప్పింది. కన్సల్టెన్సీ రంగంలో కొనసాగుతున్న సవాళ్లను సూచిస్తూ యాక్సెంచర్ తన ప్రమోషన్ సైకిల్‌లో గణనీయమైన మార్పును ప్రకటించింది. పదోన్నతుల ప్రక్రియను ఆరు నెలలు ఆలస్యం చేసింది. యాక్సెంచర్‌లో ప్రమోషన్లు ఆనవాయితీ ప్రకారం డిసెంబర్‌లో చేపడతారు. కానీ బ్లూమ్‌బెర్గ్ ద్వారా పొందిన అంతర్గత కంపెనీ సందేశం ప్రకారం, ప్రమోషన్‌లు ఇప్పుడు వచ్చే జూన్‌లో జరుగుతాయి. కార్పొరేట్ వ్యయం, స్థూల ఆర్థిక అస్థిరత కఠినతరం కావడం వంటి వాటితో ఆర్థిక అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కంపెనీ ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. క్లయింట్ వ్యూహాలు, డిమాండ్ స్థాయిలకు అనుగుణంగా కంపెనీ విజిబులిటీకి కొత్త ప్రమోషన్ షెడ్యూల్ సరిగ్గా సరిపోతుందని కంపెనీ ప్రతినిధి ధ్రువీకరించారు. ఎందుకంటే ఇవి సాధారణంగా సంవత్సరం మధ్య నాటికి స్పష్టంగా తెలుస్తాయి. ఈ వార్తల తర్వాత యాక్సెంచర్ స్టాక్ దాదాపు 5శాతం క్షీణతను చూసింది.



## ఆర్ఇసితో సన్‌షూర్ ఎనర్జీ డీల్

**ముంబై, సెప్టెంబర్ 18:** గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం రూ.10వేల కోట్ల రుణం పొందడానికి, ప్రభుత్వ యాజమాన్యంలోని ఆర్ఇసి (రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్) లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సన్‌షూర్ఎనర్జీ బుధవారం తెలిపింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మినిస్ట్రీ ఆఫ్ న్యూఅండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఇ) నిర్వహించిన 4వ గ్లోబల్ రీ-ఇన్వెస్ట్ మీట్ అండ్ ఎక్స్‌పో సందర్భంగా ఈఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత్‌లో 3 గిగావాట్ల సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టుల అభివృద్ధికి తోడ్పాటునందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ ఒప్పందంపై సన్‌షూర్ ఎనర్జీ డైరెక్టర్ అండ్ సిఇఒ శంతను ఫౌగాత్, ఆర్ఇసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్) సౌరభ్ రస్తోగ సంతకం చేశారు. ఈ భాగస్వామ్యంతో సన్‌షూర్ ఎనర్జీకి, సోలార్, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులతో భారత్ అంతటా గణనీయంగా విస్తరించడానికి అవకాశం ఉంటుంది.

## రుణాలు తగ్గించుకున్న రిలయన్స్ ఇన్‌ఫ్రా..



**ముంబై, సెప్టెంబరు 18:** అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ స్టాండెలోన్ రుణాలను భారీగా తగ్గించుకుంది. మొత్తం రుణాలను రూ.3,831 కోట్ల నుంచి రూ.475 కోట్లకు తగ్గించుకున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. బిఎస్ఇలో 7శాతం పెరిగి రూ.252.15 వద్ద గరిష్టానికి చేరింది. బకాయిలు తగ్గించుకున్న తర్వాత రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ నికర విలువ రూ.9,041 కోట్లుగా ఉందని కంపెనీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంకు, యూనియన్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతల బకాయిలు క్లియర్ చేసినట్లు రిలయన్స్ ఇన్‌ఫ్రా స్పష్టం చేసింది. దీంతో తన స్టాండెలోన్ మొత్తం రుణాలు 87శాతం తగ్గి రూ.475 కోట్లకు చేరాయి.

## అమెజాన్ ఇండియా అధిపతిగా సమీర్‌కుమార్

**ముంబై, సెప్టెంబర్ 18:** అమెజాన్ ఇండియా అధిపతిగా సమీర్‌కుమార్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ బుధవారం ప్రకటించింది. అక్టోబర్ 1 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నట్లు పేర్కొంది. మనీశ్ తివారీ రాజీనామా అనంతరం ఆ స్థానంలో సమీర్‌కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారని వెల్లడించింది. సమీర్‌కుమార్ 1999లో అమెజాన్‌లో చేరారు. 2013లో అమెజాన్‌డాట్ ఇన్‌ను తీసుకొచ్చిన బృంద సభ్యుల్లో ఈయన కూడా ఒకరు. 'అమెజాన్ వ్యాపార విభాగంలో భారత్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. భారత్‌లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆసక్తిగా ఉన్నాం. అమెజాన్‌డాట్‌ఇన్ తీసుకురావడంలో సమీర్‌కుమార్ కీలకపాత్ర పోషించారు' అని అమెజాన్ ఇండియా ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు. అమెజాన్ ఇండియా అధిపతిగా ఉన్న మనీశ్ తివారీ ఆగస్టు 6న తన పదవికి రాజీనామా చేశారు. కంపెనీకి వెలుపల ఇతరత్రా వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి తివారీ రాజీనామా చేశారు. దీంతో ఈ స్థానంలో తాజాగా సమీర్ కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.



## విండ్‌ఫాల్ టాక్స్ రద్దు..

**ముంబై, సెప్టెంబర్ 18:** కేంద్ర ప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పన్ను తొలగింపు నిర్ణయం బుధవారం నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం టన్ను ముడి చమురుపై రూ.1,850 వరకు విండ్‌ఫాల్ టాక్స్‌ను వసూలు చేస్తున్నారు. కేంద్రం జులై 19, 2022 నుంచి విండ్‌ఫాల్ పన్నును విధించింది. ఈ టాక్స్ అమల్లోకి వచ్చిన తర్వాత దీన్ని పూర్తిగా తొలగించడం ఇది రెండో సారి. చివరిసారి ఏప్రిల్ 4, 2023న ఈ టాక్స్‌ను రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రైవేట్ రిఫైనర్‌లు స్థానికంగా చమురు ఉత్పత్తులను విక్రయించడానికి బదులు అధిక మార్జిన్‌ల కోసం విదేశాల్లోని రిఫైనరీలకు అమ్ముతుంటారు. దాన్ని అరికట్టడానికి ప్రభుత్వం విండ్‌ఫాల్ టాక్స్ విధిస్తుంది. 2022 నుంచి గ్యాసోలిన్, డీజిల్, విమాన ఇంధనాల ఎగుమతులపై పన్నును పొడిగిస్తూ వచ్చారు. ప్రస్తుతం దాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31న దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై టన్నుకు రూ.2,100గా ఉండే విండ్‌ఫాల్ టాక్స్‌ను రూ.1,850కి తగ్గించింది. పెట్రోలియం ఉత్పత్తులపై రూ.2,400గా ఉన్న లెవీని రూ.2,100కి చేర్చింది. ప్రభుత్వం ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఈ పన్నుకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తోంది. గ్లోబల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ ధర ఏప్రిల్‌లో బ్యారెల్‌కు 92యుఎస్ డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం అది 75 డాలర్లకు పడిపోయింది.




# కావాలనే నగాల్ గైర్హాజర్

## అఖిల భారత టెన్నిస్ సంఘం ఆరోపణ

**ఢిల్లీ:** భారత్ సింగిల్స్ స్టార్ సుమిత్ నగాల్ ఉద్దేశపూర్వకంగానే వరుసగా డేవిస కప్ పోటీలకుగైర్హాజరవుతున్నాడని అఖిలభారత్ టెన్నిస్ సంఘం (ఐటా) ఆరోపించింది. గాయాలు, ఇతరత్రా కారణాలతో ఈ ఏడాది నగాల్ పాకిస్థాన్, స్వీడెన్‌లోతో జరిగిన డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్-1 టైలకు దూరంగా ఉన్నాడు. ఇటీవల స్టాక్ హోమ్‌లో జరిగిన పోరులో భారత్ 0-4తో స్వీడన్ చేతిలో చిత్తుగా ఓడింది. సుమిత్, యూకీ బంబ్రీ లాంటి స్టార్ ఆటగాళ్లు బరిలోకి దిగితే కచ్చితంగా ఫలితాలు మరోలా ఉండేవని అఖిల భారత్‌టెన్నిస్ సంఘం కార్యదర్శి అనిల్ ధూపర్ తెలిపారు. స్టాక్‌హోమ్‌కు వెళ్లిన భారత్ జట్టులో ఒక్క రామ్‌కుమార్ రామనాథన్ మాత్రమే అనుభవజ్ఞుడు ఉన్నాడని, డబుల్స్ స్పెషలిస్టు శ్రీరామ్ బాలాజీని సింగిల్స్‌లో ఆడించామని వివరించారు. ఆర్యన్ షా, సిద్దార్థ్ విశ్వకర్మ అరంగేట్రం చేసిన ఆటగాళ్లని, అందువల్లే భారత్ చిత్తుగా ఓడిందని వెల్లడించారు. వెన్ను గాయాన్ని కారణంగా చూపించిన నగాల్ అదే సమయంలో చైనాలో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టోర్నమెంట్ ఆడుతున్నాడని అభ్యంతరం వ్యక్తం చేశారు. కాగా ముకుంద్ శశికుమార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని పేర్కొన్నారు.

## మహిళల ఫుట్‌బాల్ కొత్త హెడ్ కోచ్‌గా కశ్యప్



**ఢిల్లీ:** భారత్ సీనియర్ మహిళల ఫుట్‌బాల్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ వచ్చాడు. భారత్ మాజీ ఫుట్‌బాలర్ సంతోష్ కశ్యప్‌ను హెడ్ కోచ్‌గా నియమిస్తూ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) నిర్ణయం తీసుకుంది. పీవీ ప్రియ అసిస్టెంట్ కోచ్‌గా, రఘువీర్ ప్రవీణ్ గోల్ కీపర్ కోచ్‌గా ఉండనున్నారు. నేపాల్‌లో అక్టోబరు నెలలో జరిగే శాఫ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ కశ్యప్‌కు తొలి పరీక్ష కానుంది. ఈ టోర్నీ కోసం 29 మందితో కూడిన భారత్ జట్టు ఈ నెల 20వ తేదీ నుండి గోవాలో ట్రైనింగ్ క్యాంప్‌లో పాల్గొంటుంది. కశ్యప్‌కు దాదాపు 10 ఏళ్ల కోచింగ్ అనుభవం ఉంది. జాతీయజట్టుకు కోచింగ్ఇవ్వడం ఎప్పుడూగౌరవమేనని, ఈ సారి శాఫ్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను తిరిగి దక్కించుకుంటామని కశ్యప్ ఈ సందర్భంగా తెలిపాడు.

## అవార్డుల రేసులో భారత్ హాకీస్టార్లు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక అవార్డుల రేసులో భారత్ పురుషుల హాకీ స్టార్లు అర్హత సాధించారు. భారత్ దిగ్గజం, మాజీ గోల్‌కీపర్ పిఆర్ శ్రీజేశ్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) స్టార్స్ అవార్డుల రేసులో నిలిచారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య విడుదల చేసిన తుది జాబితాలో భారత్ పురుషుల జట్టు నుండి వీరిద్దరు మాత్రమే నామినేట్ అయ్యారు. ఇక మహిళల జట్టులో ఏ ఒక్కరూ రేసులో నిలవలేకపోయారు. కాగా ఇటీవల ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్ జట్టు కాంస్యం గెలవడంలో హర్మన్ ప్రీత్‌తో పాటు, గోల్‌కీపర్ శ్రీజేశ్‌లు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ కేటగిరీలో హర్మన్‌తో పాటు, నెదర్లాండ్స్‌కు చెందిన బ్రింక్‌మన్, జోఫ్ డిమోల్, జర్మనీకి చెందిన ముల్లర్, ఇంగ్లండ్‌కు చెందిన వాలెస్ నామినేట్ అయ్యారు. ఇక బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కోసం శ్రీజేశ్‌తో పాటు, నెదర్లాండ్స్‌కు చెందిన పిర్మన్ బ్లాక్, స్పెయిన్‌కు చెందిన కాల్‌జడో, జర్మనీకి చెందిన డేన్‌బర్గ్, అర్జెంటీనాకు చెందిన శాంటియగో పోటీ పడుతున్నారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య నియమించిన నిపుణుల ప్యానెల్ వీరిని తుది జాబితాకు ఎంపిక చేసింది. ఈ ప్యానెల్‌లో పలువురు ప్లేయర్లు, కోచ్‌లు, వివిధ దేశాలకు చెందిన సమాఖ్యలోని సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. కాగా అక్టోబరు నెల 11 వరకూ జరిగే ఓటింగ్‌లో పోల్ అయిన ఓట్ల శాతంతో విజేతలను ప్రకటిస్తారు.

## ఆట



# కరీబియన్ లీగ్‌లో ప్లే ఆఫ్స్‌కు రాయల్స్ క్వాలిఫై

## సెయింట్ కిట్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో బార్బడోస్ రాయల్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ సీజనులో ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయిన తొలి జట్టు రాయల్స్ కావడం విశేషం. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్‌పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పేట్రియాట్స్ బ్యాటర్ రకీమ్ కార్న్‌వాల్ (4-0-16-5), నవీన్ ఉల్ హక్ (4-0-21-3), ఒబెద్ మెక్‌కాయ్ (2.1-0-11-2) ధాటికి 19.1 ఓవర్లలోనే 110 పరుగులకే కుప్పకూలింది. పేట్రియాట్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ ఫ్లెచర్ 32 పరుగులు, జాషువ డసిల్వ 25 పరుగులు, అన్రిచ్ నోర్జే 22 పరుగులు, హసరంగ 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిఇలోకి దిగిన రాయల్స్ 11.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఆడుతూపాడుతూ విజయ తీరాలకు చేరింది. క్వింటన్ డికాక్ 59 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీ చేసి రాణించాడు. ఈ సీజనులో డికాక్‌కు ఇది మూడో ఫిఫ్టీ ప్లస్ స్కోరు. డికాక్ గత మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. పాయింట్ల పట్టిక విషయానికి వస్తే ఈ సీజనులో రాయల్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటి వరకూ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ ఈ సీజనులో పేలవ ప్రదర్శనలు కనపరుస్తూ పాయింట్ల పట్టికలో చివరి స్థానానికి పరిమితమైంది. ఆ జట్టు ఇప్పటి వరకూ ఆడిఇన ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో సెయింట్ లూసియా కింగ్స్ రెండో స్థానంలో, గయానా అమెజాన్ వారియర్స్ మూడు, ట్రినిబాగో నైట్ రైడర్స్ నాల్గవ, ఆంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్ ఐదో స్థానంలో ఉన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.